WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 10, 2024 | సంపుటి - 20 | సంచిక 179 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మెదక్ ఎంపిగా కెసిఆర్ పోటీ ఖాయమా ?

**ఆచితూచి అడుగులు వేస్తున్న బిఆర్ఎస్**

**గులాబీ అభ్యర్థి ఎవరన్నది చూస్తున్న కాంగ్రెస్**

**బిజెపి కూడా వేచిచూసే ధోరణి**

**మెదక్:** ఓ వైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మెదక్‌పై మరోమారు అందరి దృష్టి పడిరది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేస్తారని ప్రచారం జరగడం, ఈ సీటును బిఆర్ఎస్ ఎవ్వరికీ కేటాయించకపోవడంతో... అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవేళ కెసిఆర్ పోటీకి దిగితే తగిన అభ్యర్థిని రంగంలోకి దింపాలని కాంగ్రెస్, బిజెపలు ఆలోచిస్తున్నాయి. 02



# హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే బహిష్కరిస్తాం



### మెట్రో విస్తరణపై కేంద్రానికి ఫిర్యాదులు తగవు

### బైరామల్ గూడ ప్లై ఓవర్ ప్రారంభంలో సిఎం

హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడుతున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్ గూడ జంక్షన్‌లో రూ.148.05 కోట్లతో నిర్మించిన లెవల్ ఫ్లైఓవర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిన్న శంకుస్థాపన చేసిన పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో ఢిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు' అని సీఎం అన్నారు. 02

# వ్యవసాయ భూములకే రైతుబంధు అమలు

### కొండలు, గుట్టలకు ఇచ్చేది లేదన్న భట్టి

### 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం

ఇకనుంచి వ్యవసాయం చేసుకునే వారికి మాత్రమే రైతు బంధును అందిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. పడావు బూములకు, కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. గతంలో రైతుబంధును భారాస ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని, తాము వారి కంటే తక్కువ సమయంలోనే అందజేస్తున్నామని భట్టివిక్రమార్క తెలిపారు. 02




- **11న తెలంగాణ కేబినేట్ భేటీ**
- **పలు కీలక అంశాలపై చర్చ**
- **స్కిల్ సెంటర్లపై టాటాతో సిఎం చర్చలు**
- **టాటాతో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వం**

ఈ నెల11న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీకి మంత్రులు, ఉన్నాతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ భేటీలో పలు కీలకమైన అంశాలపై చర్చించనున్నారు.



సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది.

**హైదరాబాద్,మార్చి9(నినాదం న్యూస్):**

ఎన్నికల్లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మార్చి 11నే సీఎం రేవంత్ శ్రీకారం చుట్టనున్నారు. తొలుత ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వర్తింపజేసేలా విధివిధానాలను ఖరారు చేయాలని అధికారులను సీఎం ఇప్పటికే ఆదేశించారు. సొంత జాగా ఉన్నవారికి అదే స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని ఎన్నికల టైమ్‌లోనే కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌ను లాంఛనంగా భద్రాచలంలో ఈ నెల 11న ప్రారంభించనున్న నేపథ్యంలో హడ్కో నుంచి రూ. 3,000 మేర రుణాలు సమకూర్చుకోడానికి హౌజింగ్ బోర్డుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది.

వివరాలు 2లో..

# 21 శాతం ఫిట్‌మెంట్

### ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

### జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలు

- కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం
- 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం
- మహాలక్ష్మి పథకంలో 3 నెలల్లో 25కోట్ల మహిళల జర్నీ
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి




ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్ ప్రకటించామని.. జూన్ 1 నుంచి కొత్త ఫిట్ మెంట్ అమలులోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త ఫిట్ మెంట్ తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం పడనుందని చెప్పారు. అయితే 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరు తుందని మంత్రి వెల్లడించారు.

**హైదరాబాద్,మార్చి9(నినాదం న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్.. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ.500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేసింది. ఇప్పుడు తాజాగా టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు మహాలక్ష్మి పథకం అమలుకు సిద్ధమయ్యారని... విజయవంతం చేశారని కొనియాడారు. తరువాయి 2లో..

# కాంగ్రెస్‌కు మరోసారి దురుదెబ్బ

### సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్‌ల టాటా

### పార్టీని వీడి బిజెపిలో చేరిన సీనియర్ నేతలు

వివరాలు 4లో..

# ఎన్‌డిఎలోకి టిడిపి, జనసేన



02

### మూడు పార్టీల మధ్య పొత్తులు ఖరారు

### త్వరలోనే అధికారిక ప్రకటన

### అమిత్‌షాతో సుదీర్ఘంగా చర్చించిన చంద్రబాబు

### భేటీలో పాల్గొన్న జనసేనాని పవన్ కళ్యాణ్

# చెల్లకపోతే చెక్కు.. ఇక చెరసాలే దిక్కు




### చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు,రూ 40 లక్షల జరిమానా

- **డిఫాల్టర్లకు చెంపపెట్టులా మంచిర్యాల కోర్టు తీర్పు**
- **వడ్డీకోసం ఆశపడితే మొదటికే మోసమయిందంటున్న బాధితులు.**
- **ఇచ్చిన డబ్బులు తిరిగిరావని తనువుచాలించిన బాధితుడు.**
- **మోసపూరితంగా చెక్కులిస్తే శిక్షతప్పదు -లీగల్ బాధ్యులు**

**నినాదం, మార్చి9 (ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో):**

ఆర్థిక అవసరాల కోసం ప్రతి మనిషీ అప్పులు చేయడం సహజం. ఈ క్రమంలో అప్పుల కోసం తొలుత కాళ్ళు పట్టుకున్నవారే తిరిగివ్వమంటే కాలరు ఎగుర వేయటం,ఇంకా మాట్లాడితే దిక్కున్న చోట చెప్పుకోమనటం డీఫాల్టర్లకు అలవాటుగా మారింది. కాగా కొందరేమో మోసపూరితంగా వ్యవహరిస్తూ చెల్లని చెక్కులు ఇస్తున్నారు. బాధితులు బ్యాంకులో సదరు చెక్కును జమ చేయగా ఖాతాలో బ్యాలెన్స్ లేదనే మాట ఈ మధ్య ఎక్కువగా వినబడుతోంది. చివరికి బౌన్స్ అయిన చెక్కులతో కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి అప్పులిచ్చిన వారికి ఏర్పడుతుంది. ఇచ్చిన వాళ్లు తిండి, పిల్లలకు కనీసం బడి చదువుల ఫీజు చెల్లించలేని స్థితిలో ఉంటే అప్పు తీసుకున్న వారుమాత్రం చీకు చింతా లేకుండా ఈ తరహా మోసాలకు పాల్పడుతూ దర్జాగా తిరుగుతున్నారు . ఏదో తెలిసిన,మన దగ్గరివారేకదా అని నమ్మి ధర్మవడ్డీకి అప్పులిచ్చిన అనేకమంది తిరిగి వసూలు చేసుకోలేక,ఆ డబ్బుల్ని వొదులుకుని బ్రతికే స్థోమతలేక తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. తీసుకున్న వాడు దొరకడనే చేదు వార్త తెలిసి తాము మోసపోయామని గుండెలు బాదుకుంటున్నారు.అవసరం పేరుతో రుణం పొంది ఆపై చెల్లని చెక్కులతో మొహం చాటేస్తున్న వ్యవహారంపై నినాదం ప్రత్యేక కథనం..

### నమ్మించిందిలా.. వంచించిందిలా

**పై తంతుకు చెందినవి మచ్చుకు కొన్నితీసుకుంటే..**

2015 లో మంచిర్యాలకు చెందిన గుర్రం రమేష్ పాడి మునిరాజు అనే వ్యక్తి దగ్గర తన ఇల్లు తనకా పెట్టి రూ 20 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. తిరిగి చెల్లించే క్రమంలో సదరు మొత్తానికి గాను ఓ చెక్కు ముట్టజెప్పాడు. ఆపై మునిరాజ్ బ్యాంకు ఖాతాలో సదరు వేయగా డబ్బులు లేవని బ్యాంకు సిబ్బంధి తెలిపి చెక్ బౌన్స్ నోటీసు ఇచ్చారు. దీంతో బాధితుడు ఒక్క సారిగా ఖంగుతిన్నాడు. జీవితాంతం సంపాదించిన డబ్బుపై వచ్చే వడ్డీ డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుందామనుకున్న మునిరాజు, రమేష్ చేతిలో మోస పోయానని తెలిసి ఇంటిల్లిపాది లబో దిబో మన్నారు. అటుపై మునిరాజు కోర్టును ఆశ్రయించాడు. వడ్డీ మీద ఆధారపడి బ్రతకడానికి ఉన్నదంత ఊడ్చి గుర్రం రమేష్ కి అప్ప చెప్పడంతో తన దగ్గర ఏమీ లేక కనీసం నిత్యవసర అవసరాలకు సైతం డబ్బులులేక అత్యంత దీనస్థితిలో చివరికి మరణించాడు. కాగా తన కుమారుడు తండ్రిని మోసం చేసిన గుర్రం రమేష్ పై కేసువేసి కొనసాగించాడు. పట్టు వీడని తరువాయి 2లో..

## మెజార్టీ సీట్లు లక్ష్యంగా బిజెపి అడుగులు

**సీతారాం నాయక్, జలగం ప్రసాద్‌లకు గాలం**

**ఇద్దరూ చేరితే మహబూబాబాద్, ఖమ్మంలలో పోటీ**

04

ఓ వైపు తెలంగాణలో 17కు 17 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో ఉన్న బిజెపి అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. బలమైన అభ్యర్థులను చేర్చుకోవడం ద్వారా రంగంలోకి దిగుతోంది. ఈ క్రమంలో తాజాగా మహబూబాబాద్ నుంచి ప్రొఫెసర్ సీతారాం నాయక్ పోటీ దాదాపుగా ఖాయం అయినట్లే. అలాగే ఖమ్మం నుంచి కూడా జలగం ప్రసాద్ పేరు దాదాపు ఖరారు అయినట్లేనని అంటున్నారు.

# 70 ఏళ్లలో చేయలేని పనులు పదేళ్లలో చేశా

**ఈటానగర్,మార్చి9(నినాదం న్యూస్):**


ఎన్నికల్లో విజయం కోసం కాదు.. ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా శనివారం అరుణాచల్ ప్రదేశ్ కు చేరుకున్న ప్రధాని.. ఈటానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

వివరాలు 2లో..

### అభివృద్ధి కోసమే నా నిరంతర తపన

### ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం

### సేలా టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ



## వ్యవసాయ భూములకే
# రైతుబంధు అమలు

**మొదటిపేజీ తరువాయి**

శనివారం భట్టివిక్రమార్క మీడియాతో మాట్లాడుతూ... కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను మహాలక్ష్మిగానే భావించి గౌరవిస్తున్నాం. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభించనున్నాం. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి వారికి అవకాశం కల్పిస్తాం. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి వారంలో జీతాలు ఇవ్వలేదు. రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ మార్చి 1న జీతాలు ఇచ్చాం' అని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో యాసంగి రైతుబంధు 4 నెలలలోపు కంటే తక్కువ సమయంలో ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. గతంలో రైతుబంధును బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని చెప్పారు. ప్రస్తుతం రైతుబంధును పాత డేటా ప్రకారమే ఇస్తున్నామని వెల్లడిరచారు. ఇంకా ఎవరైనా రైతులకు రైతుబంధు అందకుంటే ఈ నెలఖారులోపు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. ఈనెల 12న మహిళలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభింస్తామని వెల్లడిరచారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెట్టుకోవడానికి మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదన్న మంత్రి.. తాము మార్చి 1 వ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఈ నెల 11 న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇళ్లను శాంక్షన్ చేస్తామని స్పష్టం చేశారు.

# చెల్లకపోతే చెక్కు.. ఇక చెరసాలే దిక్కు

**మొదటిపేజీ తరువాయి**

విక్రమార్కుడిలా తన తండ్రికి జరిగిన అన్యాయాన్ని ఎండగడుతూ న్యాయం కోసం ఎదురుచూసాడు. ఇరువైపులా వాదనలు విన్న మంచిర్యాల జిల్లా జూనియర్ సివిల్ జడ్జి జస్టిస్ సంపత్ గుర్ర రమేష్ ని దోషి గా నిర్ధారించారు. ముద్దాయికి సంవత్సరం పాటు జైలు శిక్ష తో పాటు రూ 40 లక్షల నష్టపరిహారం సైతం చెల్లించాల్సిందిగా తీర్పు ఇచ్చారు. తీర్పు తనకు అనుకూలంగా రావడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. తన తరపున న్యాయవాదులు కోట మల్లయ్య , ఆకుల రవీందర్ లకు వారు ధన్యవాదాలు తెలిపారు. కాగా వెలుగులోకి రాని ఇదే తరహా కేసులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇంకా అనేకమున్నాయి.

**తగిన నిధుల నిల్వలేకుండా చెక్కులిస్తే శిక్షతప్పదు**

*- న్యాయవాదులు కోట మల్లయ్య , ఆకుల రవీందర్*

ఎవ్వరు ఏసందర్భంలోనైనా తమ వ్యక్తిగత అవసరాలకోసం అప్పు తీసుకుని, తిరిగి చెల్లించే క్రమంలో చెక్కులు ఇచ్చినట్లయితే తగు బ్యాంకు నిల్వలు ఉండేలా చూసుకోవాలి. లేదా మోసపూరితంగా తప్పించుకునే ప్రయత్నం చేస్తే కచ్చితంగా కోర్టు నుండి తగిన శిక్ష తప్పదు.

# మెదక్ ఎంపిగా కెసిఆర్ పోటీ ఖాయమా ?

**మొదటిపేజీ తరువాయి**



అందుకే ఈ పార్లమెంట్ పరిధిలో ఇరుపార్టీల నేతలు సైలెంట్ అయ్యారు. గతంలో కొంత హడవుడి చేసిన నాయకులు ఇప్పుడు ఉలుకు, పలుకు లేకుండా చాలా సైలెంట్‌గా ఉంటుడదంతో కెసిఆర్ పోటీ ఖాయమన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే..ఎవరు అభ్యర్థి అన్నది ఆలోచనలో ఉన్నారు. బిజెపిలో అయితే రఘునందన్ రావును రంగంలోకి దింపుతుందని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో టెన్షన్ పెరిగిపోతుందని అంటున్నారు. అందుకే మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇక్కడ ముందే అభ్యర్థిని ప్రకటించకుండా గోప్యతను పాటిస్తోంది. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. ఎంపీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మిగతా పార్టీల నేతలు మెదక్ పార్లమెంట్ పరిధిలో ఏదో ఒక కార్యక్రమం చేస్తూ, నిత్యం జనాల్లో ఉండే ప్రయత్నాలు చేస్తుంటే, ఇక్కడి కాంగ్రెస్ నేతలు మాత్రం ఎంపీ ఎన్నికలే కాదా చూద్దాంలే అని అంటున్నారు. కెసిఆర్ రంగంలో ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది ఇప్పుడు లోక్ సభ నియోజకవర్గం పరిధిలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మెదక్ ఎంపీ టికెట్ కావాలని సీనియర్ నేతలు జగ్గారెడ్డి, మైనంపల్లి హన్మంతరావు లాంటి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరిగింది. ఈ నేతలు కూడా మొన్నటి వరకు ఏదో ఒక పేరుతో మెదక్ పార్లమెంట్ పరిధిలోకి వెళ్లడం, మీడియాలో ఉండడం లాంటివి చేశారు. కానీ సడన్‌గా ఏమైందో తెలియదు కానీ, అందరూ సైలెంట్ అయ్యారు. మైనంపల్లి హన్మంతరావు గతంలో కొంత హంగామా చేసినా, ఇప్పుడు అది కూడా లేదు. ఆయన మల్కాజిగిరి ఎంపి సీటు కోసం ప్రయత్నాల్లో ఉన్నాడని అంటున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉంది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా మెదక్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, అందులో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క సీట్ మాత్రమే గల్చుకుంది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక్కడ ఉన్న కార్యకర్తలు నూతనోత్సాహంతో పనిచేయాలని తహతహలాడుతున్నారు. ఇతర పార్టీల నేతలు జిల్లాలోనే ఉంటూ.. కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, నిత్యం జనాల్లో ఉంటుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం వారి కార్యకర్తలకు కూడా సరిగ్గా అందుబాటులోకి రావడం లేదట. అయితే అభ్యర్థిని ప్రకటిస్తే జోరు పెరిగే అవకాశం ఉంది.కెసిఆర్ రంగంలో ఉంటే బలమైన అభ్యర్థి ఎవరు అవుతారన్న చర్చ ఇప్పుడు ప్రధానంగా మారింది.

# హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ

**మొదటిపేజీ తరువాయి**

ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్‌ఎండీఏ పరిధిలోకి తెస్తాం. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును విస్తరిస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తా మని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. రూ.50 వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తాం. శంషాబాద్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే... నన్ను మల్కాజిగిరి ఎంపీగా ప్రజలు 30 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించారు. మీరు ఎంపీ గా గెలిపిస్తే పీసీసీ అధ్యక్షుడిని అయ్యా. ఆ తర్వాత సీఎం అయ్యా. ఇదంతా మీ అభిమానం. మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోను. హైదరాబాద్‌కు మెట్రో తెచ్చింది కాంగ్రెస్. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ కు మెట్రో విస్తరిస్తాం. నాగోల్ టూ ఎల్బీ నగర్ అక్కడి నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు అక్కడ నుంచి ఎయిర్ పోర్ట్‌కు మెట్రో విస్తరిస్తాం. 354 కిలో మీటర్ల మేర ఆర్ఆర్ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు రాబోతుంది. మెగా మాస్టర్ ప్లాన్ 2050 తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తాం' అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ తదితర పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. రేవంత్‌ని మల్కాజ్‌గిరి ఎంపీగా ఎల్బీనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని.. ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలని ఆయన కోరారు.వంతెన ప్రారంభంతో బైరామల్‌గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగపడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డుకు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా.. పైవంతెన శనివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ తదితరులుప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### 11న తెలంగాణ కేబినేట్ భేటీ

మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపనున్నది. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లోని మహాలక్ష్మిలోని నెలకు రూ. 2,500 చొప్పున మహిళలకు ఆర్థిక సాయం అందించడంపైనే కేబినెట్ చర్చించి ఆమోదం పొందనున్నది. వీటికి తోడు విధానపరమైన మరికొన్ని అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. త్వరలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రానుండడంతో ఈ లోపే ఆరు గ్యారంటీల్లో పెండిరగ్‌లో ఉన్నవాటికి మంత్రివర్గం ఆమోదం పొందడంతో పాటు ఆన్`గోయింగ్ స్కీములుగా ఉంచేందుకు ప్రారంభోత్సవాలు చేయాలని అనుకుంటున్నారు.

### స్కిల్ సెంటర్లపై టాటాతో సిఎం చర్చలు

సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. సంబంధిత



ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనుంది టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ . ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతున్న టాటా టెక్నాలజీస్ .. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సులను నిర్వహిస్తుంది. ఈ 2024`25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. సంబంధిత

ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ అప్ గ్రేడ్ చేయనుంది. ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును టాటా టెక్నాలజీస్ చేపడుతోంది. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సుల నిర్వహణ చేయనుంది. ఈ 2024`25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌డిఎలోకి టిడిపి, జనసేన



**న్యూఢిల్లీ:**

ఎన్‌డిఎలోకి తెలుగుదేశం పార్టీ చేరిక దాదాపు ఖరారు అయ్యింది. ఈ విషయంపై త్వరలోనే ఓ ప్రకటన రానుంది. అమిత్‌షాతో టిడిపి, జనసేన నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీ అయ్యాక మార్గం సుగమం అయ్యింది. నేషనల్ డెమొక్రటిడ్ అలయెన్స్ (ఎన్డీఏ) కూటమిలో చేరాలని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌ను అమిత్ షా ఆహ్వానించారు. అందుకు ఇద్దరు నేతలు అంగీకరించా రని తెలుస్తోంది. త్వరలో జరిగే ఎన్డీఏ భేటీకి తెలుగుదేశం పార్టీ హాజరయ్యే అవకాశం ఉంది.ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలసి పోటీ చేయనున్నాయి. ఈ మూడు పార్టీల మధ్య పోటీచేసే సీట్ల లెక్క తేలింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ శనివారం నాడు చర్చలు జరిపారు. 50 నిమిషాల పాటు జరిపిన సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని ముగ్గురు నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలపై బీజేపీ దృష్టిసారించింది. ఎక్కువ సీట్లు అడగడంతో చర్చలు సుదీర్ఘంగా కొనసాగాయి. బీజేపీ, జనసేనకు 30 అసెంబ్లీ సీట్లు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. 145 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనుంది. 25 లోక్ సభ స్థానాల్లో 8 సీట్లను బీజేపీ, జనసేనలకు ఇచ్చేందుకు టీడీపీ ప్రాథమికంగా అంగీకరించింది. 8 సీట్లలో బీజేపీ ఆరు చోట్ల బరిలోకి దిగే అవకాశం ఉంది. అసెంబ్లీ గురించి బీజేపీ అంతగా పట్టించుకోవడం లేదు. లోక్ సభ సీట్లపై మాత్రం దృష్టిసారించింది. ఎంపీ టికెట్లు ఎక్కువ కావాలని అమిత్ షా కోరారని వార్తలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ సీట్లకు సంబంధించి అధికార ప్రకటన రావాల్సి ఉంది. నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ లోకి టీడీపీ చేరిక ప్రకటన ఏ క్షణమైనా రానుంది. రెండు విడతలుగా ఢల్లీలో జరిగిన చర్చల్లో ఈ అంశంపై స్పష్టత వచ్చింది. టీడీపీ పదిహేడు పార్లమెంట్ స్థానాల్లో , బీజేపీ ఆరు స్థానాల్లో, జనసేన రెండు లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనున్నారు. జనసేన రెండు స్థానాలు కాకినాడ, మచిలీపట్నంగా ఖరారయ్యాయి. రాజంపేట, ఏలూరు, అనకాపల్లి, రాజమండ్రి, అరకు, హిందూపురం నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేయనుంది. మిగిలిన నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారు. ఇక అసెంబ్లీ స్థానాల్లోనూ లెక్క కుదిరింది. బీజేపీ, జనసేనకు కలిసి 30 నియోజకవర్గాలు కేటాయించారు. ఇందులో ఇరవై నాలుగు జనసేన, ఆరు బీజేపీ స్థానాల్లో పోటీ చేస్తుంది. ఆ ఆరు నియోజకవర్గాలు ఏమిటేమిటి అన్నదానిపై రాష్ట్ర స్థాయిలో చర్చించి ఖరారు చేసుకుంటారు. ఉదయం పదకొండు గంటల సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అమిత్ షాతో సమావేశం అయ్యారు. సుమారు 50 నిమిషాల పాటు ఏపీ రాజకీయాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై ప్రధానంగా చర్చ కొనసాగింది. ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య అవగాహన కుదిరిన తర్వాత అలాగే ఎన్డీఏలోకి టీడీపీని బీజేపీ ఆహ్వానించింది.. ఈ నెల 14వ తేదిన జరిగే ఎన్డీఏ సమావేశానికి చంద్రబాబును హాజరుకావాల్సిందిగా అమిత్ షా కోరారు. తమ సర్వే ప్రకారం 25 లోక్‌సభ సీట్లలో కనీసం 23 సీట్లు తెలుగుదేశం`జనసేన`బీజేపీ గెలుచుకుంటుందని బీజేపీ పెద్దలు చెప్పినట్లుగా టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పొత్తు కుదరకుండా చేసేందుకు జగన్ చేసిన ప్రయత్నాలు కూడా ఆయన పట్ల బీజేపీలో వ్యతిరేకత పెంచిందని తెలుస్తోంది. తనకు రాష్ట్రాభివృద్ధి తప్ప మరేమీ ముఖ్యం కాదని, అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా అభివృద్ధి చేయడం, నదుల అనుసంధానానికి వీలుగా పోలవరం వంటి బృహత్తర ప్రాజెక్టులను పూర్తి చేయడం, కేంద్రం సహకారంతో రాష్టాన్ని పారిశ్రామికంగా, సాంకేతికం గా అభివృద్ధి చేయడం తనకు ప్రధానమని చంద్రబాబు బీజేపీ నేతలకు చెప్పినట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా కనీసం మూడు, నాలుగు సార్లు పర్యటించాలనుకున్నారని... ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన హామీలు ఇస్తారని కూడా బీజేపీ నేతలు హామీ ఇచ్చారు.

# 70 ఏళ్లలో చేయలేని పనులు పదేళ్లలో చేశా

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నార్త్ ఈస్ట్ లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. మోడీ గ్యారంటీ అంటే ఏంటో అరుణాచల్ వస్తే తెలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు ఈశాన్య ప్రాంతంలో దాదాపు 10వేల కిలోమీటర్ల జాతీయ రహదారిని నిర్మించారని.. కాని, మేము10 ఏళ్లలోనే ఈశాన్య ప్రాంతంలో 6వేల కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారిని నిర్మించామని చెప్పారు. కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో చేయలేని పనులను తాను 10 ఏళ్లలో చేశామన్నారు. సరిహద్దు గ్రామాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. నార్త్ ఈస్ట్ లో రూ.55వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ 400 స్థానాల్లో గెలుస్తుందని.. మూడోసారి కూడా తమదే అధికారమని ప్రధాని అన్నారు.ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని 35 వేల పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్లు లభించాయని చెప్పారు. దీంతోపాటు అరుణాచల్, త్రిపురలో వేలాది కుటుంబాలు నీటి కనెక్షన్లు పొందాయని అన్నారు. దీంతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో కనెక్టివిటీకి సంబంధించిన అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయని వెల్లడిరచారు. ప్రారంభించిన వాటిలో సెలా టన్నెల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (13000 అడుగులు) ప్రాంతంలో నిర్మించిన పొడవైన సొరంగం ఉంది. ఇది అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమింగ్, తవాంగ్ జిల్లాలను కలుపుతుంది. చేరుకోవడానికి ఇదే ఏకైక మార్గం కావడం విశేషం. అరుణాచల్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ప్రధాని మోదీకి బహుమతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఇండియా`చైనా సరిహద్దులోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్ ను శనివారం ప్రధాని మోదీ ప్రారంభించారు. అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్` వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఇది గుర్తింపు పొందింది. సేలా టన్నెల్‌ను సముద్ర మట్టానికి 13వేల అడుగుల ఎత్తులో పర్వతాల మధ్య నిర్మించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా`చారిదౌర్`తవాంగ్ రహదారిలో అనుసంధానం కోల్పోకుండా ఉండే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. సరిహద్దు రహదారుల సంస్థ ఈ రెండు వరుసల టన్నెల్‌ను నిర్మించింది. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్`1 సింగిల్ ట్యూబ్‌తో 1,003 మీటర్ల పొడవుండగా.. టన్నెల్`2 రెండు సొరంగమార్గాలతో 1,595 మీటర్ల పొడవు కలిగి ఉంది. రెండిరటిని కలిపే రోడ్డు పొడవు 1200 మీటర్లు. టన్నెల్`2 సొరంగమార్గాల్లో ఒకటి సాధారణ ట్రాఫిక్‌కు, మరొకటి ఎమ్జ్గంన్సీ సర్వీసులకు కేటాయించారు. పర్వతాల మధ్య సేలా పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదు. భారత్`చైనా సరిహద్దులో ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా ఆయుధాలు, బలగాలను వేగంగా తరలించేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. సరిహద్దు ప్రాంత ప్రజలకు సామాజిక`ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చనుంది. దీంతో తవాంగ్`దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. 90 నిమిషాల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ టన్నెల్ మెరుగైన భద్రతా సామర్థ్యాన్ని కలిగి ఉంది. వెంటిలేషన్ వ్యవస్థలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు వంటి అధునాతన సదుపాయాలను సొరంగాల్లో ఏర్పాటు చేశారు. 2019 ఫిబ్రవరి 9న ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. దీనికోసం ప్రభుత్వం రూ.825 కోట్లు వెచ్చించింది.అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ చైనా సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సొరంగమార్గంతో అత్యవసర పరిస్థితుల్లో భారత దళాలు త్వరితంగా సరిహద్దులకు చేరుకునే అవకాశం కలిగింది. చైనా సరిహద్దులు ఎత్తుగా ఉండటంతో డ్రాగన్ బలగాలు సులభంగా భారత దళాల కదలికలను కనిపెట్టగలవు. అయితే సొరంగమార్గం అందుబాటులోకి రావడంతో వారికి ఆ అవకాశం మూసుకుపోయింది.

# 21 శాతం ఫిట్‌మెంట్




3 నెలల్లో 25కోట్ల మహిళలు ఇప్పటి వరకు ప్రయాణం చేశారన్నారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నా మని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ నష్టాల నుంచి ప్రాఫిట్ ఓరిఎంటేషన్ వైపుగా వెళ్తున్నాంమన్నారు. రిటైర్మెంట్ 21శాతం ఇవ్వాలని నిర్ణయించామని... దీనివల్ల ఏడాదికి భారం పడుతుంది.. అయినా కూడా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు ప్రయాణం సాధనం ఆర్టీసీ అన్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్స్ వేసి నడపుతున్నాం అనటం వాస్తవం కాదన్నారు. ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందని.. వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో ఉన్న మాజీ మంత్రులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. కానీ మమ్మల్ని ఆటో కార్మికులకు 15000 ఇవ్వాలని కోరుతున్నారు' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పెండిరగ్‌లో రూ.280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళ్తున్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ.418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతున్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుంద న్నారు. ఇకపోతే ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడువేల బస్సులు కొత్తగా వస్తున్నాయని.. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుందన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వేలాగా ఆర్టీసీ బస్సులు పని చేస్తున్నాయ న్నారు. ఆర్టీసీని బ్లేమ్ చేయాలని చూస్తున్నారని.. ఆర్టీసీకి మహిళలకు ఉచితంగా ఇస్తుంటే.. ఆటో వాళ్లని రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరికి ఏప డిపార్ట్‌మెంట్‌లు, ఎన్ని పోస్టులు వస్తున్నాయనేది డీటైల్స్ ఇస్తామన్నారు.

# పేరుకే ప్రత్యేక అధికారులు
# గ్రామాల్లో కనిపించరు వీరు....

- గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం
- తాగునీటికి కటకట
- కంపు కొడుతున్న కాలువలు
- ఎక్కడికక్కడ పేరుకుపోతున్న చెత్త
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ..
- అనంతగిరి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి..







**కోదాడ,మార్చి 8(నినాదం న్యూస్):** అనంతగిరి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో సమస్యలు తాండవిస్తున్నాయి. ప్రధానంగా నీటి సమస్యతో గ్రామీణ ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారు. సర్పంచుల పదవీకాలం ఈ ఏడాది జనవరి 1వ తారీఖు నుండి ముగియడంతో, ప్రభుత్వం ప్రతి రెండు గ్రామాలకు కలిపి ఒక ప్రత్యేక అధికారిని నియమించింది. గ్రామంలో ఉన్న కార్యదర్శి పై ఈ ప్రత్యేక అధికారి పర్యవేక్షణ ఉంటుంది. వీరి ఆదేశానుసారం ప్రస్తుతం గ్రామాలలో పనులు నడుస్తాయి. కానీ గ్రామాలలో ప్రత్యేక అధికారులు ఎక్కడ కనిపించడం లేదు. కేవల జనవరిలో ఒక వారం రోజులు మాత్రమే హడావుడి చేసి, తర్వాత మాకేం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తప్పనిసరిగా ప్రత్యేక అధికారులు ప్రతిరోజు గ్రామంలో హాజరై ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా అని ఆరా తీసిన తర్వాత వారు తమ డిపార్ట్మెంట్ సంబంధించిన విధులకు వెళ్లాల్సి ఉండగా... ఎక్కడ వారు కనిపించిన దాఖలాలు లేవు... దీంతో గ్రామాలలో అభివృద్ధి గాడి తప్పిందని చెప్పాలి. అనంతగిరి మండలం త్రిపురవరం, వాయిల సింగారం, అనంతగిరి మండల కేంద్రం, వెంకటాపురం, ఖానాపురంతో పాటు పలు గ్రామాలలో పారిశుధ్యం అస్తవస్తంగా మారింది. ఒకటి రెండు గ్రామాలలో మురుగు రోడ్డుపైన ప్రవహిస్తున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు...

**కంపు కొడుతున్న కాలువలు, నిల్వ ఉంటున్న చెత్త చెదారం...**

గ్రామాలలో డ్రైనేజీ కాలువలు కంపు కొడుతున్నాయి. ఉన్నత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో పారిశుద్ధ్యం గాడి తప్పింది. రోజులకొద్దీ చెత్త చెదారం కాలువలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. కార్యదర్శులకు చెప్పినప్పటికీ పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు. మండల పరిధిలోని వెంకట్రాపురం గ్రామంలో పలు వార్డులలో ఇదే నెలకొందని ప్రజల ఆరోపిస్తున్నారు. అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా చెత్తాచెదారానికి ఏర్పాటు చేసిన ట్రాక్టర్లు సైతం సమయానికి రాకపోవడంతో ఇండ్లలోనే చెత్తను నిలవ ఉంచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. తప్పనిసరిగా వారంలో రెండుసార్లు చెత్తను సేకరించవలసినటువంటి గ్రామపంచాయతీ ట్రాక్టర్లు సమయానికి రాకపోవడంతో రోజులకొద్దీ చెత్త నిలువ ఉండడంతో ప్రజల రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





**నీటి కోసం తప్పని ఇక్కట్లు...**

గ్రామాలలో ప్రధానంగా నీటి సమస్యతో ప్రజల ఇబ్బందుల పడుతున్నారు. గ్రామా లలో చెరువులు ఎండిపోతు ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో గ్రామాలలో వేసిన గ్రామపంచాయతీ మోటార్ల లో సైతం నీరు అడుగంటడంతో ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. అనం తగిరి మండల కేంద్రంతో పాటు ఖానాపురం, అజ్మీర తండా, శాంతినర్, బొజ్జగూడెం తండా, వెంకట్రాపురం తో పలు గ్రామాలలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. దీంతో ప్రజలు రోడ్లపైకి వచ్చి తమ నిరసనను తెలపాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని గ్రామాలలో వాటర్ ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిని అందిస్తున్నప్పటికీ, ప్రజల అవసరాలకు ఆ నీరు ఏ మేరకు సరిపోవటం లేదు. అధికారులు సకాలంలో స్పందించకపోవడం తో చేసేదేమీ లేక అప్పులు తెచ్చుకొని తమ ఇండ్లలో బోరులు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు... ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

**15 రోజుల నుండి ఇబ్బందులు పడుతున్నాం...**

**రేవెల్ల కృష్ణ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వెంకట్రాపురం**

గత పది పదిహేను రోజుల నుండి ఐదో వార్డు ఆరో వార్డుకి వాటర్ సమస్యతో ఇబ్బంది పడుతున్నం. ఈ విషయాన్ని గ్రామంలోని స్పెషలాఫీసర్ కి ఫిర్యాదు చేద్దామంటే మా ఊరికి గడిచిన రోజుల నుండి స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీకి రాలేదు. గ్రామ కార్యదర్శి కి తెలియజేసిన ఈ వాటర్ సమస్యని పరిష్కరించలేకపోతున్నాడు. అధికారుల సమస్య నుంచి నీటి సమస్యను పరిష్కరించాలి...

**ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారులు చూడాలి...**

**అనంతగిరి సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి..**

అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలకు రాకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలలో సమస్యలను చెప్పుకునేందుకు స్పెషల్ ఆఫీసర్లు అందుబాటులో ఉండటం లేదు. దీంతో గ్రామాల సమస్యలు పేరుకుపోతు న్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో ఉన్నటువంటి త్రాగునీటి సమస్యను పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలి.

అడ్డు లేదు అనుమతి లేదు...

# తవ్వుడే... తవ్వుడు

**విచ్చలవిడిగా మొరం తవ్వకాలు..?**

**ప్రకృతి సంపద మాయం.. అక్రమార్కుల ఇష్టారాజ్యం..**

**పట్టించుకోని మైనింగ్ అధికారులు**



**కరీంనగర్, మార్చి 9(నినాదం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని ఎలగందల గ్రామం లోని మొరం దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుది సెలవు దినాలతో పాటు పట్టపగలు లేకుండా రాత్రి వేళల్లో ప్రభుత్వ భూములు అనుమతులు లేకుండా మానేరు డ్యాం లో ఇష్ట రాజ్యాంగ మురం తరలిస్తూ లక్షలాది రూపాయ లను అర్జిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మానేరు డ్యామ్ లో ఎలాంటి అనుమతులు లేకుండా యెదచ్ఛంగా మూడు జెసిబి లు పెట్టి మరింత అవకాశాలు నిర్వహిస్తూ ప్రకృతి సంపదను మాయం చేస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి,కొత్తపల్లి మండలంలో బద్దిపల్లి కమాన్ పూర్ ఎలగందల్ గ్రామంలో అనుమతులు లేకుండా సాగుతున్న మొరం దందా వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నది మరో వ్యాపారం చేయాలంటే మైనింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకొని రెవెన్యూ పోలీసులకు సమాచారం ఇవ్వాలని నిబంధన ఉన్నది కానీ కొత్తపల్లి మండలంలో నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అధికారులు కనుసందలో మొరం దందా, రెవెన్యూ అధికారులు కనుసందలో మొరం దందా,యదార్ధయంగా సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యెదచ్ఛంగా సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి గత నెల నుంచి డ్యాంలో తవ్వకాలు జోరుగా సాగుతున్నాయిని గ్రామస్తులు ఆరోపణ వినిపిస్తున్నాయి ఇప్పటికైనా జెసిబిలను తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# 350 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**పిడిఎఫ్ బియ్యం విలువ లక్ష 80 వెలు**

**లారీ, కారు సీజ్ చేసిన పోలీసులు**



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్ )** ప్రభుత్వ పంపిణీ పిడిఎస్ బియ్యం 350 క్వింటాల బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. 34. 350 టన్నుల పిడిఎస్ బియ్యం విలువ రూ: 1,80,000 ఉంటుందని పోలీసులు తెలిపారు. లారీ, కారు చేశారు.

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుందని. ఇందులో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు శనివారం ఉదయం 5 గంటల సమయంలో తాడ్దాన్ పల్లి టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు అనుమానస్పదంగా వస్తున్న ఒక లారీ నెంబర్ జీజె 36 ఎక్స్ 7666 లను తనిఖీ చేయగా అందులో 600 ల సంచుల (34.350 టన్నుల) పిడిఎస్ రైస్ ఉన్నట్లు గుర్తించి, సీజ్ చేసి, లారీకి ఎస్కార్ట్ గా వస్తున్న మరో కారు నెంబర్ టీఎస్ 07 హెచ్ ఎస్ 2369 ను అదుపులోకి తీసుకొని, తనిఖీ చేయగా వారి వద్ద గల రూ 1,80,000/-, 3-సెల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. పై నలుగురు వ్యక్తులతో సహ అదుపులోకి తీసుకొని, 34.350 టన్నుల పిడిఎస్ రైస్, రూ 1,80,000/-, 3-సెల్ ఫోన్లను తదుపరి విచారణకై పుల్కల్ పోలీసు స్టేషన్ లకు తరలించడం జరిగిందని తెలిపారు.

అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వివరాలు.....

కొడియాటర్ గుజరాత్, కె. భరత్ గుజరాత్, హెచ్. సరమన్ గుజరాత్, పర్బత్ తండ్రి లక్ష్మణ్ గుజరాత్ ఉన్నట్లు తెలిపారు.

# మహిళల అభివృద్ధికి మరింత ముందుకు సాగాలి

## మేయర్ నీలా గోపాల్ రెడ్డి










**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్):** మహిళలు తమ అభివృద్ధికి అన్ని రంగాలలో మరింత ముందుకు సాగాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి మయూరి నగర్ కోరుకొండ గ్రౌండ్స్ లో విల్లో వుడ్స్ సెలబ్రేట్ ది చైల్డుడ్ ప్రీ స్కూల్ డే కేర్ స్కూల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళల గొప్పతనాన్ని వివరిస్తూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,భవిష్యత్ లో ఇంకా ఎన్నో రంగాల్లో విజయం సాధించాలని సూచించారు.అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సబిత జలంధర్ రెడ్డి,విల్లో ఉడ్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లాగ్ మార్చ్ ఫ్లాగ్ నిర్వహించిన

# కేంద్ర బలగాలు



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్ ):** రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో శనివారం నాడు గన్నేరువరం, వీణవంక పోలీసు స్టేషన్ ల పరిధిలో, గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ గన్నేరువరం, వీణవంక మండల కేంద్రాల్లో చల్లూరు గ్రామంలో నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సీఐఎస్ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సీఐఎస్ఎఫ్ సేవలు వినియోగించను న్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్, కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్,సురేష్ ఆర్.ఐ. అడ్మిన్, వీణవంక ఎస్సై తోట తిరుపతి, గన్నేరువరం ఎస్సై తాండ్ర నరేష్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జీతాలివ్వడానికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవ్

- 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారు?
- అందరికే పథకాలంటూ కొందరికే పరిమితం చేస్తున్న కాంగ్రెస్
- పంట నష్ట పోయిన రైతులను నిండా ముంచిన కేసీఆర్
- పరిహారమిస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన కేసీఆర్
- కాంగ్రెస్ లో ప్రధాని అభ్యర్థి ఎవరో ప్రకటించే దమ్ముందా
- సాగునీటిని విడుదల చేయకపోవడంవల్ల పంటలు ఎండిపోతున్నాయ్
- చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర ప్రజాహిత యాత్రలో బండి సంజయ్




**కరీంనగర్, మార్చి 9(నినాదం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం జీతాలివ్వడానికే పైసల్లేవని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను ఎట్లా అమలు చేస్తారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. 6 గ్యారంటీలను అందరికీ అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ కొందరికే పరిమితం చేస్తోందని మండిపడ్డారు. ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా రేషన్ కార్డు ప్రాతిపదికగా 6 గ్యారంటీలను అమలు చేయడం విడ్డూరమని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పలేని దుస్థితి నెలకొందన్నారు. చొప్పదండి సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాగు నీటిని విడుదల చేయకపోవడంతో చాలా చర్లో రైతులు పండించిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే ప్రభుత్వం సాగునీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజాహిత యాత్రలో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండల కేంద్రంలో హాజరైన ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు.రాముడి గుడి కడతారని ఎప్పుడైనా అనుకున్నారా,రాముడి గుడి గురించి మీ తరతరాలు చెప్పుకుంటారు. మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి గుడికి నా తరుపున 5 లక్షలు ఇస్తా,అయోధ్యలో గుడి కట్టినం. గంగాధర లా కూడా తప్పక కట్టిస్తానరేంద్ర మోడీ 10 లక్షలు ఉద్యోగాలు ఇచ్చారు. గత పదేళ్ళలో కేసిఆర్ ఒక్క ఉద్యోగమైనా ఇచ్చిండామీ పిల్లల ఉద్యోగాల కోసం కొట్లాడితే.. అర్ధరాత్రి పోలీసులతో గోరగోర గుంజుక పోయిండు. మీ కోసం ఇంత కొట్లాడితే మీరు ఓటు తీసుకపోయి కాంగ్రెస్ కి వేస్తిరి.రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు.

చొప్పదండి ఉపాధి హామీ పనుల కోసం 167 కోట్ల 42 లక్షలు..రోడ్ల మెటీరియల్ కోసం.72 కోట్ల 91 లక్షలు ..చెట్ల పెంపకం కోసం 88 కోట్ల 52 లక్షలు కేంద్రం నిధులు ఇచ్చింది.ఒక్క గంగాధర మండలంలో ఉపాధి హామీ పనుల కోసం 29 కోట్ల 87 లక్షలు. రోడ్ల మెటీరియల్ కోసం11 కోట్ల 6 లక్షలు చెట్ల పెంపకం కోసం 19 కోట్ల 29 లక్షలు కేంద్రం ఇచ్చిందన్నారు.

**IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-V ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT. AT: L B NAGAR.**

MVOP. No. 193 OF 2020

**Between:**
**P. Dakshina Murthy,**
... PETITIONER
**AND**
**K. Kranthi Kumar, & Another,**
...RESPONDENTS

1.Kodirekka Guruvaiah, S/o. Late Ramachandraiah Bokka Penta Reddy,R/o. H. No. 4-9-65, Plot. No 90, Vijayanagar colony, HayatnagarRangareddy District, Pin Code 501 505,
...Respondent

**NOTICE**

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.2) for compensation for Rs.4,00,000/- and the same is posted for your appearance on 15-03-2024. You are advised to appear on 15-03-2024 at 10.30 A.M. before the said court either in person or through an Advocate filing which, the case will be decided Exparty.

**(BY THE ORDER OF THE COURT)**

P. THIRUPATHI
Advocate
H. No. 11-12-636,
Boudhanagar,
Warasiguda,
Secunderabad
500 061,
Mob: 9701413287.

నినాదం

# సంపాదకీయం

## పాలకుల తీరుపై చైతన్యం కావాలి !

ఒక్కసారి అధికారం చేపడితే మరోమారు దానిని కాపాడుకుని ఓట్లు పొందదమెలా అన్న సూత్రం..అన్నీ రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయి. ఇందుకు బిజెపి భిన్నంగా ఏమీ లేదు. ప్రాంతీయ పార్టీల తీరులోనే బిజెపి కూడా ఆలోచిస్తోంది. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి మరోమారు కేంద్రంలో పగ్గాలు దక్కించుకోవాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఎన్‌డిఎలో కొత్త మిత్రులను చేర్చుకోవాలని ఉబలాట పడుతోంది. అలాగే పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమితో గద్దెనెక్కాలని చూస్తోంది సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నా ..కలసివచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతోంది. కూటమిలోని ప్రాంతీయ పార్టీల డిమాండ్లకు తలొగ్గి పనిచేస్తోంది. ఇకపోతే గత ఐదేళ్లుగా ఎపిలో చేతికి ఎముకే లేదన్న చందంగా ఖజానాను ఊడ్చిపెట్టిన జగన్ ఇప్పుడు మరోమారు అధికారం కోసం ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. నిజానికి రాష్ట్రం అభివృద్ధి జరిగివుంటే ప్రజలు అడక్కుండానే ఓట్లేస్తారు. కేవలం డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా జగన్ పాలన సాగింది. దీంతో ఎపి కూడా అప్పులకుప్పగా మారింది. తెలంగాణలె నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ఊదరగొట్టి ప్రజలను వంచించిన కెసిఆర్‌ను, ఆయన పార్టీని ప్రజలు మొన్నటి ఎన్నికల్లో దించేసారు. ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో నాలుగైదు సీట్లు సంపాదిస్తే తప్ప ప్రజలు ఆదరించరు. నాయకులు కలసి ఉండరు. అందుకే కెసిఆర్ ఊతకర్ర పట్టుకుని అడుగులు వేస్తున్నారు. రాజకీయ నాయకుల సరికొత్త రాజకీయాల కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. రాజకీయనేతలు..వారి సమస్యలు ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాజకీయాల్లో కక్షసాధింపు వ్యవహారాలు మిన్నంటాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయినా.. ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అయినా కక్ష సాధింపు రాజకీయాలు సాగుతున్నాయి. తమ ఆలోచనలకు అనుగుణంగా సాగడం..ప్రజల గురించి పట్టించుకోక పోవడం.. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. ఎపిలో అయితే దాడులు, కేసులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా వివేకానంద కేసులతో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి తండ్రిపై దాడి జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. నేతల్లో నిజాయితీ లోపించిందన్నది నూటికినూరుపాళ్లు నిజం. నిజానికి అవినీతి కావచ్చు, అక్రమాలు కావచ్చు... అందరినీ ఒకే గాటన కట్టే పాలన రావాలి. రాజకీయ లబ్ధి కోసం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరని గుర్తించాలి. బెయిల్‌పై ఉన్న జగన్ సిఎం గద్దెనెక్కినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. ఇలా అనేకానేక కేసులను పక్కన పెట్టారు. బ్యాంకులను దోచుకున్న వారు ఎందరో దర్జాగా తిరుగుతున్నారు. అందుకే తమైదన రీతిలో పాలనలో రాటుదేలిన పాలకులు ప్రజా ఉద్యమాలకు పెద్దగా జంకడం లేదు. వాటిని కఠినంగా అణచివేసే విధానాలు బాగా వంటబట్టించుకున్నారు. తమ విధానాలతో కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చే లక్ష్యంతో పాలనా వ్యవహారాలను నడుపుతున్నారు. రాష్ట్రాల్లో కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారు. వారికి పనులు అప్పగించడం..అందులో లాభాలు పొందడం అలవాటు చేసుకున్నారు. కాళేశ్వరం అవినీతిలో ఇదే జరిగింది. కార్పొరేట్ సంస్థలు విదులుస్తున్న డబ్బులతో అధికారంలోకి రావడ.. వారి కోసం ప్రభుత్వ పరంగా చేయాల్సని పనులు చక్కబెట్టడం రివాజు గా మారింది. ప్రాంతీయ పార్టీలైనా, దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్నానని బీరాలు పలికే బిజెపి అయినా.. కార్పోరేట్లకు దాసోహం అంటోంది. ఎన్నికలకు ముందు ప్రజలను మచ్చిక చేసుకోవడం.. డబ్బులు పంచడం...అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచే పనులు చేయడం దేశంలో అలవాటుగా మారింది. దీనికి ఘనమైన ప్రజాస్వామ్య ముసుగు వేస్తున్నారు. అమరావతి రాజధానిని కొనసాగించాలని రైతులు ఉద్యమిస్తున్నా సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు భర్తీ చేయండనో లేదా ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణలో చేస్తున్న ఆందోళనలను గులాబీ బాస్ కెసిఆర్ ఖాతరు చేయలేదు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వం ఉన్నా.. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది ఓ విధానంగా మారింది. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా..తమకు అనుకూల మైన విధానాలను అవలంబిస్తూ ప్రజా సంక్షేమం అన్న ముసుగు కప్పి అధికారం చెలాయిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అయినా,జాతీయ పార్టీలు అయినా, కమ్యూనిస్టులు అయినా భారతగడ్డపై ప్రజల కోసం పాటుపడే పార్టీలులేవని తేలిపోయింది. మనపాలకులు బ్రిటిషర్ల కన్నా దారుణమైన అణచివేత విధానాలను అలవర్చుకున్నారు. వారి కన్నా కొంచెం కనికరముండేదేమో.. అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధి నేటి పాలకులకు లేకపోవడం విచారకరం. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలనే సంకల్పం వైసీపీ ప్రభుత్వానికి ఏ కోశాన కూడా లేదు. విశాఖ రైల్వేజోన్ గాలికి పోయింది. ప్రత్యేక హోదా ఊసే లేదు. అయినా ప్రజలకు ఆ స్పృహ కూడా లేదు. ఉన్నా పోరాడే శక్తి లేదు. పోరాడినా పోయేవి ప్రాణాలే తప్ప మరోటి కాదని పాలకులు తేల్చేశారు. ఆందోళనలను పట్టించుకోవడం లేదు. అందుకు అమరావతి, రైతు ఉద్యమం నిదర్శనంగా చూడాలి. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది తెలంగాణలో కెసిఆర్ రాకతో మొదలయ్యిందనే చెప్పాలి. ప్రజాందోళనలు పట్టించుకోకపోవడం, ఖాతరు చేయకపోవడం అన్నది అలవాటుగా చేసుకున్నారు. ఎన్నికలప్పుడు ప్రజలు గొర్రెల్లాగా ఓట్లు వేస్తారని కూడా ప్రగాఢమైన నమ్మకంతో ఉన్నారు. ప్రజల ఆందోళనలతో ప్రభుత్వాలను నిలదీయడం సాధ్యం కాదని కూడా ప్రజలు గుర్తించా లి. ఓటు వేసే సమయంలో పడ్డ కక్కుర్తి కారణంగా ప్రజలు మోసపోతున్నామని గుర్తించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. నిజాయితీ కలిగిన నేతలను గుర్తించాలి. అందుకు ఓటర్లు ముందుగా చైతన్యం కావాలి.

# ఇండియా కూటమిలో వయనాడ్ చిచ్చు



### సిపిఐకి ఎలా సర్ది చెబుతారన్నదే ప్రశ్న

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష ఇండియా కూటమిలో కొత్త వివాదం మొదలైంది. కేరళ వాయనాడ్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎంపీ రాహుల్ గాంధీ మళ్లీ బరిలో ఉంటారని కాంగ్రెస్ తొలి జాబితా విడుదల చేసింది. దీంతో పొత్తు ధర్మాన్ని విస్మరించారన్న ప్రచారం మొదలయ్యింది. వాయనాడ్ నుంచి ఈసారి బరిలో ఉంటామని ఇప్పటికే సీపీఐ ప్రకటించడంతో మిత్రపక్షాల మధ్య పోరు తప్పేలా లేదు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా భార్య అనీ రాజా ఇక్కడ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆమెకు ఎలా సర్ది చెబుతారన్నది కూడా ఇప్పుడు ముఖ్యం. సిపిఐ ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేస్తుందన్నది కూడా ముఖ్యం కానుంది. అయితే కాంగ్రెస్ తొలిజాబితా కూడా విడుదల కావడంతో సీపీఐ పోటీ నుంచి విరమించుకుంటుందా లేక బరిలో కొనసాగుతామని ప్రకటిస్తుందా అనేది తేలాల్సి ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, వాయనాడ్ నియోజకవర్గాల నుంచి రాహుల్ పోటీ చేశారు. నాటి ఎన్నికల్లో అమేథీలో రాహుల్‌ను బీజేపీ అభ్యర్థి స్మృతీఇరానీ ఓడిరచారు. అదే సమయంలో వయనాడ్‌లో భారీ మెజార్టీతో గెలుపొందారు. నాటి నుంచి నియోజకవర్గంపై పూర్తిగా దృష్టి సారించి భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. భావి ప్రధానిగా ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ ఈ విషయంలో వెనక్కి తగ్గరాదని చూస్తోంది. కేరళలో కూడా ఇదే ప్రచారం అవుతోంది. రాహుల్ గెలిస్తే ఇక ప్రధాని అవుతారని మాట్లాడుతున్నారు. అయితే ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో వాయనాడ్ ఎంపీగా అనర్హత వేటు పడటం ఆ వెంటనే పునరుద్ధరణ జరడగం చకచకాజరిగిపోయాయి. పరువు నష్టం కేసులో దోషిగా నిలబడి వాయనాడ్ కోల్పోయే పరిస్థితి ఏర్పడినా కోర్టు తీర్పుతో రాహుల్‌కు రిలీఫ్ దక్కింది. దీంతో మరోమారు వాయనాడ్‌లో ఆయనకు అనుకూల పరిస్థితి ఏర్పడిరది. ఇప్పటికే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో వ్యూహంలా ఇండియా కూటమిలోని పక్షాలు పరస్పరం ఢీ కొంటున్నాయి. ఢల్లీిలో పొత్తు ఉన్నా ఆమ్ ఆద్మీ పార్టీ`కాంగ్రెస్ పంజాబ్‌లో పరస్పరం తలపడుతున్నాయి. ఇప్పుడు కేరళలో కూడా ఇండియా కూటమిలోని పక్షాలు అన్ని నియోజకవర్గాల్లో పరస్పరం తలపడతాయా లేక వయనాడ్ స్థానానికి మాత్రమే పరిమితమౌతాయా అనే విషయంలో ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది.

# కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ

### సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్‌ల టాటా పార్టీని వీడి బిజెపిలో చేరిన సీనియర్ నేతలు

భోపాల్ : లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితులైన కేంద్ర మాజీ మంత్రి సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ కాంగ్రెస్‌ను వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ, మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాంగ్రెస్ నేతలు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు సురేష్ పచౌరీని ఆ పార్టీ మూడుసార్లు రాజ్యసభకు పంపింది.1990 96 మధ్య రాజ్యసభ సభ్యుడు, రెండోసారి 1996 2002 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 2002 నుండి 2008 వరకు మూడోసారి పెద్దల సభకు పంపింది కాంగ్రెస్ పార్టీ. రెండు సార్లు కేంద్ర మంత్రిగా పనిచేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ప్రముఖ నాయకుడు సురేష్ పచౌరి గాంధీ కుటుంబానికి సన్నిహితుడిగా పేరుంది. పచౌరీ 1981 83లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 85లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 1985 88లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 90లో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1990లో హోం, రక్షణ మంత్రిత్వ శాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు, 1990 96లో రాజ్యసభ సభ్యుడు, 1995 96లో కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖ సహాయ మంత్రి, 1996 2002 సంవత్సరంలో రాజ్యసభ సభ్యుడు, 2000 సంవత్సరంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ (ప్యానెల్), 2002 2008లో రాజ్యసభ సభ్యుడు, 2004లో చీఫ్ విప్ రాజ్యసభ సభ్యుడు, 2004 2008 మధ్య కాలంలో పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సభ్యులుగా కొనసాగారు. 2008 2011లో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్‌లోని ముఖ్య నాయకులందరూ బీజేపీలో చేరుతున్నారని మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వం దిక్కులేనిదిగా అభివర్ణించారు. స్వాతంత్య్రర తర్వాత మహాత్మా గాంధీ కాంగ్రెస్ స్వాతంత్య ఉద్యమమని, కాంగ్రెస్‌ను వెంటనే రద్దు చేయాలని, కొత్త పార్టీ పెట్టుకోవాలని సూచించారన్నారు. కానీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధికార స్వార్థంతో కాంగ్రెస్‌ను రద్దు చేయకుండా ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు శివరాజ్ సింగ్ చౌహాన్. ’జవహర్‌లాల్ నెహ్రూ మహాత్మా గాంధీ కోరికను నెరవేర్చలేదు, కానీ రాహుల్ గాంధీ ఈ కోరికను నెరవేర్చిన తర్వాత మాత్రమే నిట్టూర్పు విడిచిపెడతారు. కాంగ్రెస్ నాయకత్వంతో విసిగిపోయిన వారి ముఖ్య నాయకులు ఒక్కొక్కరుగా బీజేపీలో చేరుతున్నారు అని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

# గజ్వేల్‌లో బిఆర్‌ఎస్‌కు షాక్

### బిఆర్‌ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన నేతలు కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొన్నం

**సిద్దిపేట:** ప్రతిపక్ష పార్టీ బీఆర్‌ఎస్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. పలు జిల్లాల్లో బీఆర్‌ఎస్ నేతలు పార్టీని వీడుతున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని పలు గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తుముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొండపాక మాజీ ఎంపీపీ అనంతుల పద్మ `నరేందర్ , వంద మందికి పైగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేశారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 10 సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలన నియంతృత్వంతో అప్రజాస్వామ్యంగా కొనసాగిందన్నారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రగతి భవన్ కంచెలు బద్దలు కొట్టామని.... ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పులే ప్రజా భవన్‌గా మార్చుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేశామని చెప్పుకొచ్చారు. పేదలకు ఎంతగానో ఉపయోగపడే 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేశామన్నారు. 11 నుంచి ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఈ ప్రజా ప్రభుత్వం మరింత ముందుకు పోవాలంటే దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే మరింత ముందుకు పోదామని... కేంద్రం సహకారం ఇస్తే మంచిది.. లేకపోతే బరాబర్ కొట్లాడతామని స్పష్టం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదని.. దళితులకు 3 ఎకరాల భూములు ఇవ్వలేదని.. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంట్‌తో పాటు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ ఐఐటికి 60కోట్లు మంజూరు

హైదరాబాద్ : అత్యాధునిక మైక్రోస్కోపీ పద్ధతులను ఉపయోగించి, వినూత్న పరిశోధనలు చేయడానికి సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్(ఐఐటీహెచ్)కు రూ.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అధునాతన అనలిటికల్ టెక్నికల్ హెల్ప్ ఇనిస్టిట్యూట్స్ (సాతి) పథకం ద్వారా కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్టీ) ఈ నిధులను విడుదల చేసింది. ఇటీవల ఢల్లీిలో జరిగిన సాతీ కార్యక్రమంలో ఐఐటీ `హెచ్ పరిశోధనలను అభినందిస్తూ డైరెక్టర్ బీఎస్ మూర్తికి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ షీల్డ్‌ను బహూకరించారు. అనంతరం ఐఐటీ `హెచ్ పరిశోధనల కోసం నిధులను ప్రకటించారు.

# తాబేలు లాంటి నిగ్రహం ఉండాలి!

(ఆధ్యాత్మిక చింతన)

తాబేలు పరిస్థితులకు అనుగుణంగా, బాహ్య అవయవాలను లోలోపలికి దాచుకుంటూ అవసరమైనప్పుడు వెలికి తెచ్చుకుంటుంది. మనిషి కూడా స్థిరచిత్తంతో, లౌకిక అనుభూతులు కలిగించే ఉద్రేకాలపై, అదే విధంగా నియంత్రణ సాధించుకోవచ్చంటారు మహాత్ములు. జ్ఞానేంద్రియాలన్నింటిపై పట్టు సాధించుకొమ్మంటారు. స్థిరబుద్ధి లేని మనిషి తన మూలాలు ఎక్కడున్నాయో తెలుసుకోలేడు. అహంభావనలు అదుపు తప్పుతుంటాయి. ప్రతికూల అనుభవాలను జీర్ణించుకోలేడు. తనను విమర్శించే వారంతా శత్రువులనుకుంటాడు. జన్మనిచ్చిన తల్లిదండ్రులైనా, జ్ఞానప్రదాతలు గురువులైనా తనతో ఆనందా న్ని పంచుకుంటూ తన హితాన్ని కోరుకునేదెవరైనా, వారు చెబుతున్నదంతా అతడి కి లోపభూయిష్ఠంగానే అనిపిస్తుంది. తప్పులు చేస్తూ అవి చిన్నవేనని సరిపెట్టుకుంటాడు. సరిదిద్దుకోలేని పెద్ద తప్పులూ చేస్తుంటాడు. ప్రలోభాలకు లొంగిపోతాడు.స్థిరబుద్ధితో వచ్చే విశిష్టమైన లక్షణాలు మనుషులకు ప్రత్యేకమైన గుర్తింపు తెస్తాయి. స్వశక్తిపై నమ్మకం పెంచుతా యి. వానరుడైనా తన బుద్ధికి ఉన్న స్థిరత్వంతో హనుమంతుడు బుద్ధిమంతుల్లోనే వరిష్ఠుడు అనిపించుకుని కార్యసాధకుడిగా కీర్తిమంతుడయ్యాడు.

# మెజార్టీ సీట్లు లక్ష్యంగా బిజెపి అడుగులు

### సీతారాం నాయక్, జలగం ప్రసాద్‌లకు గాలం

### ఇద్దరూ చేరితే మహబూబాబాద్, ఖమ్మంలలో పోటీ

**హైదరాబాద్ :** ఓ వైపు తెలంగాణలో 17కు 17 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో ఉన్న బిజెపి అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. బలమైన అభ్యర్థులను చేర్చుకోవడం ద్వారా రంగంలోకి దిగుతోంది. ఈ క్రమంలో తాజాగా మహబూబాబాద్ నుంచి ప్రొఫెసర్ సీతారాం నాయక్ పోటీ దాదాపుగా ఖాయం అయినట్లే. అలాగే ఖమ్మం నుంచి కూడా జలగం ప్రసాద్ పేరు దాదాపు ఖరారు అయినట్లేనని అంటున్నారు. ఢల్లీిలో అత్యవసరంగా సమావేశం అవుతున్న బిజెపి కేంద్రకమిటీ తెలంగాణ రెండోజాబితాను ఖరారు చేస్తుందని తెలుస్తోంది. ఇందుకోసం బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పిలుపు వచ్చింది. బహుశా ఆదివారం రెండో జాబితా ఖరారు కానుంది. పార్లమెంట్ ఎన్నికల తరుణంలో తెలంగాణ రాజకీయాల్లో వలసలు హాట్‌టాపిక్‌గా మారాయి. ప్రతిపక్ష బీఆర్‌ఎస్ నేతలకు బీజేపీ గాలం వేస్తోంది. ఇప్పటికే నాగర్ కర్నూల్ బీఆర్‌ఎస్ ఎంపీ రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను తమ పార్టీలో బీజేపీ చేర్చుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో బలపడేందుకు బీఆర్‌ఎస్‌లోని మరికొంతమంది కీలక నేతలను పార్టీలోకి బీజేపీ ఆహ్వానిస్తోంది. బీఆర్‌ఎస్‌ను బలహీనం చేయడం ద్వారా ఆ పార్టీ ఓట్లు తమవైపు మళ్లుతాయని కమల దళం ఆశిస్తోంది. బీఆర్‌ఎస్ బలహీనపడేలా చేసేందుకు ఆ పార్టీని నేతలను చేర్చుకుంటోంది. అందులో భాగంగా తాజాగా బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌ను చేర్చుకునేందుకు చర్చలు జరుపుతోంది. మహబూబాబాద్ బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌తో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భేటీ అయ్యారు. హనుమకొండలోని సీతారాం నివాసానికి వెళ్లిన కిషన్ రెడ్డి.. ఆయనతో చర్చలు జరిపారు. బీజేపీలో చేరితే తగిన ప్రాధాన్యం ఇస్తామంటూ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. దీనికి అనుగుణంగా సానుకూలా నిర్ణయం తీసుకుంటానంటూ కిషన్ రెడ్డికి సీతారాం నాయక్ చెప్పినట్లు తెలుస్తోంది. సీతారమ్ నాయక్ కూడా బిఆర్‌ఎస్ నాయకత్వంతో విముఖంగా ఉన్నారు. ఆయనను పార్టీ ఇప్పటి వరు దూరం పెడుతూ వచ్చింది. రాజ్యసభ, ఎమ్మెల్సీ ఆశ చూపినా నెరవేర్చలేదు. దీంతో ఆయన బిజెపిలో చేరి అదష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్‌ఎస్ ఎంపీలు బీజేపీలో చేరిన క్రమంలో.. సీతారాం నాయక్‌ను స్వయంగా కిషన్ రెడ్డి కలిసి పార్టీలోకి ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. సీతారాం నాయక్ పార్టీ మారే అవకాశముందనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి పెద్దల సభకు వెళ్లాలని సీతారాం నాయక్ భావించారు. కానీ మళ్లీ వద్దిరాజు రవిచంద్రకే కేసీఆర్ అవకాశం కల్పించారు. దీంతో గత కొంతకాలంగా బీఆర్‌ఎస్‌లో అసంతృప్తితో ఉన్న సీతారాం నాయక్.. ఆ పార్టీ కార్యక్రమాల్లో కూడా ఎక్కడా పాల్గొనడం లేదు. దీంతో వేరే పార్టీలోకి జంప్ అవుతారనే ప్రచారం జరుగుతున్న క్రమంలో కిషన్ రెడ్డితో భేటీ కావడం హాట్‌టాపిక్‌గా మారింది.సీతారాం నాయక్ 2014 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి మహబూబాబాద్ ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 34, 992 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఆ ఎన్నికల్లో సీతారాం నాయక్‌కు 3.20,569 ఓట్లు రాగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన బలరాం నాయక్‌కు 2,85,577 ఓట్లు పోలయ్యారు. ఇక టీడీపీ నుంచి బరిలోకి దిగిన బానోతు మోహన్‌లాల్‌కు 2,15,904 ఓట్లు వచ్చాయి. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి మాలోత్ కవితకు బీఆర్‌ఎస్ సీటు కేటాయించగా.. ఆమె గెలుపొందింది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 25,487 ఓట్ల మెజార్టీతో ఆమె విజయం సాధించారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఏదైనా నామినేటెడ్ పదవి కూడా సీతారాం నాయక్‌కు ఇవ్వలేదు. రాజ్యసభ సీటు కూటా కేటాయించకపోవడంతో అసంతృప్తితో ఉన్నారు. తాజాగా మరోమారు మాలోత్ కవితకు సీటు ఇచ్చారు. మహూబాబాద్ ఎంపీ అభ్యర్థి కోసం బీజేపీ కసరత్తు చేస్తోంది. సీతయ్య, హుస్సేన్ నాయక్ పేర్లను పరిశీలిస్తోంది. అయినా మరింత బలమైన నేత కోసం బీజేపీ వెతుకులాట మొదలుపెడుతుంది. అందులో భాగంగా సీతారాం నాయక్‌ను కిషన్ రెడ్డి సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆయన పార్టీలో చేరితే టికెట్ కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఖమ్మం నుంచి మాజీ సిఎం జలగం వెంగళరావు తనయుడు, మాజీ ఎమ్మెల్యే జలగం ప్రసాదరావు కూడా బిజెపికి టచ్‌లో ఉన్నారు. మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా ఆయన మంతనాలు జరిపినట్లు సమాచారం. ఆమన కూడా ఖమ్మంలో బలమైన అభ్యర్థి కాగలడని బిజెపి యోచిస్తోంది.

# సైన్స్ ఫెస్ట్ ద్వారా పిల్లల్లో విజ్ఞాన శాస్త్రంపై మక్కువ పెరుగుతుంది





**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్)** పాఠశాల విద్యార్థులకు సైన్స్ పేస్ట్ నిర్వహిం చడం ద్వారా పిల్లల్లో విజ్ఞాన శాస్త్రంపై అవగాహనతో పాటు మక్కువ పెరుగుతుందని గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. గాజులరామారం ఇందిరా నగర్‌లో బాలాజీ హై స్కూల్ లో పాఠశాల యజమాన్యం ఏర్పాటుచేసిన సైన్స్ ఫెస్ట్, ఫుడ్ ఫేర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతథిగా హాజరై విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు తమ ఇండ్ల నుండి తీసుకువచ్చిన వివిధ రకాల ఆహార పదార్థాలను చూసి వాటి రుచులను పరిశీలించారు.

అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ పేస్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని దాంతో విద్యార్థులకు ఆయా కార్యక్రమాలపై అవగాహన పెరగడంతోపాటు మక్కువ ఏర్పడుతుందని కార్పొరేటర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు రషీద్ భేగ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబ్, చందు, చరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చెరువులు, కుంటలు
# కబ్జాకు గురయ్యాయి కాపాడండి
## సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్):** దుండిగల్ చిన్న దామెర చెరువు పై జరిగిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసి చెరువులను కాపాడటానికి పూనుకోవడం శుభపరిణామమని, ఈ పరిణామాలను సీపీఐ పార్టీ స్వాగతిస్తున్నామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ ప్రకటనలో పేర్కొన్నారు. చెరువు కబ్జాకు గురవుతుందని స్థానిక సీపీఐ నాయకులు నాగేష్ 2010 లోనే కోర్టు ను ఆశ్రయిస్తే అతడిని బెదిరించి కుటుంబాన్ని ఆగం చేసారని ఇప్పుడెమో అది రాజకీయ కుట్రగా ప్రతిపక్ష నాయకులు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉన్నదని అన్నారు.దీన్ని కొందరు రాజకీయ ప్రేరేపిత చర్యగా అభిప్రాయ పడుతున్నారాని, అది వాస్తవం కాదని,నిజంగానే చెరువులను కాపాడటానికి తీసుకున్న నిర్ణయంగా ప్రజలు బావించాలంటే నియోజకవర్గ పరిధిలోని కబ్జాకు గురయిన అన్ని చెరువులను, కుంటలను కాపాడాలని డిమాండ్ చేసారు. ప్రతిపక్షంలో ఉన్న,రేవంత్ రెడ్డి ని గట్టిగా ఎదుర్కొంటున్న వారి పై ఇలాంటి దాడులు చేస్తున్నారనే అభిప్రాయం పోవాలంటే నియోజకవర్గంలో కబ్జాకు గురైన జగద్గిరిగుట్ట, గాజులరామారం డివిజన్ల పరిధిలో విస్తరించి ఉన్న పరికి చెరువు,గాజులరామరం చింతల్ చెరువు,బంధం చెరువు,చర్చ్ గగిలాపూర్ లోని లక్కకుంటా కసారం చెరువు,సుభాష్ నగర్ ఫ్యాక్స్ సాగర్,నాల,సురారం లింగం చెరువు,పెద్ద చెరువు,కొత్త కుంట,ఎన్నా చెరువు,కట్టు కాలువ, వడ్డే వాని కుంట,మైబు చెరువు,చిన్న బంధం చెరువు,అంబిర్ చెరువు తదితర అనేక చెరువులలో నెలకొన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేసి వాటిని కాపాడాలని సూచించారు. చిన్న దామెర్ చెరువు వద్ద హడావుడి చేసి తరువాత ఎటువంటి చర్యలు తీసుకోకుండా,ఇతర చెరువులను కాపాడకుండా అలాగే వదిలేస్తే మాత్రం ప్రజలు కచ్చితంగా అది రాజకీయ కుట్ర గా భావించి మీకు కూడా రాజకీయం అంటకడుతారని పేర్కొన్నారు.కేవలం చెరువులే కాకుండా వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి,వేలాది కోట్ల విలువ చేసే భూమి గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతం అయ్యిందని సీపీఐ పోరాటం చేస్తూనే ఉన్నామని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు కూడా అన్యాక్రాంతం అయిన చెరువులు, భూములను కాపాడుకోవడానికి కృషి చేయాలని ,దానికి సీపీఐ పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. రేవంత్ రెడ్డి బుకబ్జాదారుల పై కఠిన నిర్ణయం తీసికుంటే ప్రజలు గత టి ఆర్ ఎస్ ప్రభుత్వానికి , కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా స్పష్టంగా కనిపిస్తోందని లేకపోతే దొందు దొందే అని బావిస్తారని ఉమా మహేష్ పత్రిక ప్రకటనలో వివరించారు.

## మల్లికార్జున సన్నిధిలో ఎమ్మెల్యే



**అల్వాల్ ,మార్చి 9 (నినాదం న్యూస్)** మచ్చ బొల్లారం మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మచ్చ బొల్లారంలో కొలువు వైన కోవెల శ్రీశ్రీశ్రీ మల్లన్న దేవాలయం గత 200 సంవత్సరాల అతి పురాతనమైన దేవాలయంలో ప్రతి ఏటా మహాశివరాత్రికి మల్లన్న కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేదీప్యమానంగా భక్తుల సమూహంలో ఉత్సవాలు జరుగుతాయి అన్నారు. మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. నాయకులు వినయ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, వియన్ రాజు. మల్లేష్ గౌడ్. ప్రవీణ్. జావేద్ రాజు శోభన్ రమేష్ జానకిరామ్ బంటి తదితరులు ఉన్నారు.

# మానవ సమాజంలో దేశ ప్రగతికి ఆధారం మహిళ

- ఈటల జమున రాజేందర్
- బిజెపి నాయకురాలు మోయ సుజాత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**అల్వాల్, మార్చి 9 (నినాదం న్యూస్) :** మహిళ మన జీవితంలో ఒక అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా, అన్ని విధాల సేవలు అందిస్తూ దేశ ప్రగతికి కూడా ఆధారం స్త్రీ అని మాజీ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు.. శనివారం అల్వాల్ పట్టణ పరిధిలోని అంజనాపూరి కాలనీలో బిజెపి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మోయ సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లను, స్థానిక కాలనీలోని మహిళలను శాల్వాలతో సత్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఈటెలజములను శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రతిభ, పద్మిని, సుజాత రజనీకాంత్, అంజలీదేవి, ప్రసన్న, బిజెపి సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్, మల్లికార్జున్ యాదవ్, అజయ్ రెడ్డి, ప్రదీప్, గోపి, స్థానిక కాలనీవాసులు గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, స్థానిక కాలనీల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి క్షేత్రాన్ని సందర్శించిన
# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు




**మల్లాపూర్, మార్చ్ 09 (నినాదం న్యూస్):** కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానాన్ని జువ్వాడి కృష్ణారావు దర్శించుకున్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లోని పలు దేవాయలయను దర్శిం చుకొని, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, జలపతి రెడ్డి, పోతు శేఖర్, జలపతి రెడ్డి, గజ్జి గంగారెడ్డి, గడ్డం శ్రీధర్ రెడ్డి, నేవురి శ్రీధర్, ఎల్క కమలాకర్, అద్వల రాజేందర్,బెజ్జరపు చంద్ర శేకర్, డప్పుల నర్సయ్య, నల్ల బాపు రెడ్డి, నగర్జున్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజాహిత బ్రహ్మకుమారిస్ జ్యోతిర్లింగ దివ్యదర్శనం



**అల్వాల్ మార్చి 9 (నినాదం న్యూస్):** ప్రజాహిత బ్రహ్మకుమారి అల్వాల్ శాఖ సేవా కేంద్రం ద్వారా నేలకొల్పిన ద్వాదశ జ్యోతిర్లింగ ముల దివ్య దర్శనం . ఆధ్యాత్మిక చిత్ర దర్శనం ఏర్పాటు చేశారు. ఏడవ తేదీ నుండి మొదలైన ఈ ప్రదర్శన ఆదివారం వరకు భక్తులకు సందర్శన ఉంటుందని తెలిపారు. ఈ కేంద్రంలో మెడిటేషన్ కూడా ఉదయం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు అందుబాటులో ఉంటుందని అన్నారు. మెడిటేషన్ వలన ఎన్నో రోగాలు రుగ్మతలు తగ్గి ప్రశాంతత ఉంటుందన్నారు. ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శివరాత్రి జాగరణ భక్తులకు
# అన్న ప్రసాద వితరణ



**అల్వాల్ ,మార్చి (నినాదం న్యూస్)** మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర ఆలయం తో పాటుశ్రీ నీలకంటేశ్వర మంగళ దేవి శివాలయం టెంపుల్ అల్వాల్ వద్ద శివ భక్తులకు అన్న ప్రసాద వితరణ గా వించారు. శివరాత్రి శుభ సందర్భం గా భక్తులకు 11 సంవత్సరముల నుండి అన్న ప్రసాద వితరణ జరుగుతుందన శివాజ్ఞ లేనిదే చీమైనా కు ట్టదు అన్నట్టుగా మాకు తోచిన విధంగా అన్నప్రసాద వితరణ చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమమును సురేష్ ఎలక్ట్రికల్ మిత్ర బృందంతో రవికుమార్, సురేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయాల వద్ద అన్నదానం వితరణ...
## కార్యక్రమంలో పాల్గొన్న జై కే శేఖర్ యాదవ్.




**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్) :** జగద్గిరిగుట్ట డివిజన్‌లో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని యాదవసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెకె శేఖర్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సమ్మయ్య ఆంజనేయులు సత్యనారాయణ యాదవ్ రాజు యాదవ్ పండరి మాణిక్యం యాదయ్య బీరప్ప కుమార్ యాదవ్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జెకే శేఖర్ యాదవ్.**

జగద్గిరిగుట్ట డివిజన్ ఆర్‌జికె కాలనీ శివాలయం వద్ద శ్రీనివాస్ చారి, పుల్లారెడ్డి, తిరుపతిరెడ్డి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జెకె శేఖర్ యాదవ్ భారతీయ జనతా పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిసేడులో శివపార్వతుల
# కళ్యాణ మహోత్సవం

- ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- శివనామ స్మరణతో మారుమోగినా ఆలయం.
- సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలుఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్.




**జమ్మికుంట,మార్చి 9:(నినాదం న్యూస్)** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ అపర్ణ సోమేశ్వరస్వామి శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య కనులపండువగా జరిగింది..ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆలయ కమిటీ ఛైర్మన్ కొండ విజయ్ స్వగృహం నుండి మేళతాలల మధ్య ముత్యాల తలంబ్రాలు మోసుకెళ్లి శివాలయంలో నిర్వహించే శివపార్వతుల కళ్యాణానికి సమర్పించారు.. అనంతరం పాడి కౌశిక్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక అర్చన, అభిషేకాలు చేశారు..ఈ సందర్భంగా వేదపండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని శాలువా తో సత్కరించి శివాలయం ఫోటో ఫ్రేమ్ అందించారు... శుక్రవారం రాత్రి శివ పార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా వేద పండితుల ఉచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని – వెంకటేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుక – తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్, ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ, మురహరి నరేందర్ రెనుకుంట్ల సారయ్య, జిల్లెల దేవేందర్ రెడ్డి,వేముల సుధాకర్ రెడ్డి,కోడం రజిత– శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి,మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార్,మరిగిద్ద మొగిలి,పర్కాల విజయ్,వంగ రామకృష్ణ,అబ్బిడి శివారెడ్డి,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి : జెడ్పిటిసి దశరథ్ నాయక్



**మహేశ్వరం, మార్చి 9 (నినాదం న్యూస్):** హిందూ సనాతన ధర్మాన్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని హనుమస్ పల్లి గ్రామంలో ప్రతినెల రెండో శనివారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈవారం కంబాలపల్లి జగన్ కల్పన దంపతులు నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ జిల్లా రైతు సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ వీరయ్య, మాజీ సర్పంచులు లక్ష్మీనరసింహారెడ్డి, చిన్నయ్య శంకర్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు లాయక్ అలీ, రమేష్, శ్రీను, నరసింహ, రాజు గౌడ్, కృష్ణయ్య, నరసింహ గౌడ్, జగన్ గౌడ్, పాండు, లక్ష్మణ్, రాజు, మురళి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్ర మంలో శ్రీ రామ లింగేశ్వర మున్నూరు కాపు సంగం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కన్వీనర్ పుప్పాల భాస్కర్ భాస్కర్ పాల్గొని ప్రత్యక్షంగా ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కీసర కమిటీ మామిళ్ల శ్రీనివాస్, చిన్న మహేందర్, దేవరజ్, మురారి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఘాట్ రోడ్డుపై ప్రమాదం...

- బ్రేక్ తెగడంతో సైడ్ వాల్‌ను ఢీకొన్న ట్రాలీ, ఆటో
- ఆటోలో ప్రయాణిస్తున్న వారికి గాయాలు

**మల్యాల, మార్చి 9(నినాదం న్యూస్ ):** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు ఘాట్ రోడ్ లో శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం సంభవించింది. మంచిర్యాల జిల్లా మ్యాదరి పేట గ్రామానికి చెందిన కుటుంబం సొంత ట్రాలీ ఆటో లో కొండగట్టు అంజన్నను దర్శించుకుని తిరుగు ప్రయాణం లో ఘాట్ రోడ్డు ద్వారా ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో ఘాట్ రోడ్డు చివరి మలుపు వద్ద బ్రేక్ వైర్ తెగిపోవడంతో ఆటో అదుపు తప్పింది. దీంతో సైడ్ వాల్ కు ఢీ కొనడం తో బోల్తా పడినట్లు డ్రైవర్ జగన్ తెలిపాడు. ఆటో లో ప్రయాణిస్తున్న 11మంది తీవ్రంగా గాయపడడం తో స్థానికులు వారిని జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రయాణిస్తున్న వారు ఒక కుటుంబానికి చెందినవారని స్థానికులు తెలిపారు.

**బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

శనివారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ప్రముఖ



పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఘాట్ రోడ్డుపై ఆటో బోల్తాపడ్డ సంఘటనలో గాయపడ్డ వారిని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించారు. కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్ వద్ద ఆటో బ్రేక్



వైర్ తెగడంతో ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న రవిశంకర్ వెంటనే జగిత్యాల ఏరియా ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.

# సీఎం ప్రజా దీవెన సభను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే, డీసీజీ అధ్యక్షుడు



**మణుగూరు మార్చి 9 నినాదం న్యూస్:** ఈనెల 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మణుగూరు మండలాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా దీవెన సభ సందర్భంగా కార్యకర్తలు ప్రజలు సహకరించాల నీ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షుడు ఉదయం వీరయ్య స్పష్టం చేశారు శనివారం మణుగూరు లో జరిగిన విలేకరుల సమావేశంలో వాళ్లు మాట్లాడుతూ సీఎం ప్రజా దీవెన సమావేశం మొదటిసారిగా జరుగుతున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని వారు పిలుపునిచ్చారు సీఎం సమావేశంలో ఎటువంటి గలాటాలు జరగకుండా ఉండేందుకు వాలంటరీ వ్యవస్థ పటిష్టంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు ముందుగా సీఎం భద్రాచలంలో రాములవారిని దర్శించుకుని భద్రాచలంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తారు అనంతరం భోజన విరామం తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు మణుగూరులో పర్యటిస్తారు మధ్యాహ్నం 3 గంటలకు ఐటిఐ కాలేజీ ప్రాంగణంలో ప్రజా దీవెన సమావేశంలో ప్రసంగిస్తారని వారు పేర్కొన్నారు ముఖ్యంగా ఎన్నికల హామీలు భాగంగా ఆరు గ్యారెంటీలలో నాలుగో గ్యారంటీ అయినా ఇందిరా మీ ఇల్లు నీ ప్రారంభిస్తారు లోక్సభ ఎన్నికల అనంతరం మరో రెండు పథకాలను ప్రారంభించి ప్రజల ఆశీర్వాదాన్ని ఆస్వాదిస్తారని వారు పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల మనలను పొందేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో లాగానే లోక్సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి దీవించగలరని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు డిసిసి బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య కాటబోయిన నాగేశ్వరావు నవీను తదితరులు పాల్గొన్నారు

## శివాలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు



**ఆళ్లపల్లి మార్చి 9 నినాదం న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలు హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణతో మారుమోగిపోయాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు ఏకువ జామున నిద్ర లేచి తమ ఇళ్ళను శుభ్రపరచుకొని నూతన వస్త్రాలనుద్ధరించారు తమ తమ ఇండ్లను మామిడి వేప తోరణాలతో అలంకరించారు తమ తమ ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని ఉపవాసం ఒక్క పొద్దు ఉండి సమీపంలో ఉన్న శివాలయాల్లోకి వెళ్లి శివపార్వతులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో శివాలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలు



**ఇల్లందు,మార్చి9(నినాదం న్యూస్):** నెహ్రూ యువ కేంద్రం ఖమ్మం,యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ-పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ-డిఆర్డిఏ (సెర్ప్) ఆదేశాల మేరకు నారీ శక్తి ఫిట్నెస్ ర్యాలీ,ఉమెన్ ఫిట్-ఇండియా హిట్ అనే శనివారం 21 ఫీట్ లో నిర్వహించినట్లు ఏపీఎం దుర్గారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆటలు పోటీల నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎంపీటీసీలు పూణెం సురేందర్ కృష్ణ, కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్ స్రవంతిలు పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తిలక్ నగర్,విజయలక్ష్మి నగర్,సిఎస్పి బస్తి గ్రామపంచాయతీల సంబంధించిన గ్రామ సంఘాల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.21 పల్లె క్రీడా మైదానం నందు 500 మీటర్స్ రన్నింగ్ పోటీలను నిర్వహించారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హాల్ లో మహిళా స్వయం సంఘాల సభ్యులను ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ.. భారత దేశం, తెలంగాణ రాష్ట్రంలో మహిళలకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలనకు ప్రవేశపెట్టటం వలన మహిళలు పెద్ద ఎత్తున అర్హత కలిగిన వారు ఉపయోగించుకుంటున్నారన్నారు.విద్య,వైద్యం,శాస్త్ర సాంకేతిక, సామాజిక రాజకీయ,వైజ్ఞానిక,సేవ రంగాలలో అన్నింటా పురుషులతో దీటుగా పోటీపడి ఎదుగుతున్నారని వారి యొక్క సేవలు కుటుంబంలోగాని సమాజంలోగాని దేశంలో గాని చాలా ఉన్నతంగా ఉంటున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారు బానోతు విజయ,చొప్పరి ప్రమీల,బోళ్ల నవ్య శ్రీ,బానోతు మంగ, సదా అరుణ, కొంపెల్లి హరితలకు అతిథుల చేతుల మీదుగా టీ షర్ట్,క్యాప్,మగ్గు, శాలువా బొకేతో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న 25 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు నెహ్రూ యువ కేంద్రం ఖమ్మం వారి ద్వారా సర్టిఫికెట్స్ త్వరలో పంపిణీ చేశారు.ఇది ఇలా ఉండగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కూడా మహిళలు పాటల పోటీలు,మ్యూజికల్ చైర్,డాన్స్ పోటీలు తదితర ఇండోర్ గేమ్స్ ఆడి పెద్దఎత్తున సెలబ్రేషన్ చేసుకోవడం జరిగింది.తిలక్ నగర్ గ్రామపంచాయతీ ఎంపీటీసీ పాయం కృష్ణ చైతన్య,విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ ఎంపీటీసీ పూనమ్ సురేందర్,తిలక్ నగర్ గ్రామపంచాయతీ మాజి సర్పంచ్ ధనసరి స్రవంతి,కమ్యూనిటీ కోఆర్డినేటర్ మంచల స్వర్ణలత,మండల మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, కార్యదర్శి సౌజన్య,కోశాధికారి సద్గుణ,గ్రామ సంఘ సహాయకులు నవ్య,ప్రమీల,వెంకటలక్ష్మి,సుల్తానా,బేబీ,రాణి,ఝాన్సీ గ్రామసంఘం అధ్యక్షురాలు రమణ,రథసారథి గ్రామ సంఘం అధ్యక్షురాలు అరుణ,సాయి బాబా గ్రామ సంఘం అధ్యక్షురాలు జయ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**పరకాల మార్చి 9 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు ఎల్లవేళలా సహకారాలు అందిస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు మార్క రామన్న గౌడ్ .గౌరవ అధ్యక్షులు బుర్ర రాజమౌళి గౌడ్ .ఉపాధ్యక్షులు పోశాల రమేష్ గౌడ్ .కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్. సోషల్ మీడియా పులి రాజు గౌడ్. సీనియర్ నాయకులు బుజ్జన్న గౌడ్. మొగిలి గౌడ్. కేదారి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు





**ఖమ్మం మార్చి 8, ( నినాదం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి శనివారం తెల్లవారు జాము వరకు భక్తిప్రపత్తులతో పలు ఆలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు మొదట ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంలో కొలువైన శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర విజయశంకర బాల కనకదుర్గాదేవి శివపంచాయతన క్షేత్రాన్ని,ఆ తర్వాత ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలోని నీలాద్రి స్వయంభు శివలింగం శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అటుతర్వాత ఖమ్మం నగరంలోని కొల్వొద్దున ఉన్న గుంటు మల్లేశ్వరస్వామి,రూరల్ మండలం తీర్థాల, కూసుమంచి ఆలయా లను సందర్శించి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భాలలో రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులను వేద పండితులు శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు.

## మణుగూరు సింగరేణి కాలనీ సందర్శించిన డైరెక్టర్ సత్యనారాయణ





**మణుగూరు, మార్చి 9( నినాదం న్యూస్):** మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థను ఓపెన్ కాస్ట్ గనులను ఆ సంస్థ డైరెక్టర్ డి సత్యనారాయణ స్థానిక జనరల్ మేనేజర్ దుర్గం రామచంద్రరావు స్థానిక అధికారులతో కలిసి శనివారం సందర్శించారు ముందుగా పీకే ఓసి పీకే ఓసి 2 పీకే ఓ సి ఫోర్ మరియు ఉపరితల గనులను గని ఈ పాయింట్ వద్ద సందర్శించడం జరిగింది. ఈపర్యటంలో భాగంగా పీకే వన్ ఓసి టు మరియు పీకే ఓ సి ఫోర్ ఓ సి ఫోర్ యు పాయింట్ ద్వారా సందర్శించి బొగ్గు మరియు ఓబీ ద్వారా వెలికితీత 15 క్యూబిక్ మీటర్లు షోవిల్ సేవెల్ డంపర్ యంత్రాలను పనితీరును పరిశీలించారు భారీ యంత్రాలతో పని గంటలను పూర్తిస్థాయిలో వినియోగించి డిపార్ట్మెంట్ ద్వారా ఓబి వెలుగుతీతను 100% శాతం ఉత్పత్తి సాధించాలని సూచనలు చేశారు బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే యంత్రాలను ముందస్తు మరమత్తులు చేయడం ద్వారా యంత్రాలు పూర్తిస్థాయిలో వినియోగించుకునే వారి అని సూచనలు చేశారు అనంతరం మణుగూరు ఉపరితల గనిని ఈ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు మణుగూరు ఓసి నందు పని పని స్థలాల్లో దుమ్మి దూళి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఆయన పరిశీలించారు ఎస్ఓటి డైరెక్టర్ కెవి రావు ఎస్ఓటిజిఎం వీసం కృష్ణయ్య జిఎంఓసిసి సత్యనారాయణ పీకే ఓసి లక్ష్మీపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మా కొడుకుని మాకు చూపిస్తే చాలు

- మిస్టరీగా మారినా మిస్సింగ్ కేసు
- కొడుకు రాక కోసం తల్లిదండ్రులు ఎదురుచూపులు
- విలేకరుల ముందు వాపోయిన తల్లిదండ్రులు రాందాస్ కమిలి




**కారేపల్లి, మార్చి 9 (నినాదం న్యూస్):** మా కొడుకుని మాకు చూపిస్తే చాలు అంటూ కన్నపేగు తల్లిదండ్రులు కన్నీటి పర్వతమైన సంఘటన శనివారం కారేపల్లిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జరిగింది. వెంకట్యా తండాకు చెందిన వాంకుడోత్ శ్రీను (24) కు మహబూబాబాద్ పక్కన ఉన్న ఉత్తరం తండాకు చెందిన మాలోతు అఖిల యువతీతో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. సంవత్సరంకాలం పాటు సాగిన కాపురం ఒక్కసారిగా దిగాలు చెందింది. గత ఏడాది జూన్లో హైదరాబాద్ పనికి వెళుతున్నానని చెప్పిన యువకుడు తిరిగి రాకపోవడంతో అప్పటి నుండి ఇప్పటివరకు తిరగని చోటు లేదు, అంటూ తల్లితండ్రులు వాంకుడోత్ రాందాస్, కమలి తమ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ ఏడాది జనవరిలో కారేపల్లి పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రుల ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు అయింది.

### భయంతో వనికి పోతున్నాం..

ఒకవైపు తమ కుమారుడు కనిపించడం లేదని ఆవేదన చెందుతున్న మరోవైపు మహబూబాబాద్ పోలీసులు మా కొడుకును మేమే తేవాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. తమ కుమారుడు మహబూబాబాద్ నుండి తమ కోడలు, బాబాయి పనికి వెళ్తున్నానని రైల్వే స్టేషన్లో తమ కుమారుడిని రైలు ఎక్కించాడు మా కోడలు చెరవాణిలో మమ్మల్ని తెలిపిన, అక్కడ పోలీసులు మాత్రం మీ కుమారుడిని ఎక్కడ ఉన్నా తమ వద్దకు తీసుకురావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తమ కుమారుడు తమకు అప్పగించి పోలీసులు అధికారులు న్యాయం చేయాలని కోరారు.

### మిస్టరీగా మారిన మిస్సింగ్ కేసు

గత తొమ్మిది నెలలుగా తమ కొడుకు కనిపించకపోవడంతో కన్నీరు మున్నీరుగా రోధిస్తున్నామని వెతకాని ప్రాంతం అంటూ లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయమై జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదైన ఇప్పటివరకు జాడలేదని వెంకటయ్య తండాకు చెందిన రాందాస్ కమ్లి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కారేపల్లి లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. తమకు నలుగురు కొడుకులు ఒక అమ్మాయి సంతానం కలదు అన్నారు. తమ చిన్న కుమారుడైన వాంకుడోత్ శ్రీను (24 సంవత్సరాలు) కు మహబూబాబాద్ పట్టణ సమీపంలోని ఉత్తర తండాకు చెందిన మాలోత్ అఖిలతో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందన్నారు. వారు కొంతకాలం సొంత గ్రామమైన వెంకటయ్య తాండ గ్రామంలో నివసించారన్నారు. భార్యాభర్తలు ఇరువురు డిగ్రీ పూర్తి కావడంతో ఉపాధి అవకాశాల కోసం గత సంవత్సరం ఉత్తర తండా గ్రామానికి వెళ్లినట్లు తెలిపారు. అయితే జూన్ 20, 2023వ తేదీన మా గ్రామం నుండి బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు. కాగా జూన్ 23 వ తేదీన ఉద్యోగం కోసమని హైదరాబాద్ బయలుదేరి వెళ్లినట్టు మా కోడలు మాకు తెలిపింది. అప్పటినుంచి మా కొడుకు జాడ కనబడకపోవడంతో పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
ఎంతకు మా కొడుకు శ్రీను జాడ తెలియకపోవడంతో కారేపల్లి పోలీసులను సంప్రదించి తాము పోలీస్ స్టేషన్లో జనవరి 27, 2024వ తేదీన కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. కారేపల్లి పోలీసు లు జీరో ఎఫ్ ఐ ఆర్ కేసు నమోదు చేసి కేసును మహబూబాబాద్ సూపర్నెంట్ కు కేసును బదిలీ చేసినట్లు తెలిపారు. ఇటీవల మహబూబాబాద్ పోలీసులు తమను పిలిచి మీ కుమారుని మార్చి 31వ తేదీ లోపు తీసుకురావాలని మౌఖికంగా ఆదేశించడం ఇదెక్కడి న్యాయమని వాపోయారు. ఈ ఘటనకు సంబంధించి మా కోడలు అఖిల కుటుంబ సభ్యులైన మాలోతు రంగి వారి బంధువుల పైనే అనుమానం ఉందని ఈ విషయమై పోలీస్ అధికారులు విచారణ నిర్వహించి తమకు న్యాయం చేయాలని కోరారు..

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజుకు టీయూ డబ్ల్యూయుజే అభినందనలు



**ఖమ్మం మార్చి09( నినాదం న్యూస్):** రెండవసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయిన వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి)ను టీయూ డబ్ల్యూయుజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో శనివారం వద్దిరాజు స్వగృహం లో యూనియన్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సత్కరించడం జరిగింది. జర్నలిస్టులు వద్దిరాజు రవిచంద్ర తో మాట్లాడారు.భవిష్యత్లో ప్రజాకాంక్ష మేరకు రాజకీయ పరంగా మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీను,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్.జానీపాషా,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,మీడియా ఇంచార్జ్ పెరబోయిన తిరుపతి రావు,జిల్లా నాయకులు ముత్యాల కోటేశ్వరరావు,మందుల ఉపేందర్,జీవన్ రెడ్డి,వెంకట కృష్ణ,మురళి, కట్టెకోల నాగార్జున, కంకిపాటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని ప్రత్యేక పూజలు



**ఖమ్మం, మార్చి9( నినాదం న్యూస్):** ఖమ్మం నగరం ట్రంకు రోడ్డు లోని శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం లో స్వామివారిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ అయినా మల్లు నందిని దర్శిదర్శించుకుని, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ A బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ మ డిశెట్టి మదన్మోహన్ పుచ్చకాయల వీరభద్రం శ్రీనివాస్ రెడ్డి. శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య దొబ్బల సౌజన్య బుల్లెట్ బాబు వడ్డే నారాయణ దేవేందర్ బాణాల లక్ష్మణ్ ఎస్కే రజ్జి గెల్లా కృష్ణవేణి టెంపుల్ ఈవో కోటేశ్వరరావు ఆలయ అర్చకులు మరియు భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా యువ నేత అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుక

ఆత్మీయులు హాజరై అభిషేక్ రెడ్డికి శుభాకాంక్షలు.



**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కుమారుడు యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు స్నేహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 నాయకులు,స్థానిక డివిజన్ వాసులు,యువకులు అభిషేక్ రెడ్డి ని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటేష్, బట్ట మురళి,గాలి శ్రీనివాస్,గోల్కొండ శ్రీను,మల్లేష్ యాదవ్,చంద్రమౌళి,రమేష్,రమణ,చిన్న,ఆషి ప్రేమ్ కుమార్, ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**పలువురు పార్టీ నేతలు యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు.**

మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కుమారుడు యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ జెనరల్ సెక్రెటరీ నాగరాజ్ యాదవ్,ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఆషీ మల్లేష్,10వ డివిజన్ అధ్యక్షుడు బైండ్ల నగేశ్,యువ నాయకులు గోపి,సాయి,స్థానిక యువకులు హాజరై చాలు వాళ్ళ కప్పి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపరు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,యువ నాయకులు,ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్యా యత్నం

**ఆళ్లపల్లి మార్చి 9 నినాదం న్యూస్)** క్రిమి సంహారక మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించిన ఘటన ఆళ్ళపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. తునికిబండల గ్రామానికి చెందిన జోగ పవన్ అనే యువకుడు శుక్రవారం రాత్రి శివరాత్రి సందర్భంగా టేకులపల్లి మండల పరిధిలోని సిద్దారం గ్రామ సమీపంలోని శివాలయం దగ్గర జరిగే జాతరకు వెళ్లాడు. ఈ నేపథ్యంలో పవన్ క్రిమి సంహారక మందు తాగాడని తోటి మిత్రులు గుర్తించి, శనివారం వేకువజాము సుమారు 3 గంటలకు ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్య సిబ్బందికి సహకరించకపోవడంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయగా స్థానిక 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వాహనంలో కుటుంబ సభ్యులు, తోటి మిత్రులు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పవన్ కు వైద్యం అందిస్తున్నారని, ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని తోటి మిత్రులు చెప్పారు. ఆత్మహత్యా యత్నానికి కారణాలు తెలియాల్సి ఉంది.

# కామ్రేడ్ రవన్నకు విప్లవ జోహార్లు..



**కోదాడ, మార్చి 9 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 8వ, వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహ రావు లు పాల్గొని మాట్లాడుతూ .సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అజ్ఞాత దళ నేత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తన నిండు జీవితాన్ని పీడిత ప్రజల కోసం అంకితం చేశాడని అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నక్సల్ బరీ మార్గాన నడకనేర్చిన వ్యక్తి, దోపిడీ వర్గాన్ని కులదొయటకు ప్రతిఘటన పోరాట పంథా వెలుగులో పయనించిన పోరాటశక్తి అన్నారు. అణగారిన వర్గ ప్రజలకు అండగా దీర్ఘకాలిక సాయుధ పోరాట జెండాగా నిలిచాడని కొనియాడారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా నమ్ముకున్న మార్గాన తుది దాక కొనసాగిన ఆదర్శ కమ్యూనిస్టు అని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాసిస్టు విధానాలు ప్రమాదకరంగా తయారవుతున్న ప్రస్తుత తరుణంలో కామ్రేడ్ రవన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజలను చైతన్యపరిచి ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, కామల్ల అనంతరామయ్య, మద్దెల ప్రతాప్,కళ్యాణి, మైసయ్య, సైదులు, ఖాసిం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జంగయ్య మృతి బాధాకరం



**చింతపల్లి, మార్చి 9 (నినాదం న్యూస్)**
మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన మిడిదొడ్డి జంగయ్య మృతి బాధాకరమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. వింజమూరు గ్రామంలో శనివారం ఆయన సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య తో కలిసి జంగయ్య మృతదేహంపై ఎర్రజెండాను కప్పి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతుడి కుటుంబానికి సంతాపాన్ని తెలిపి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వింజమూరు గ్రామ కార్యదర్శి యాచారం శ్రీశైలం, కానూరు వీరయ్య, మిడిదొడ్డి వెంకటయ్య, సీత యాదయ్య, ఆరెకంటి పాపయ్య, కృష్ణయ్య, జంగయ్య, సత్తయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చింతపల్లికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాక



**చింతపల్లి, మార్చి 9 (నినాదం న్యూస్)**
నేడు మండల కేంద్రానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం తెలిపారు. మంత్రి తో పాటు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కూడా రానున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో ఉదయం 10.30గంటలకు రోడ్డు విస్తరణ తో పాటు సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేయనున్నారని ఆయన అన్నారు.ఉదయం 11.00 గంటలకు స్థానిక సాయిబాబా ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు. అనంతరం దేవరకొండ పట్టణంలో మధ్యాహ్నం 12.00 గంటలకు డిండి ఎక్స్ రోడ్డు నుంచి మైనంపల్లి బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరణ , సెంట్రల్ లైటింగ్ పనులకు శంఖుస్థాపన చేయనున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

## ప్రతిష్టల ఆహ్వాన పత్రికను మంత్రికి అందించిన ధర్మకర్తలు




**కోదాడ, మార్చి 9 (నినాదం న్యూస్)**
పట్టణంలోని ప్రధాన రహదారిపై గల కోదండ రామాలయాన్ని పున్నమించి ఈ నెల 20న విగ్రహాల ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్న నేపద్యంలో శుక్రవారం ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా నాగబండి రంగనాథులు పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. పునర్ నిర్మితమైన ఆలయానికి విచ్చేసిన మంత్రికి శుక్రవారం ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. ధర్మకర్తలు మంత్రిని శాలువాలు పూలమాలలతో సత్కరించారు. 16 నుండి 20 వరకు జరిగే ప్రతిష్ట మహోత్సవాలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట నిర్వహణ కమిటీ పైడిమర్రి వెంకటనారాయణ పైడిమరి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల ఎంపీపీ మల్లెల రాణి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు నాయకులు వంగవీటి రామారావు పాండురంగారావు, వెంపటి వెంకటేశ్వరరావు, గరినే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 80 వేల రూపాయలతో రోప్ లైట్ల ఏర్పాట్లు



**దోర్నకల్, మార్చి 9 (నినాదం న్యూస్)**
గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం మహబూబాద్ జిల్లా కురవి మండలం లింగ్యా తండా మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ అహర్నిశలు శ్రమిస్తున్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న మారుమూల గ్రామపంచాయతీని ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి కాలంలో ఎంతో అభివృద్ధి చేసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డును పొందానన్నారు. గ్రామ పంచాయతీ నిధుల నుండి 80 వేల రూపాయలతో రోప్ లైట్స్ ను ఏర్పాటు చేశానని, సర్పంచ్ పదవి కాలం అయిపోయి రెండు నెలలు గడుస్తున్న గ్రామ పంచాయతీని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో గ్రామ ప్రజల సలహా సూచనలు తీసుకుంటూ జిపి అభివృద్ధి కోసం దృఢ సంకల్పంతో పనిచేస్తున్నానన్నారు. జిల్లాలోనే ఏ గ్రామ పంచాయతీలో లేని విధంగా మారుమూల గ్రామపంచాయతీకి ఇంటర్నెట్ సౌకర్యం,అంతర్గత సిసి రోడ్లు, ప్రజల సౌకర్యార్థం కరెంట్ ను ఏర్పాటు చేశానన్నారు.పదవి ఉన్నా లేకున్నా గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూనే ఉంటానన్నారు.లింగ్యా తండా ప్రజల ఆశీర్వాదం ఉన్నంతవరకు జిపి కి సమస్య వస్తే ధైర్యంగా ఎదుర్కొని పనిచేస్తానన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు.

## ఫిట్ ఇండియా రాష్ట్ర స్థాయి క్విజ్‌కు ఎంపికైన తేజ విద్యాలయ



**కోదాడ టౌన్, మార్చి 9 (నినాదం న్యూస్)**
కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వ శాఖ మరియు భారత క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 2021సంవత్సరం నుంచి పిట్ ఇండియ క్విజ్ పేరున క్విజ్ నిర్వహిస్తున్నారు. పాఠశాల స్థాయిలో ఆటలు, వ్యాయామం మరియు ఆరోగ్యం మీద అవగాహన కల్పించేందుకు ఫిట్ ఇండియా క్రీడా క్విజ్‌ను నిర్వహించిన ఈ క్విజ్ లో శనివారం ఫలితాలు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం నుండి 8 పాఠశాలల జట్లు రాష్ట్ర స్థాయి సెమీ ఫైనల్స్ కు ఎంపికయ్యారు. తేజ విద్యాలయ, కోదాడ విద్యార్థులు పల్లా హృతిక్ కు2వ ర్యాంకు మరియు నవీన్ కుమార్ కు 4వ ర్యాంకు సాధించారూ..ఏప్రిల్ నందు తదుపరి రాష్ట్ర స్థాయి , దేశీయ స్థాయి పోటీలు జరుగుతాయి.ఈ క్విజ్ లో విజేతలుగా నిలిచిన వారికి 3.5 కోట్ల బహుమతిని అందించటం జరుగుతుంది. 2021 లో మొదటి సారిగా నిర్వహించిన ఫిట్ ఇండియా క్విజ్ లో తేజ విద్యాలయ పాఠశాల విద్యార్థులు రాణించారని, ఈ సారి కూడా గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషమని ప్రిన్సిపల్ రమా సోమిరెడ్డి పేర్కొన్నారు.

## మహిళా సాధికారత కోసం పోరాటం కొనసాగించాలి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**
మహిళా సాధికారత కోసం పోరాటం కొన సాగించాలనిభారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ కళావతమ్మ, 2వ ఏఎన్ఎంల జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మహిళలకు పిలుపునిచ్చారు. వనపర్తి కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యు) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇటీవల విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో స్టాఫ్ నర్స్ గా ఎంపికైన చిట్టెమ్మను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సమాజంలో పురుషునితో సమాన గౌరవం మహిళలకు దక్కటం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు. పురుషులతో సమానంగా రాణిస్తున్న వివక్ష, దాడులు, అణచివేత జరుగుతోందన్నారు. మహిళలు బాలికలపై అత్యాచారాలు తగ్గటం లేదని, ప్రేమోన్మాదుల కత్తిపోట్లకు యువతుల బలి ఆగటం లేదన్నారు.కుటుంబంలో పిల్లల పెంపకంలో లోపమే ప్రధాన కారణమన్నారు. బిడ్డలను చక్కగా పెంచితే కొంతవరకైనా అకృత్యాలు తగ్గుతాయన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే కఠిన చట్టాలు వస్తాయన్నారు. ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ పలువురు మాట్లాడారు. కృష్ణవేణి,అనసూయ, జయశ్రీ, సువర్ణ, అరుణ, అమృత, సుమిత్ర, చిట్టెమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మద్యం బెల్ట్ షాపులను తొలగించాలని తీర్మానం**

పేద మహిళల కుటుంబాలను చిద్రం చేస్తున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తీర్మానం చేశారు. విచ్చలవిడిగా బెల్టు షాపుల ఏర్పాటు వల్ల కుటుంబ పెద్దలు తాగుడుకు బానిసై అనారోగ్యంతో మరణిస్తున్నారని, ఫలితంగా భార్యల తాళిబొట్లు తెగుతున్నాయని పేర్కొన్నారు. పెద్ద దిక్కును కోల్పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బెల్టు షాపులను తొలగిస్తామని ప్రకటించారని ఇంకా అమలు చేయలేదని, వెంటనే చర్యలు చేపట్టాలని తీర్మానంలో డిమాండ్ చేశారు.జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ తీర్మానం ప్రవేశపెట్టగా అందరూ చప్పట్లతో ఆమోదం తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన చేస్తామని ప్రకటించారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**చౌటుప్పల్, మార్చి 9 (నినాదం న్యూస్)**
మహాశివరాత్రి వేడుకలు స్థానిక గాంధీ పార్కులో 50వ వార్షిక వేడుకల్లో భాగంగా శ్రీ అన్నపూర్ణ కాశి విశ్వేశ్వర స్వామి వారి కల్యాణం ఘనంగ ఉత్సవ నిర్వాహకులు వుప్పల కృష్ణ-కుసుమ,అశోక్ కుమార్-పద్మ దంపతులు నిర్వహించారు సాయంత్రం శోభా యాత్ర నిర్వహించి అనంతరం ఎదురుకోళ్ల కార్యక్రమం నిర్వహించి అటు తర్వాత కళ్యాణం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పుర చైర్మన్ వెన్ రెడ్డి రాజు దంపతులు, వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలం దంపతులు, దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి దంపతులు, సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ దంపతులు, గుర్రం వెంకటేష్ దంపతులు, శ్రీమతిపోలోజు శ్రీలత శ్రీనివాస్,తూర్పాటిశంకర్, పట్టణ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు,తాడూరి పరమేష్,కామిశెట్టి శైలజ భాస్కర్,పుర ప్రముఖులు మంచికంటి భాస్కర్,మునుకుంట్ల సత్యనారాయణ,గుజ్జుల సురేందర్ రెడ్డి, దాచేపల్లి ప్రకాష్,నల్ల పర్వతాలుతదితరులు, భక్తులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను కలిసిన బందెల



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గంలోని హనుమకొండలో తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువ తో కప్పి ఘనంగా సన్మానించిన టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ కు చెందిన బందెల రాజభద్రయ్య.

## సోమిడి సోమేశ్వరస్వామి దేవాలయానికి కార్పొరేటర్ జక్కుల సొంత నిధులతో అభివృద్ధి



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో కాజీపేట పట్టణం 62వ డివిజన్ సోమిడిలో శ్రీసోమేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు, స్థానికులకు ఇచ్చిన మాటప్రకారం దేవాలయం చుట్టూ కాంపౌండ్ లోపల స్థానిక కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్ సొంత నిధులతో నూతనంగా మార్బుల్ స్టోన్ (బండ) అభివృద్ధికి శంకుస్థాపన చేసిన జక్కుల దంపతులు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణశర్మ, వేణుశర్మ, మాజీ కౌన్సిలర్ చుంచు చంద్రయ్య, సుంచు రాములు, చుంచు శ్రీహరి, మాచర్ల జయాకర్, నీలక్క, సుంచు సుధాకర్, సుంచు అశోక్, రాజు, బైరబోయిన రమేష్, రావుల గురుమూర్తి, సుంచు రామ్మూర్తి, సాయి, స్థానికులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమోరిని సందర్శించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం లోని హన్మకొండ నయీం నగర్‌లో ఉన్న పెద్ద మోరిని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి నాలా పనులను పరిశీలించి, నాలా విస్తీర్ణం, సైడ్ వాల్స్, పెద్ద మోరి బ్రిడ్జ్ విస్తీర్ణం, పైపు లైన్ ఏర్పాటు వీలు అయినంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను హెచ్చరించారు.ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో నయీమ్ నగర్ ప్రాంత ప్రజలు వరదలతో ముంపుకు గురై ఎన్నో బాధలు, అవస్థలు, ఆస్తి నష్టాలు, ప్రాణ నష్టాలు, ఎదుర్కొంటున్నారని, మరోసారి వర్షాకాలంలో ఎలాంటి నీటి ఇబ్బందులు ఉండకూడదు అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈలు, ఏఈలు పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, నల్ల సత్యనారాయణ, పల్లె రాహుల్ రెడ్డి, మొహమ్మద్ ముస్తాక్ నేహళ్, కొండుక ప్రదీప్ కుమార్, తడక సుమన్, బాలు నాయక్, నిఖిల్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి డిసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు దంపతులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**
వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గాంధీ భవన్‌లో కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాకులుతగులుతున్నాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు మార్నేని రవీందర్ రావు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. ఆయన చేరికతో వరంగల్ జిల్లాలో మరింత బలం పెరిగిందని వేం నరేంద్ రెడ్డి అన్నారు.

# పట్టుదలతో చదివి ఆదర్శంగా నిలవాలి

**నూతనకల్, మార్చి 9 (నినాదం న్యూస్)**
పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించిందేమీ లేదని మండల పరిధిలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నాగార్జున పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశాన్ని ఆనందోత్సహాల నడుమ ఘనంగా నిర్వహించారు. పాఠశాల యజమాన్యం విజయలక్ష్మి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు నిర్దేశిత ప్రణాళికను అనుసరించాలని అన్నారు. విద్యార్థి భవితకు దిశ నిర్దేశం చేస్తాయని విద్యార్థి సమగ్ర అభివృద్ధి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమని ఇష్టపడి చదివి పాఠశాలకు ఉపాధ్యాయుల కు తల్లిదండ్రులకు మరియు గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకోరావాలన్నారుశ అనంతరం విద్యార్థిని,విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్య ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నారు ఈనాటి కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు యాదిగిరి, రమేష్, మతిన్ ,రాజేశ్వరి, రామన్న ,శ్రీలత, రాజేశ్వరి, యశ్వంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పోషణ పక్షం-2024 పకడ్బందిగా అమలు చేయాలి

- సీడీపీఓ మమత




**మిర్యాలగూడ, మార్చి 9 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్షం -2024 కార్యక్రమాలను మార్చి 9 నుండి 23 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విధిగా నిర్వహించాలని సీడీపీఓ ఆర్.మమత సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. పోషణ పక్షం -2024లో నిర్వహించవలసిన వివిధ రకాల కార్యక్రమాలను 3 ప్రతిపాదిత థీమ్ లుగా నిర్వహించాలన్నారు. పోషన్ భీ,పడాయి భీ (పిబిపిబి) గిరిజన, సాంప్రదాయ, ప్రాంతీయ స్థానిక ఆహార పద్ధతులు, పోషకాహారంపై అవగాహన కల్పించడం, గర్భిణీల ఆరోగ్యం, శిశు, చిన్న పిల్లల ఆహార ఐవైసిఎఫ్ ఆచరణలు. థీమ్లను అనుసరించి వివిధ రకాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, భాగస్వామ్య ప్రభుత్వ శాఖలతో వివిధ కార్యక్రమాల నిర్వహణను సమన్వయం చేసుకోవాలని, పోషకాహార సూచికలను మెరుగుపరచడం కోసం ప్రాజెక్ట్ పరిధిలో పోషకాహార కేంద్రీకృత అవగాహనను తీసుకువచ్చి జనచైతన్యం కలిగించాలని ఎప్పటిలాగే పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రామారావు మహారాజ్ జీవితాంతం సనాతన ధర్మానికి కృషి

- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్
- సద్గురు రామారావు మహారాజ్ 100 విగ్రహాలు పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**
రామారావు మహారాజ్ జీవితాంతం సమాజ సేవతోపాటు సనాతన ధర్మ సేవ చేసుకున్నారని, 12 ఏళ్లపాటు మౌనవ్రతం పాటించి దైవానుగ్రహం, దైవ శక్తిని పొందారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నగర శివారులోని బోర్గాం(పి)లోగల మోటాటిరెడ్డి కళ్యాణమండపంలో అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాకు 100 రామారావు మహారాజ్ విగ్రహాలను ఎంపీ పంపిణీ చేశారు. ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.బిలోజి నాయక్ ఆధ్వర్యంలో బోగ్ బండార్ నిర్వహించారు. ఈసందర్భంగా అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూదేశంలో ప్రతి తండాకు తిరిగి గిరిజనులకు ఆయన చేసిన సేవ మాటల్లో వర్ణించలేనిదని తెలిపారు. లంబాడీలు అనేకమంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, డాక్టర్లు, ఇంజనీర్లు, విద్యా, వ్యాపారాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. రామారావు మహారాజ్ విగ్రహాలు వితరణ చేయడం పూర్వజన్మ సుకృతమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి దేవుడు ఇచ్చిన అనుగ్రహమని రామారావు మహారాజ్ చెప్పినట్లు ఎంపీ గుర్తుచేసుకున్నారు. మహారాజ్‌ను ఎప్పుడు కలిసినా తండ్రిలా ఆశీర్వాదం ఇచ్చేవారని, సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని పార్లమెంట్‌లో మాట్లాడానన్నారు. రామారావు మహారాజ్ ఆశీర్వాదంతోనే ఎంపీనయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి పౌరాదేవి నుంచి శేఖర్ మహారాజ్, జితేందర్ మహారాజ్, కబీర్‌దాస్ మహారాజ్‌తోపాటు నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి , బంజారా నాయకులు బద్యా నాయక్, డాక్టర్ బిలోజి నాయక్, పూజారుల సంఘం అధ్యక్షుడు రమేష్ మహారాజ్, బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కిషన్ నాయక్, ఎంపీపీ గద్దె భూమన్న, పద్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, రాంసింగ్ నాయక్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- అన్ని ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**
వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక జి.జి.హెచ్ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణ పనులు చేపట్టనున్న సూపర్ స్పెషలిటీ, టీచింగ్ ఆసుపత్రి స్థల పరిశీలన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు, మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో వైద్యుల కొరత లేకుండా అలాగే మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. సర్వే నెం. 765 అండ్ 766 లో గల 5 ఎకరాల 8.5 గుంటల స్థలం లో రూ.190.50 కోట్లతో చేపట్టే సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి, టీచింగ్ ఆసుపత్రి పనులను సత్వరమే చేపట్టాలని డి.జే. పి.ఆర్. కన్స్ట్రక్షన్ అధిపతి శశిబూషన్ ను అలాగే సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పక్కనే ఉన్న పాత పాలిటెక్నిక్ కళాశాల వివరాలను ఆడిగి తెలుసుకొని తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కోటాచలం, వైద్యులు మురళీధర్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శారద, తాహాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విప్లవ యోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులు

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**
భారత విప్లవ పోరాట యోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 8వ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో విప్లవ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ ప్రజాతంత్ర విప్లవ స్వాప్నికుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం, ప్రజాపంతా నిర్మాణం కోసం 43 సంవత్సరాల సుదీర్ఘ జీవితాన్ని అజ్ఞాతంలో గడిపారన్నారు. కామ్రేడ్ రవన్న జీవితం కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలో ఒక ప్రక్క నిరుద్యోగం, పేదరికం, అసమానతలతోపాటు, సకల రంగాలలో సంక్షోభాలు ఎదురవుతున్నాయన్నారు. మరోప్రక్క మత ఉన్మాదం, మత విద్వేషం కట్టలు తెంచుకుని ప్రజల మీద స్వైర విహారం చేస్తున్నదన్నారు. ప్రగతి నిరోధక, సంకుచిత భావజాలం మనుషులను ఉన్మాదులుగా మార్చుతున్నదన్నారు. తిండి మీద, కట్టుబాట్ల మీద, స్వేచ్ఛా హక్కుల మీద, భావ ప్రకటనల మీద ఆంక్షలు, నిషేదాజ్ఞలను విధిస్తున్నదన్నారు. విద్య, సంస్కృతి, చరిత్ర, వివిధ పౌర ప్రజాస్వామిక సంస్థలనూ, వ్యవస్థలనూ మొత్తం కాషాయీకరించి జర్మనీ తరహా నాజీయిజంను దేశంలో తీసుకవచ్చే యత్నాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రధాన మీడియా, సోషల్ మీడియాల నుంచి న్యాయ వ్యవస్థ దాకా అన్ని వ్యవస్థలను మోడీ ప్రభుత్వం నియంత్రిస్తున్నదన్నారు. అదానీ, అంబానీ లాంటి కొద్దిమంది కార్పొరేట్ల, అమెరికా లాంటి సామ్రాజ్యవాదుల బడా పెట్టుబడి, ఫైనాన్స్ క్యాపిటల్తో మోడీ, షాల పాలన దేశంలో ఫాసిజానికి బాటలు పరిచిందన్నారు. దేశ భక్తియుత శక్తులతో, ప్రజాస్వామికవాదులతో ఫాసిస్టు వ్యతిరేక పోరాట కర్తవ్యాలను నిర్దేశించుకుని ఐక్య పోరాటాలు నిర్మిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు కే.యాదగిరి, డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, సహాయ కార్యదర్శి సీ.హెచ్ సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు రాజేశ్వర్, మోపాల్ మండల కార్యదర్శి డి.గంగమల్లు, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు లింగం, సాయిరెడ్డి, వివిధ ప్రజాసంఘాల నాయకులు భాస్కర స్వామి, లలిత, లింగం, గంగారాం, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన కేసీఆర్

- ఎమ్మెల్యే రేవూరి...



**పరకాల, మార్చి 9 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో కెసిఆర్ మోసపూరిత వాగ్దానాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో మోసపోయారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్లు కుటుంబ పాలన కొనసాగించి వేలకోట్లు వెనకేసుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రం అప్పుల ఊబిలో కూడుకు పోయిందని పుట్టే పిల్లవాడికి సైతం రెండు లక్షల అప్పు చేసిన దుర్మార్గుడు కేసీఆర్ అని అన్నారు. అదేవిధంగా పరకాల నియోజకవర్గంలో వివిధ సమస్యలను పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటానని పంటలకు నీటి ఎద్దడి ప్రాంతాలను పరిశీలించి సమస్య పరిష్కరిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తుందని పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజా పాలన కొనసాగించడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి. పరకాల మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. పట్టణ అధ్యక్షులు కోయ్యడ శ్రీను. నడి కూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ .కౌన్సిలర్ పంచగిరి జయమ్మ. ఆత్మకూరు ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మహిళలు లేనిదే సమాజ మనుగడ లేదు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ
- మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఈ నాగేశ్వర రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరదా చాటున ఉండి జీవితాన్ని గడిపే స్థాయి నుండి ప్రపంచాన్ని ఏలే స్థాయి వరకు మహిళలు ఎదిగారని అన్నారు. దేశ ప్రథమ పౌరురాలు, చంద్రయాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తదితరులు మహిళలే అని గుర్తు చేశారు. మహిళా శిశు, గిరిజన సంక్షేమం, పంచాయితీ రాజ్ మంత్రి సీతక్క ఒక ఉక్కు మహిళ అని వారు ఎందరికో అందర్శప్రాయం అని ఎమ్మెల్యే సీతక్కను కొనియాడారు. మహిళలు సమస్యలకు భయపడకూడదని ధైర్యంగా పోరాడాలని మహిళల సమస్యల పరిష్కారానికి సేవకుడిగా పని చేస్తానని అన్నారు. మహిళలు లేనిది సమాజ మనుగడే లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ రోజుల్లో ప్రతి రంగంలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా రాణిస్తున్నారని దానికి వారి క్రమశిక్షణ యే కారణమని అన్నారు. అవకాశాలు కల్పిస్తే మహిళలు ఎలాంటి కఠినమైన రంగంలోనైనా రాణిస్తారని అన్నారు. మహిళలు ఒక చేత్తో కుటుంబ బాధ్యతలు మోస్తూనే తాము ఎంచుకున్న రంగంలో మెండుగా రాణిస్తున్నారని అన్నారు. సమాజంలో అక్కడక్కడ మహిళలపై ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని సమాజ అభివృద్ధికి అది చేటని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉత్తమ మహిళా ఉద్యోగులకు, మహిళలకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి జ్ఞాపికను అందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకట రాణి, జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళికాధికారి కె. శామ్యూల్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీదేవి, జిల్లా ఉపాధి అధికారి శ్యామల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, డీఆర్డీఏ అదనపు పీడీ వసుమతి, మంజులా దేవి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, జిల్లా యువజన, క్రీడల అధికారి రఘు, భూపాలపల్లి, మహదేవపూర్ సీడీపీఓ లు అవంతి, రాధిక, మున్సిపల్ కౌన్సిలర్లు రేణుక, సరళ, రజిత, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, బాల రక్షా భవన్, సఖి, డీహెచ్ఈడబ్ల్యు, పోషన్ అభియాన్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్..

- కట్కూరి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు...



**పరకాల, మార్చి 9 (నినాదం న్యూస్)**
బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని చెప్పుకునే పరకాల మండలం నాగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీకి గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది .ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాప్పి సాధారంగా ఆహ్వానించారు. నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేయాలని పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తే ఉపేక్షించేది లేదు అని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ప్రజా పాలన పార్టీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గూడెం కృష్ణమూర్తి



**పరకాల, మార్చి 9 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చెందేలా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పార్టీ అని గూడెం కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం నడికుడ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చౌటుపర్తి గ్రామ మాజీ సర్పంచ్ మరియు పాలకవర్గం బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే రేవూరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అందరు కలిసికట్టుగా పనిచేసే పార్లమెంటు ఎన్నికలలో భారీ మెజార్టీ చూపించాలని ఎమ్మెల్యే రేవూరి అన్నారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మిర్యాలగూడ, మార్చి 9 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ నియోజకవర్గం మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో మంజూరయిన ఎంఎన్ఆర్ఇజిఎస్ రూ.10లక్షలతో నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను శనివారం సుబ్బారెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు తిప్పన రామిరెడ్డి, మంద సైదులు, తిప్పల రవీందరరెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, వంగాల కృష్ణారెడ్డి, ఇంద్రపల్లి గురువయ్య, రెడ్డప్పంగ రమేష్, తిప్పన శివయ్య, సతీష్, కూరాకుల నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది జనార్ధన్రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

## మానుకోట కమిటీ చైర్మన్ రేసులో గుగులోత్ హుస్సేన్ నాయక్



**డోర్నకల్, మార్చి 9 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టిన ఉమ్మడి కురవి మండలం ఉప్పరిగూడెం గ్రామపంచాయతీకి చెందిన గుగులోత్ హుస్సేన్ నాయక్ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ కొరకు అనేక పోరాటాలు చేసి ఉన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు,డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్,స్టేట్ ఫైనాన్స్ మెంబెర్ మాలోత్ నెహ్రూ నాయక్ ఆశీస్సులు మెండుగా ఉన్నాయి.డోర్నకల్ ఎమ్మెల్యే గెలుపు కోసం అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు సహాయ సహకారాలు అందించారు. యువతను రాజకీయంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందనే ధీమను హుస్సేన్ నాయక్ వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ కుటుంబంలో పుట్టిన కావున మానుకోట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అవకాశం వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# పార్టీ ముసుగులో మోసపూరిత రాజకీయాలు చేస్తే సహించను

**పరకాల, మార్చి 9 (నినాదం న్యూస్)**
పరకాల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ముసుగు వేసుకొని నీచపు రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదు అని పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ పరిధిలోని బిజెపి. బిఆర్ఎస్. ముఖ్య నాయకులు పార్టీలకు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరేందుకు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పార్టీ వారికి కాంగ్రెస్ పార్టీ కండువగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజా పాలన పార్టీ అని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మేము కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాము ఇప్పుడే మాకు న్యాయం జరగాలంటే జరగదు అని అన్నారు. గ్రామాలలో పాలించే పాలకులకు విఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలు అంతా ఇంత కాదు అని లక్షల కోట్ల నిధులు వారికి రావాల్సి ఉన్నాయని వారు అన్నారు పార్టీలో చేరిన వారందరికీ న్యాయం జరిగేందుకు నేను కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ముసుగులో నీచ రాజకీయాలు చేస్తే ప్రజలను మోసం చేస్తే సహించేది లేదు ఉపేక్షించేది లేదు అని మొదలే మీకు చెప్పడం జరుగుచున్నది అని అన్నారు. అభ్యంతరాలు ఉన్నవారు పార్టీలో చేరనవసరం లేదు అని తెలిపారు. సుమారు పరకాల నియోజకవర్గంలో 400 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి. మరియు నడికుడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను. మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ. కౌన్సిలర్ జయమ్మ .కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రజకుల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి పొన్నంకు వినతిపత్రం
- రాష్ట్ర రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పూసాల సంపత్



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
రజకుల సమస్యలను పరిష్కరించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు.శనివారం రోజున కరీంనగర్ లోని బిసి సంక్షేమ శాఖ మంత్రి,నివాసంలో తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు కలిశారు. రాష్ట్రంలో రజకుల సంక్షేమ అభివృద్ధికి సమస్యలను పరిష్కరించాలని ఆశిస్తూ విన్నవించారు. రజకుల సంక్షేమ అభివృద్ధి కోసం 1982లో ఏర్పడిన సహకార సంఘాల సమాఖ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించలేదు కనీసం పాలకవర్గాన్ని కూడా నియమించకుండా బడ్జెట్ కేటాయింపు ప్రకటనలకే తప్ప ఆచరణలో అమలుకు నోచుకోలేదు రాష్ట్రంలో అక్కడక్కడ మాడ్రన్ దోబిగాట్లు నిర్మాణాలు జరిగిన కొన్ని జిల్లాల్లో నిర్మాణాలు జరగలేదు అప్పటి మన కాంగ్రెస్ ప్రభుత్వం రజక వృత్తిదారులైన మహిళలకు బీసీ కార్పొరేషన్ ద్వారా 15 మందితో రిజిస్ట్రేషన్ చేసుకుంటే లక్ష రూపాయలు సబ్సిడీ లక్ష రూపాయలు బ్యాంకు ద్వారా రుణాలు పొందారు మన కరీంనగర్ లోనే 8 సంఘాలు లబ్ధి పొందినాయి మన ప్రభుత్వం రాగానే తమరు రజక ఇస్త్రీదారులకు గత ప్రభుత్వం 79 బై 85 కోట్లు ఉచిత 2005 యూనిట్లు విద్యుత్తును అప్పటి ప్రభుత్వం బకాయిలు ఉంటే రజకులను అధికారులను వేధించేవారు మన ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే తమరు 79/85 కోట్లను బీసీ కార్పొరేషన్ విడుదల అమన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్పై ప్రతిష్టించాలని ప్రకటించడం అర్షనీయమని రజకులను ఎస్సి జాబితాలో చేర్చడానికి మన ప్రభుత్వం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని 102 జీవోను అమలు చేస్తూ ప్రభుత్వ సంస్థల్లో రజక వృత్తి పోస్టులను రజకులతో మాత్రమే భర్తీ చేసి గ్రైడ్లైన్ చేసి టెండర్ వేయాలని రజకుల్లో 50 సంవత్సరాలు నిండిన వృద్ధులకు 3000 పెన్షన్ ఇవ్వాలని కులం పేరుతో దూషిస్తున్న దుర్మార్గ వ్యక్తులపై ప్రత్యేక రక్షణ చట్టం చేసి జీవోను విడుదల చేయాలి రజక వృత్తిని కార్మిక చట్టపరిధిలోకి తీసుకురావాలి ప్రతి గ్రామంలో వృత్తి చేస్తున్న చెరువులలో చేపలు పెంచుకునే హక్కు అయినా జీవో 343ను తెలంగాణలో అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి రజక కార్పొరేషన్కు 1000 కోట్ల బడ్జెట్ కేటాయించి రాష్ట్రంలో రజక వృత్తిదారులను ఆదుకోవాలని పాలకవర్గాలని నియామకం చేయాలి, కాసు బ్రహ్మానంద రెడ్డి పార్కు కు అయిలమ్మ పేరు నామకరణం చేయాలి జనగామ జిల్లా పేరును ఐలమ్మ జిల్లాగా మార్చాలి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలన్నారు మంత్రివర్యులు కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి వనపర్తి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాల తిరుపతి, అధికార ప్రతినిధి కాల్వ మల్లేశం, రాపాల శంకర్ తదితరులు ఉన్నారు.

## 47వ డివిజన్లో ఆధార్ కేంద్రం ఏర్పాటు



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
స్థానిక పాతబజార్ లోని 47వ డివిజన్ లోని రిషి కాన్వెంట్ హై స్కూల్ లో నూతనంగా ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడమైనది. ఈ ఆధార్ కేంద్రంను నూతన ఆధార్ కార్డులు, ఆధార్ అప్డేషన్లు మరియు కరెక్షన్ల కొరకు ఏర్పాటు, చేయడమైనది. ఇట్టి ఆధార్ కేంద్రంను 47 వ డివిజన్ ప్రజల సౌకర్యార్థం కొరకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహమాన్ రిషి విద్యా సంస్థల చైర్మన్ కామారపు చెన్నప్ప ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో బండ శ్రీనివాస్ , షానవాజ్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
నగర ప్రజల దాహార్తిని తీర్చాలని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, టిపిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బృందం నేడు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.నగరంలో నగరపాలక సంస్థ పరిధిలో నీటి సరఫరా చేస్తుండగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగం పెరగడం, ఈసారి మానేరు జలాశయంలో నీటిమట్టం తగ్గుతుండడంతో దీని ప్రభావం నీటి పంపిణీ పై పడిందని రోజులుగా వేళా పాల లేకుండా నల్లనీరు వస్తుండడం, ప్రెషర్ రాకపోవడంతో కొన్ని ప్రాంతాలలో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, నగరంలో కొన్ని డివిజన్లో నీటి ఎద్దడి మొదలైందని, విలీన కాలనీలో ఈ పరిస్థితి ఇంకా తీవ్రంగా ఉందని పలు ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా నీటి సరఫరాతో కొన్ని చోట్ల ఒక వీధిలో ఒక సమయానికి, మరోవైపు రోజు విడిచి రోజు నీటి సరఫరావడం ఏమిటని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు, రానున్నది వేసవికాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని నగర ప్రజల దాహార్తి తీర్చడానికి ముందస్తు ప్రణాళికలు రూపొందించి నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో ప్రతిరోజు త్రాగునీరు సరఫరా ఉండేలా చూడాలని లీకేజీ మరమ్మతులు చేయాలని కోరడంతో పాటు కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులు కృతిమ నీటి కొరత సృష్టించి ప్రజలను భయాందోళన గురి చేయాలని చూస్తున్నారని కలెక్టర్ కు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునిగంటి అనిల్, రోళ్ళ సతీష్, దిలీప్ కుమార్, వంగల విద్యాసాగర్, ఇమ్రాన్, వసీం, మహమ్మద్ ఆమేర్, వీర దేవేందర్ పటేల్, హరీష్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిరిసిల్ల రాజయ్యను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన సిరిసిల్ల రాజయ్య(మాజీ ఎంపీ)ని శనివారం హన్మకొండ లోని వారి నివాసంలో జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ నియామకం జరిపిన సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, యం.డి.సలీం, యగ్గని శ్రీనివాస్,చిన్నింటి నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## అల్ఫోర్స్లో ఉత్సహంగా కొనసాగిన కౌస్తూబమ్



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల వల్ల ఉల్లాసం కలడమే కాకుండా విజయాల పట్ల ఆసక్తి పెరుగుతుందని డాఎల్.రాజభాస్కర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తో కలసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ మైదానంలో కౌస్తూబం పేరుతో నిర్వహింపబడిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు వారు ప్రాంగణంలో ఏర్పాటుచేసినటువంటి చదువుల స్వరూపిణి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు.ప్రతి విద్యార్థి తల్లితండ్రుల మాటలను అనుసరించి విజయాలు సాధించి వారికి సంతృప్తిపర్చాలని తద్వారా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. నేడు సమాజంలో చాలా మార్పులు చోటుచేసు కుంటున్నాయని తెలుపుతూ వాటిని అనుసరిస్తూ ఉన్నత శిఖరాలను అందుకోవాలని చెప్పారు. విద్యతోపాటు వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పలు పోటీపరీక్షల పట్ల ఆసక్తిని ప్రదర్శించాలని మరియు వాటిలో సంచలన విజయాలను నమోదు చేయాలని ఆకాక్షించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా ధ్యానం చేయాలని తద్వారా ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. చదువులో ఎదురయ్యే పలు సమస్యలను చాలా సులువుగా అధిగమించవచ్చని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు ఆరోగ్యకరంగా ఉండాలని చదువులోని వివిధ విషయాలాను తెల్సుకోవాలని వాటకి సంబంధించిన వివిధ పోటి పరీక్షలలో పాల్గొని ఘనవిజయాలను నమోదు చేయాలని చెప్పారు. తల్లితండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశాలను వమ్ము కాకుండా చుడాలని వారు చేసే ప్రతి పని మీ కోసమేనని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా పలు పనులను ఎటువంటి వాయిదా లేకుండా త్వరగతిన చేయాలని సూచించారు.మన విద్యాసంస్థల్లో విద్యార్థులకు కావల్సిన వనరులు అధికంగా కల్పిస్తున్నామని చెప్పారు. అదే విధంగా వార్షిక ప్రణాళికలలో భాగంగా నిర్వహింపబడిన పలు పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులందరికి బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కదనభేరి సభకు పార్కింగ్ స్థలాలు గుర్తింపు

- కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
శనివారం రోజున ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఏర్పాట్లతో పాటు పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నెల 12న ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానం లో సాయంత్రం జరిగే కరీంనగర్ కదనభేరి సభకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాజరవుతున్నా..ఈ సభకు కరీంనగర్ పార్లమెంటులోని 7 నియోజకవర్గాల నుండి లక్షకు పైగా జనాలు వస్తారని వెల్లడించారు. కరీంనగర్ నుండి 20వేల మంది, మానకొండూర్ హుజురాబాద్ హుస్నాబాద్ చొప్పదండి వేములవాడ సిరిసిల్ల..ఒక్కో నియోజకవర్గం నుండి 15 వేల మంది హాజరువుతున్నట్లు చెప్పారు. కదనభేరి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువకులు, మహిళలు హాజరవుతున్నట్టు వెల్లడించారు. సిరిసిల్ల వేములవాడ,హుజురాబాద్ హుస్నాబాద్, మానకొండూరు, నియోజకవర్గాల నుండి వచ్చే వాహనాలకు సెయింట్ జాన్, సెయింట్ అల్ఫోర్స్ పాఠశాలలో కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాల నుండి వచ్చే వాహనాల కోసం రేకుర్తి ఈద్గా, శుభం గార్డెన్, లో మరియు కార్లు, ఆటోలతో పాటు చిన్న వాహనాలను డి మార్ట్ వద్ద పార్కింగ్ స్థలం గుర్తించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ మాజీ గ్రంథాలయ చైర్మన్లు ఏనుగు రవీందర్ రెడ్డి పొన్నం అనిల్, కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్ గందె మహేష్ ఏసిపి విజయ్ కుమార్, సీఐ లు సృజన్ కుమార్, ఓ.రమేష్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పర్శ రమేష్ తదితరులు ఉన్నారు.

# 36వ డివిజన్లో పర్యటించిన మేయర్

- 23 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణంకు భూమిపూజ



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
గత 4 సంవత్సరాల మా పాలకవర్గం లో ప్రజలు ఆశ్చర్య పడే విధంగా నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి లో భాగంగా శనివారం రోజు మేయర్ యాదగిరి సునీల్ రావు 36 వ డివిజన్ లో పర్యటించారు. మంకమ్మతోట ప్రాంతంలా స్థానిక కార్పొరేటర్ గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్ తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 23 లక్షల నిధులతో రెండు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం కు భూమీ పూజ చేశారు. చేపట్టిన పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కరీంనగర్ నగరంలో అన్ని చోట్ల టెండర్లు పూర్తైన అభివృద్ధి పనులను ప్రారంభం చేసి వేసవి కాలంలో పూర్తి చేసి వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని అన్నారు. నగరం నడి మద్యలో ఉన్న మంకమ్మతోట ప్రాంతంలో చాలా సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు, వివిధ కారణలతో శిథిలావస్థకు చేసి ప్రజలకు ఇబ్బందిగా మారాయని తెలిపారు. అంతే కాకుండా గతం లో నిర్మాణం చేసిన డ్రైనేజీలు కూడ ఇరుకుగా చిన్న ఉండి పేరిగిన జనాభా అవసరాలకు సరిపోకపోవడంతో కొత్తగా డ్రైనేజీ నిర్మాణాలు కూడ చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా శివారు ప్రాంతాలు డివిజన్ లలో కొత్తగా కాలనీలు ఏర్పడటం విలీన గ్రామాల డివిజన్ లలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఆ ప్రాంతాల్లో కూడ ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగు నీరు ఇవ్వడం మా ప్రాథమిక బాధ్యత కాబట్టి గత నుండి ప్రజలకు ప్రజలకు త్రాగు నీరు అందిస్తున్నామని అన్నారు.నగరం లో యధావిధిగా మా నగరపాలక సంస్థ అభివృద్ధి పనులు నిరంతర ప్రక్రియ గా సాగుతాయన్నారు. గత నాలుగు సంవత్సాలుగా మా పాలకవర్గం ప్రజలు ఆశ్చర్య పడే విధంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు నగరంలో చేపట్టిందని తెలిపారు. గతంలో కరీంనగర్ ను చూసిన వారు ప్రస్తుతం నగరాన్ని చూసి ఆశ్చర్య పడుతున్నారని అంత గొప్పగా నగరం అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రజల ఆలోచన అభిప్రాయం మేరకు మా పాలకవర్గం పని చేస్తుంది కాబట్టి ప్రజలు కోరిన ప్రతి సమస్యను తీర్చుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర హోం శాఖ మంత్రిని వెంటనే నియమించాలి

- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్)**
రాష్ట్ర హోం శాఖ మంత్రి వెంటనే నియమించాలని జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు ప్రభుత్వానికి సూచించారు. జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులైనప్పటికీ రాష్ట్రానికి హోంశాఖ మంత్రిని నియమించలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతలను పర్యవేక్షించి కాపాడేందుకు తెలంగాణ రాష్ట్రానికి హోంశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించిన భూక్యా తిరుపతి నాయక్



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి మండలంలోని శాంతినగర్ అంగన్వాడి స్కూల్ సెంటర్లో నిర్వహించడం జరిగింది. శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలోఉచిత కంటి పరీక్ష శిబిరం ఈ కార్యక్రమాన్నితిరుపతి నాయక్ ఎంపీపీ కొత్తపల్లి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ, ప్రైవేట్ హాస్పిటల్ వాళ్ళు పేద ప్రజల సేవ చేయడం కోసం ఉచిత క్యాంపులు నిర్వహించడం ఆనందించవ లసిన విషయం పేద బడుగు బలహీన వర్గాలు వైద్యం చేయించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇలాంటి కంటి పరీక్షలు ప్రజలకు ఉపయోగపడతాయని దీని సహకరించిన హాస్పిటల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నజీమా నాయకులు సలీం ఉస్మాన్, గోరి భాయ్,అన్వర్, జబ్బర్,ఇర్ఫాన్, లక్ష్మి తో పాటు హాస్పిటల్స్ సిబ్బంది, డాక్టర్ పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ నాయకుడిపై దాడి హేయమైన చర్య

- టీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్



**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్)**
వీణవంక మండలం నరసింహులు పల్లె గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ విజేందర్ పై కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల చేతిలో గాయపడ్డ టిఆర్ఎస్ నాయకుడిని శుక్రవారం నరసింహులు పల్లెలోని తన నివాసంలో పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షలు పెంచుకొని కార్యకర్తలపై దాడులకు దిగడం హేయమైన చర్యని ఆయన అన్నారు. రాజకీయ గొడవలు ఎలక్షన్ల వరకే ఉండాలని ఆ తర్వాత అందరం కలిసి మెలిసి గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడుతూ ముందుకు సాగాలని వ్యక్తిగత కక్షలను దృష్టిలో పెట్టుకొని ఇలా దాడులకు దిగజారడం మంచి పద్ధతి కాదని మరొకసారి ఇలాంటి ఘటన పునరావృతం అయితే మేము కూడా తీవ్రంగా స్పందించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కర్ర కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన సేవలను అందించి ప్రజల మన్ననలు పొందాలి

- నగరంలో మహేక్ క్యాటరింగ్ కింగ్స్ హలీంను ప్రారంభించిన కాంగ్రెస్ ఇంఛార్జి పురుమల్ల శ్రీనివాస్



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మందనలు పొందాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల శ్రీనివాస్ అన్నారు శనివారం నగరంలోని హోటల్ మానేరు ఎదుట, ఆర్ అండ్ బి బిల్డింగ్ రోడ్లో మహేక్ క్యాటరింగ్ సెంటర్, కింగ్స్ హైదరాబాద్ హలీంను పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుచి, శుభ్రత తో పాటు మంచి ప్రమాణాలతో సేవలు అందించినప్పుడే ప్రజల మన్ననలు పొందుతామ న్నారు. కింగ్స్ హలీం నగరంలో మరిన్ని బ్రాంచ్ లు ఏర్పాటు చేసి విస్తరించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు కింగ్ జావిద్, ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, యూసుఫ్, ప్రముఖ హైదరాబాదీ చెఫ్ బాబా పటేల్, మియా భాయి, ఖాజా భాయి, చింతకుంట ఎంపిటిసి పత్తేమ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఆకులో అద్భుతం..


# మగ మహారాజులకు వరం


## ఈ ఆకుతో ఎన్నోప్రయోజనాలు



వివాహం తర్వాత, పురుషులు అనేక విధాలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇంటా బయట సమస్యలతో రొమాంటిక్ లైఫ్ ను ఎంజాయ్ చేయలేకపోతున్నారు.అంతేకాకుండా.. చాలా ఏళ్ల వరకు కూడా పిల్లలు కలగకపోవడంతో కుటుంబసభ్యుల నుంచి ఒత్తిడి మొదలవుతోంది.. వాస్తవానికి పెళ్లయిన ప్రతి మగాడు ఏదో ఒకరోజు తండ్రి అయ్యే భాగ్యం పొందాలని కోరుకుంటాడు. కానీ నేటి బిజీ లైఫ్‌లో పురుషులు తమ ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోలేకపోతున్నారు. అనారోగ్యకరమైన ఆహారం వారి సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది. అందరూ చెప్పుకోవడానికి ఇబ్బందిగా అనిపించే సమస్య ఇది. అటువంటి పరిస్థితిలో, మీరు కొన్ని సులభమైన ఇంటి నివారణలను అవలంభించవచ్చు..ఈ ఆయుర్వేద ఔషధం సహాయం తీసుకోండి: తిప్పతీగలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. తిప్పతీగ ఆకుల నుంచి వేర్ల వరకు ఆయుర్వేదంలో ఉపయోగిస్తారు.. అందుకే తిప్పతీగతో తిప్పలు దూరం అంటారు పెద్దలు.. అలాంటి తిప్పతీగ సహాయంతో, శరీరంలోని అనేక రకాల సమస్యలను నయం చేయవచ్చు. ఇది పురుషుల ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా పరిగణిస్తారు. ఈ మొక్కలో గిలోయిన్ అనే గ్లూకోసైడ్, టెనోస్పోరిన్, పామరిన్, టెనోస్పోరిక్ యాసిడ్ ఉంటాయి. ఇది కాకుండా, భాస్వరం, రాగి, ఇనుము, జింక్, మాంగనీస్, కాల్షియం కూడా తిప్పతీగలో పెద్ద మొత్తంలో లభిస్తాయి. అందుకే పెళ్లయిన పురుషులు ఇలాంటి సహజమైన ఔషధాలను తీసుకుంటే.. రొమాంటిక్ లైఫ్ ను ఎంజాయ్ చేయవచ్చు అంటున్నారు.స్పెర్మ్ కౌంట్ ను మెరుగుపరుస్తుంది: పురుషులు వారి వీర్యంలో స్పెర్మ్ కౌంట్ బాగా ఉన్నప్పుడే తండ్రులుగా మారడం సాధ్యమవుతుంది, తరచుగా దాని లోపం కారణంగా వారి భాగస్వాములు గర్భం దాల్చలేరు. దాని కారణంగా వారు సమాజంలో ఇబ్బంది పడవలసి వస్తుంది. తిప్పతీగను తీసుకోవడం ద్వారా, ఈ సమస్యకు త్వరగా పరిష్కారం లభిస్తుంది.స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరుస్తుంది: మీ స్త్రీ భాగస్వామి సులభంగా గర్భం దాల్చాలంటే, స్పెర్మ్ కౌంట్‌లో మెరుగుదల మాత్రమే సరిపోదు, కానీ స్పెర్మ్ నాణ్యత కూడా మెరుగ్గా ఉండాలి. తిప్పతీగను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్పెర్మ్ నాణ్యత మెరుగుపడుతుంది.శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది: తిప్పతీగను క్రమం తప్పకుండా తీసుకునే పురుషులు వారి శారీరక సామర్థ్యంలో అద్భుతమైన మెరుగుదలని చూస్తారు. ఇందులో ఉండే యాంటిడిప్రెసెంట్ గుణాలు మనస్సును ప్రశాంతంగా ఉంచడంతో పాటు మానసిక సమస్యలు కూడా దూరమవుతాయి. పురుషుల శరీరానికి 'బలం' ఇచ్చేందుకు తిప్పతీగ పనిచేస్తుంది.టెస్టోస్టెరాన్ స్థాయిని మెరుగుపరుస్తుంది: పురుషులలో ఉండే రొమాంటిక్ హార్మోన్‌ను టెస్టోస్టెరాన్ అని పిలుస్తారు. దాని స్థాయి ఎక్కువగా ఉంటే.. పురుషుల సంతానోత్పత్తి మెరుగ్గా ఉంటుంది. అందుకే.. తిప్పతీగ ఆకుల రసం లేదా వేర్లను క్రమం తప్పకుండా తీసుకుంటే, శరీరంలో ఈ ముఖ్యమైన హార్మోన్ లోపం ఉండదు.







# మహిళల్లో పెరుగుతున్న లివర్ ఫెయిల్యూర్స్

### కారణం ఏమిటో తెలుసా?

మహిళల్లో కాలేయ వ్యాధుల కేసులు పెరుగుతున్నాయి. దీనికి చాలా కారణాలున్నాయి. మహిళల్లో ఆటో ఇమ్యూన్ హెపటైటిస్ కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇది దీర్ఘకాలిక పరిస్థితికి దారి తీస్తుంది. దీనివల్ల శరీర రోగనిరోధక వ్యవస్థ పొరపాటున కాలేయ కణాలపై దాడి చేస్తుంది. అందువల్లనే లివర్ వాపు రావడం, లివర్ దెబ్బతినడం జరుగుతుంది. ఆటో ఇమ్యూన్ హెపటైటిస్ పురుషుల కంటే మహిళల్లో ఎక్కువగా సంభవిస్తుంది. ఈ వ్యాధి కాలేయ వైఫల్యానికి కారణమవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, గత రెండు దశాబ్దాలలో మహిళల్లో కాలేయ వ్యాధి కేసులు పెరిగాయి. వీటిలో ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ వ్యాధులు అధికంగా ఉన్నాయి.

కాలేయ వ్యాధులకు అనేక కారణాలు ఉన్నాయి. కానీ కొన్ని కారణాల వల్ల పురుషుల కంటే స్త్రీలు ఎక్కువగా ఈ వ్యాధి బారీన పడుతున్నారు. జీవనశైలి అలవాట్లు, జన్యుపరమైన కారకాలు కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి.అయితే మహిళలు స్వయం ప్రతిరక్షక వ్యాధులకు ఎక్కువగా గురవుతారు. అందువల్లనే ఆటో ఇమ్యూన్ సంబంధిత కాలేయ వాపు, హెపటైటిస్ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి. మహిళల్లో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ కేసులు కూడా పెరుగుతున్నాయి. ఇది సాధారణంగా ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, మెటబాలిక్ సింద్రోమ్‌తో సంబంధం కలిగి ఉంటుంది. గత కొన్నేళ్లుగా

**మహిళల్లోనే కాలేయ వ్యాధులు ఎందుకు పెరుగుతున్నాయి?**

హెపటైటిస్ ఎ, బి, సి, డి, ఇ కాలేయంలో మంటను కలిగిస్తాయని సనార్ ఇంటర్నేషనల్ హాస్పిటల్స్‌లోని హెచ్‌పిబి సర్జరీ అండ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ విభాగం హెచ్ఓడి డాక్టర్ అంకుర్ గార్గ్ అంటున్నారు. మహిళల్లో హెపటైటిస్ ఇ కేసులు పెరుగుతున్నాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. వీటితోపాటు కాలేయ వ్యాధుల కేసులు కూడా పెరుగుతున్నాయి. నేటికాలంలో మద్యం సేవించే ధోరణి మహిళల్లో పెరిగింది. ఈ అలవాటు కాలేయాన్ని దెబ్బతీస్తుంది. కొన్ని మందులు కాలేయానికి హాని కలిగిస్తాయి. నోటి గర్భనిరోధకాలు వంటివి కాలేయ సామర్థ్యాన్ని బాగా ప్రభావితం చేస్తాయి. గత కొన్ని సంవత్సరాలుగా మహిళల్లో నోటి గర్భనిరోధకాలు తీసుకునే ధోరణి పెరిగింది. మహిళల్లో కాలేయ వ్యాధులు పెరగడానికి ఇది కూడా ప్రధాన కారణం. ఇది కాకుండా, తప్పుడు ఆహారపు అలవాట్లు, మద్యపానం కూడా మహిళల్లో కాలేయ వ్యాధిని పెంచడానికి ప్రమాద కారకాలు.

మరైతే ఏం చేయాలి?

సరైన ఆహారం తీసుకోవాలి

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

తగినంత నిద్ర పోవాలి

ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి

మద్యం సేవించకూడదు..ఫాస్ట్ ఫుడ్ మానుకోవాలి


## అరటి ఆకు కషాయం.. ఎన్నో వ్యాధులకు దివ్యౌషధం

ఇప్పుడంటే సైన్స్ బాగా డెవలప్ అయ్యింది. వైద్యశాస్త్రంలో అద్భుతాలు జరుగుతున్నాయి. గుండె తీసి గుండె పెడుతున్నారు. అయితే పూర్వకాలంలో వైద్యం కోసం ఆయుర్వేదంపై ఆధారపడేవారు.కొన్ని రకాల ఆకులు, కషాయాలతో చాలా వ్యాధులకు చెక్ పెట్టేవారు.పూర్వీకులు పాటించిన కొన్ని పద్ధతులు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నది సైన్స్ కూడా కాదనలేదు. ఇప్పుడు అరటి ఆకు కషాయం.. దాని బెనిఫిట్స్ చెప్పబోతున్నాం. ఏదైనా చిన్న గాయం అయితే అరటి ఆకు రసం తాగితే త్వరగా మానుతుంది.అరటి ఆకులో ఐస్ ముక్కను చుట్టి తలకు మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గి రిలీఫ్



ఉంటుంది. అరటి ఆకు రసాన్ని అప్లై చేయడం వల్ల చర్మ అలర్జీ ఉన్నవారికి సహాయపడుతుంది. అరటి ఆకు కషాయాన్ని తాగితే జ్వరం కూడా తగ్గుతుంది. అరటి ఆకులను కొద్దిగా నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.ఎండిన అరటి ఆకుల కషాయం తీసుకోవడం వల్ల రక్తస్రావంతో కూడిన విరేచనాలు నయమవుతాయి. అరటి ఆకు రసాన్ని తీసుకుని జుట్టు కుదుళ్లకు అప్లై చేసి కొంత సమయం తర్వాత తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తొలగిపోయి జుట్టు బాగా పెరుగుతుంది.కాలిన గాయాలు ఉంటే అరటి ఆకును అల్లం నూనెలో ముంచి గాయంపై కడితే... త్వరగా మానుతుంది. గర్భిణీ స్త్రీలు అరటి ఆకులను తినడం అలవాటు చేసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం బాగుంటుంది. అరటి ఆకు రసాన్ని ముఖానికి రాసుకుంటే మచ్చలు, దురద వంటి సమస్యలు నయమవుతాయి.

## రక్తపోటును ఇంత సులభంగా తగ్గించుకోవచ్చని తెలుసా..?




ఈ మధ్య కాలంలో రక్తపోటు సమస్యతో బాధపడుతోన్న వారి సంఖ్య పెరుగుతోంది. మారుతోన్న జీవన విధానం, తీసుకుంటున్న ఆహారంలో మార్పుల కారణంగా రక్తపోటు బారిన పడుతోన్న వారు ఎక్కువుతుతన్నారు.రక్తపోటు కారణంగా గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక సమస్యలకు వచ్చే అవాకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందుకే రక్తపోటును నియంత్రలో పెట్టుకోవాలని నిపుణులు చెబుతుంటారు. ఇందుకోసం ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంభించాలని చెబుతుంటారు. ఇంతకీ రక్తపోటును కంట్రోల్ చేసుకోవడానికి పాటించాల్సిన కొన్ని సింపుల్ టిప్స్ ఇప్పుడు తెలుసుకుందాం..

రక్తపోటును నియంత్రించాలనుకుంటే, జంక్ ఫుడ్ తినడం పూర్తిగా మానేయాలని నిపుణులు చెబుతున్నారు. వీలైనంత వరకు ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. ఆహారంలో తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులు, మాంసం, చేపలు, గింజలను చేర్చుకోవాలి. సోడా, ఉప్పు తీసుకోవడం వీలైనంత వరకు తగ్గించాలి. ఇక బీపీతో బాధపడేవారు, బీపీ రాకుండా ఉండాలనుకునే వారు రోజూ కచ్చితంగా వ్యాయామం చేయాలని నిపుణులు చెబుతున్నారు. ప్రతీ రోజూ అరగంట నుంచి గంట సేపు వ్యాయామం చేయాలని చెబుతున్నారు. శారీరక శ్రమ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని నివారిస్తుంది. అధిక బరువుతో బాధపడే వారిలో అధిక రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. బరువు తగ్గడం ద్వారా బీపీతో సహా అనేక సమస్యలను నివారించవచ్చు. అధిక ఒత్తిడి కూడా రక్తపోటును పెంచుతుంది. కాబట్టి, బీపీని నియంత్రించడానికి, ఒత్తిడిని తగ్గించుకోవాలి. యోగా, మెడిటేషన్ వంటివి అలవాటు చేసుకోండి.అధిక రక్తపోటును కంట్రోల్ చేసుకోవాలనుకునే వారు వీలైనంత వరకు మద్యానికి దూరంగా ఉండాలి. స్మోకింగ్ పూర్తిగా మానేయాలి. ఎందుకంటే ఈ అలవాట్లు అధిక రక్తపోటుతో బాధపడేవారిలో గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ధూమపానం, మద్యపానం మానేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటును ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలి. జీవనశైలి మార్పులతో బీపీని నయం చేసుకోవచ్చు. ఎన్ని ప్రయత్నాలు చేసినా బీపీ తగ్గకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలి, ఏ నిర్లక్ష్యం చేసినా ప్రాణాపాయం తప్పదు.



# మార్కెట్

## ఓలా ఉమెన్స్ డే ఆఫర్లు..

### ఏకంగా రూ. 27వేల వరకూ డిస్కౌంట్..



**రేపటితో లాస్ట్..**

ఎలక్ట్రిక్ స్కూటర్ల మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా ఓలా ఎలక్ట్రిక్, ఏథర్ ఎనర్జీ వంటి బ్రాండ్లు తమ సత్తా చాటుతున్నాయి. పలు రకాల ఆఫర్లతో వినియోగదారులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి.ఈ క్రమంలో ఓలా ఎలక్ట్రిక్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్1 సిరీస్ ఎలక్ట్రిక్ స్కూటర్లపై మహిళలకు పలు ఆఫర్లను అందిస్తోంది. ఈ ఆఫర్లు మార్చి 8వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకూ అందుబాటులో ఉంటాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు..

**ఆఫర్ వివరాలు ఇవి..**

ఓలా ఎలక్ట్రిక్ ఉమెన్స్ డే ఆఫర్లలో భాగంగా ఓలా ఎస్1, ఎస్1 ఎయిర్, ఎస్1 ఎక్స్, ఎస్1 ఎక్స్ ప్లస్, ఎస్1 ప్రో స్కూటర్లపై ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. నగదు తగ్గింపు రూ. 25,000 ఉంటుంది. దీంతో పాటు మహిళలకు అదనపు మరో రూ, 2000 క్యాష్ బ్యాక్ వస్తుంది. అంతేకాక పాత పెట్రోల్ వాహనాలను కూడా ఎక్స్ చేంజ్ చేసుకునే వెసులుబాటును కూడా అందిస్తుంది.

**ధరలు ఇలా..**

ఓలా ఎస్1 ఎక్స్ ప్లస్ ధర రూ. 84,999గా ఉంటుంది. ఓలా ఎస్1 ప్రో రూ. 1.30లక్షల నుంచి ఎస్1 ఎయిర్ ధర రూ. 1.05లక్షలు ఉంటుంది. ఈ ధరలన్నీ ఎక్స్ షోరూమ్ వే. ఈ స్పెషల్ డిస్కౌంట్లు, ఆఫర్లలో దాదాపు అన్ని మార్చి నెలాఖరు వరకూ అందుబాటులో ఉంటాయి.ఓలా ఎస్1 ఎక్స్(4కేడబ్ల్యూహెచ్) ధర రూ. 1,09,999, ఎస్1ఎక్స్(2కేడబ్ల్యూహెచ్) ధర రూ. 79,999, ఎస్1 ఎక్స్(3కేడబ్ల్యూహెచ్) ధర రూ. 89,999గా ఉంది. ఈ ధరలన్నీ ఎక్స్ షోరూం ఉంటాయి. బ్యాటరీపై కంపెనీ ఎక్స్ టెండెడ్ వారంటీని కూడా అందిస్తుంది. స్కూటర్ కొన్నాక మొదటి ఎనిమిది సంవత్సరాలు లేదా 80,000 కిలోమీటరలకు వరకూ ఉచితంగా బ్యాటరీ వారంటీ పొందుతారు. అంతేకాక యాడ్ ఆన్ వారంటీని కూడా పొందుకుంటారు. రూ. 4,999 ధరతో 1,25,000కిలోమీటర్ల వరకూ వారంటీని పొందుకోవచ్చు.ఓలా ఎలక్ట్రిక్ తన సర్వీస్ నెట్ వర్క్ ను 50శాతం పెంచుకోవాలని ప్లాన్ చేస్తోది. ప్రస్తుతం 414 సర్వీస్ సెంటర్లను వచ్చే 2024 ఏప్రిల్ నాటికి 600 సెంటర్లకు పెంచాలని లక్ష్యంగా చేసుకుంది.

# పెట్టుబడిపై షాకింగ్ రాబడి

**-పెట్టుబడిపై షాకింగ్ రాబడి.. రియల్**

**-ఎస్టేట్‌లో పెట్టుబడిలో ఈ టిప్స్ మస్ట్**

భారతదేశంలో వివిధ పెట్టుబడి ఎంపికలు మంచి రాబడినిస్తాయి. అయితే రియల్ ఎస్టేట్ పెట్టుబడి ద్వారా వారి ఆర్థిక విధిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.రియల్ ఎస్టేట్ సంపద సృష్టి ఆర్థిక భద్రత కోసం ఒక శక్తివంతమైన మార్గంగా నిలుస్తుంది. ఈ పెట్టుబడి ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే పెట్టుబడిదారుల అలసత్వం సొమ్మును కోల్పోయేలా చేస్తుంది. ముఖ్యంగా అధిక రాబడి కోరుకునే వారు కొన్నిటిప్స్ పాటిస్తే పెట్టుబడికి భద్రత ఉంటుందని నిపుణుల వాదన. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడి సమయంలో నిపుణులు సూచించే టాప్ టిప్స్ గురించి ఓ సారి తెలుసుకుందాం.

**ప్రభుత్వ మద్దతు**

రియల్ ఎస్టేట్ పెట్టుబడిలో సమాన అవకాశాలను పెంపొందించడంలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి. మూలధనాన్ని పొందడంలో, ఆస్తిని సంపాదించడంలో ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరించడానికి ఈ కార్యక్రమాలు ప్రత్యేకంగా రూపొందించారు. ఈ పథకాలను ఉపయోగించుకోవడం ద్వారా మహిళలు తమ ఆర్థిక భద్రతను పెంపొందించుకోవచ్చు. అలాగ ఆస్తి యాజమాన్యంతో పెట్టుబడిపై వారి ఆకాంక్షలను గ్రహించగలరు. ముఖ్యంగా తక్కువ వడ్డీ రుణాల కోసం కేటాయింపులను కలిగి ఉంటాయి. ఈ రుణాలు తగ్గిన వడ్డీ రేట్లతో పాటు సౌకర్యవంతమైన రీపేమెంట్ ఆప్షన్‌ల వంటి అనుకూలమైన నిబంధనలతో వస్తాయి. అదనంగా రియల్ ఎస్టేట్



పెట్టుబడిలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు పన్ను రాయితీలతో పాటు తగ్గింపులను అందిస్తుంది.

**ఫైనాన్షియల్ ప్లానింగ్**

మంచి ఆర్థిక ప్రణాళిక, బడ్జెట్ విజయవంతమైన రియల్ ఎస్టేట్ పెట్టుబడి వ్యూహానికి ప్రాథమికమైనవి. మీ పెట్టుబడి లక్ష్యాలు, సమయ పాలన, రిస్క్ టాలరెన్స్‌ను వివరించే సమగ్ర ఆర్థిక ప్రణాళికను అభివృద్ధి చేయాలి. వాస్తవిక బడ్జెట్‌కు అనుగుణంగా ఆస్తి సేకరణ, నిర్వహణ, సంభావ్య పునర్నిర్మాణాల కోసం నిధులను కేటాయించాలి. శ్రద్ధతో ఆర్థిక నిర్వహణ సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడం, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది.

**అసెట్ క్లాసులు, లొకేషన్‌లు**

రిస్క్‌ని తగ్గించడానికి, రాబడిని ఆప్టిమైజ్ చేయడానికి వివేకవంతమైన పెట్టుబడి వ్యూహంగా డైవర్సిఫికేషన్ నిలుస్తుంది. రెసిడెన్షియల్, కమర్షియల్, వేర్‌హౌసింగ్ వంటి విభిన్న రియల్ ఎస్టేట్ అసెట్ క్లాస్‌లలో మీ పెట్టుబడులను వైవిధ్యపరచాలి. ఎక్కువ ప్రాప్యత కోసం ఆస్తుల పాక్షిక యాజమాన్యాన్ని అన్వేషించడాన్ని పరిగణించాలి. అంతేకాకుండా అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ అభివృద్ధి కారణంగా టైర్-2, టైర్-3 నగరాల్లో అవకాశాలను విస్మరించకూడదు.

**ఆర్థిక అక్షరాస్యత**

విజయవంతమైన రియల్ ఎస్టేట్ పెట్టుబడికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో మిమ్మల్ని మీరు సన్నద్ధం చేసుకోవడానికి మీ ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడంలో పెట్టుబడి పెట్టాలి. ఆర్థిక నిర్వహణ, ఆస్తి మదింపు, పెట్టుబడి విశ్లేషణపై దృష్టి సారించే విద్యా వనరులు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌ల నుంచి ప్రయోజనాన్ని పొందవచ్చు. తనఖా ఫైనాన్సింగ్, ఆస్తి పన్నులు, నగదు ప్రవాహ విశ్లేషణ వంటి కీలక ఆర్థిక అంశాలతో మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోవాలి. మీ ఆర్థిక అక్షరాస్యతను బలోపేతం చేయడం వల్ల మీరు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి, రియల్ ఎస్టేట్ పెట్టుబడికి సంబంధించిన సంక్లిష్టతలను నమ్మకంగా నావిగేట్ చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది

**నెట్‌వర్కింగ్**

మీ రియల్ ఎస్టేట్ పెట్టుబడి ప్రయాణానికి మద్దతు ఇవ్వడానికి మార్గదర్శకులు, సహచరులు, పరిశ్రమ నిపుణులకు సంబంధించిన బలమైన నెట్‌వర్క్‌ను ప్రోత్సహించాలి. అనుభవజ్ఞులైన పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ నిపుణులు, మార్గదర్శకత్వం, సలహాలు నిర్దేశించే ఆర్థిక సలహాదారులతో మార్గదర్శకత్వ అవకాశాలను తెలుసుకోవాలి. సారూప్యత ఉన్న వ్యక్తులతో కనెక్ట్ అవ్వడానికి మరియు మీ వృత్తిపరమైన నెట్‌వర్క్‌ని విస్తరించడానికి నెట్‌వర్కింగ్ సమూహాలు, ఆన్‌లైన్ ఫోరమ్‌లు, స్థానిక సంఘాలను ఆశ్రయించడం ఉత్తమం.

### చిన్న మొత్తాల పొదుపు పథకాలతో

# పెద్ద మొత్తంలో రాబడి

**మార్కెట్‌ను శాసిస్తున్న పొదుపు పథకాలివే..!**

ప్రస్తుత రోజుల్లో ఆర్థిక గమ్యాలను చేరుకోవడానికి పొదుపు పథకాలు కీలక పాత్ర పోషస్తున్నాయి. పెట్టుబడికి భద్రతతో పాటు రాబడికి హామీ ఉండడంతో చాలా మంది ఈ పొదుపు పథకాలను ఇష్టపడుతున్నారు.మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్ వంటి పెట్టుబడి ఎంపికలు ద్రవ నగదు నిల్వలను నిర్మించడానికి సాధనాలుగా మారాయి. అదే సమయంలో ఎఫ్‌డీ, ఈపీఎఫ్, పీపీఎఫ్ వంటి మార్గాలు దీర్ఘకాలిక ఆర్థిక రక్షణగా పని చేస్తాయి. కాలక్రమేణా అదిరిపోయే వడ్డీని కూడా అందిస్తాయి. ముఖ్యంగా ప్రధాన మొత్తంపై వడ్డీ ద్వారా నెలవారీ ఆదాయాన్ని పొందే పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. కాబట్టి ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టాప్ పెట్టుబడి పథకాల గురించి ఓ సారి తెలుసుకుందాం.

**సేవింగ్స్ ఖాతాలు**

అధిక రాబడి రాకపోయినా పొదుపు ఖాతాలు అత్యవసర నిధుల కోసం సురక్షితమైన హార్బర్‌ను అందిస్తాయి. ఈ ఖాతాల్లో లిక్విడిటీ అందుబాటులో ఉంటుంది. మన నిధులకు సులభంగా యాక్సెస్ చేయడం ద్వారా ఆర్థిక సౌలభ్యాన్ని పొందవచ్చు.

**స్థిర డిపాజిట్లు**

స్థిర డిపాజిట్లు (ఎఫ్‌డీలు) స్థిర వడ్డీ రేటు, మూలధన రక్షణను అందించే మంచి ఎంపిక. పెట్టుబడిదారులకు తక్కువ రిస్క్ పొదుపు పెరగడానికి ఇవి స్థిరమైన మార్గాన్ని అందిస్తాయి

**మ్యూచువల్ ఫండ్స్**

సమతుల్య విధానం కోసం పెట్టుబడిదారులు డెట్ మ్యూచువల్ ఫండ్లను అన్వేషించవచ్చు. ఈ ఫండ్ల లు తక్కువ-రిస్క్ డెట్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో పెట్టుబడి పెడతాయి. మార్కెట్ అస్థిరతను తగ్గించేటప్పుడు స్థిరమైన రాబడిని అందిస్తాయి.

**సుకన్య సమృద్ధి యోజన**

సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) అనేది ఆడపిల్లల ఆర్థిక శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రభుత్వ-మద్దతుతో వచ్చే పథకం. ఇది పన్ను ప్రయోజనాలతో పాటు పోటీ వడ్డీ రేట్లను అందిస్తుంది. దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక కోసం ఆదర్శవంతమైన ఎంపికగా చేస్తుంది.

**నేషనల్ పెన్షన్ సిస్టమ్**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) ఈక్విటీ, డెట్ ఇన్వెస్ట్మెంట్ల సమ్మేళనాన్ని అందిస్తుంది. పెట్టుబడిదారుల పదవీ విరమణ కార్పస్‌ను నిర్మించుకోవడానికి అనుమతిస్తుంది. ఆస్తి కేటాయింపుతో పాటు పన్ను ప్రయోజనాలను ఎంచుకునే సౌలభ్యం అందిస్తుంది.

**సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్**

సీనియర్ సిటిజన్ల కోసం రూపొందించబడిన ఎస్‌సీఎస్‌ఎస్ అనేది 60 ఏళ్లు పైబడిన పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన ఎంపిక. ఇది త్రైమాసిక చెల్లింపులతో స్థిరమైన రాబడిని అందిస్తుంది. పదవీ విరమణ సమయంలో స్థిరమైన ఆదాయ ప్రవాహాన్ని నిర్ధారిస్తుంది.

**బంగారం**

బంగారం ఎప్పుడూ ఆర్థిక భద్రతకు చిహ్నం. బంగారం విలువకు సంబంధించిన స్థిరత్వం, సంభావ్య ప్రశంసల నుంచి ప్రయోజనం పొందేందుకు మహిళలు భౌతిక బంగారం, బంగారు ఈటీఎఫ్‌లు లేదా సావరిన్ గోల్డ్ బాండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు.

## సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన బేగంపేట రైతులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 08 నినాదం న్యూస్:**
బేగంపేట గ్రామ రైతాంగ సమస్యలను రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట టౌన్ అధ్యక్షులు కల్వల శంకర్, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్కి కొమురయ్య, చుంచు శంకర్, అంకతి రాజేందర్, బర్పటి కొమురయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ శరణ్యకు సన్మానం




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 08 నినాదం న్యూస్:**
లైన్స్ క్లబ్ సెంటినరికాలనీ ప్రెసిడెంట్ మెలుమురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఇటీవల రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య ను లైన్స్ క్లబ్ టీం సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన లైన్స్ క్లబ్ డైరెక్టర్ మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ వైద్య మరియు సేవా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న డాక్టర్ శరణ్య కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. ఎంతోమంది మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు చేశారు. ఆ పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాము మరియు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళామణులు సృష్టిస్తున్న విజయాలు మహిళల గొప్పతనాన్ని చెప్పకనే చెబుతున్నాయి. గృహిణిగానే కాకుండా వ్యవసాయం మొదలుకొని దేశ సరిహద్దుల్లో రక్షణ వరకు, అంతరిక్ష ప్రయోగాలలో విజయాలను సాధించే వరకు మహిళలు పోషిస్తున్న పాత్ర గణనీయమైనది. భవిష్యత్తులో మహిళల్లో స్ఫూర్తిని నింపి స్వావలంబన సాధించే దిశగా నడిపించటమే లక్ష్యంగా లైన్స్ క్లబ్ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కొంక పోచం,లైన్స్ డైరెక్టర్స్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,సత్తి రెడ్డి,కళాధర్ రెడ్డి ,దొడ్ల శ్రీను,మేకల మారుతి, తీగల శ్రీధర్, దొంతుల సురేష్,కేశవ రావు,చందుపట్ల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 28వ రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న మడ్డి సాయికిషోర్ గౌడ్



**సుల్తానాబాద్, మార్చి 09 (నినాదం న్యూస్):**
మడ్డి సాయి కిషోర్ గౌడ్ 28 వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని నిరూపించుకున్నాడు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలం ఐత రాజ్ పల్లి గ్రా మానికి చెందిన మడ్డి సాయి కిషోర్ గౌడ్ ఉ మ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం లోని శ్రీరామ హి స్పిటల్ లో వనిత పేషెంట్ రక్తహీనతతో బాధప డుతూ %బా% నెగటివ్ రక్తం కావాలని వై కే ఫౌండేష న్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మడ్డి సాయి కిషోర్ గౌడ్ కి తెలుపగా స్పందించిన వారు కరీంనగర్ లోని మైత్రి బ్లడ్ బ్యాంక్ లో %బా% నెగటివ్ రక్తదానం చేసి ఆ కుటుంబానికి అండగా నిలిచాడు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూరక్తదానంచేయ డం అనేది ఒక గొప్ప వరం లా భావించాలని ప్ర తి ఒక్క 18 సంవత్సరాలు నిండిన యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని అ లాగే 28 వ సారి రక్తదానం చేయడం నాకు చా లా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల నైపుణ్యత వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శన

### - క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ వజహతుల్లా అయాజ్



**సుల్తానాబాద్, మార్చి 09 (నినాదం న్యూస్):**
విద్యార్థుల నైపుణ్యత వెలికి తీశాందుకే వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ వజహతుల్లా అయాజ్,పెగడ ప ల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ గౌడ్ లు అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీ రాంపూర్ మండలం ఇప్పలపల్లి,పెగడపల్లి గ్రా మాలలోని క్రిసెంట్ పాఠశాలల ఆధ్వర్యంలో రెడ్డి ఫంక్షన్ హాల్ లో అద్భుతమైన వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా క్రీసెంట్ పాఠశాలల చైర్మన్,పెగడపల్లి మాజి సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్ లు హాజరై మాట్లాడు తూ విద్యార్థుల నైపుణ్యత సాంకేతి కంగా ఆలోచింపచేయడం కొరకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని,పిల్లలు దాదాపుగా వంద ప్రాజెక్టులు స్వయంగాతయారుచేసి ప్రదర్శించా రని అన్నారు. వీటిలో చంద్రయాన్ 3,బ్లడ్ గ్రూప్ టెస్ట్,రోబో,మంకీ గన్,లైఫై, సేఫ్టీ అలారం, గ్లోబల్ వార్మింగ్, డయాలసిస్,వాక్యూమ్ క్లీన ర్,సోలార్ పవర్, స్మార్ట్ సి టీ,స్మార్ట్ గెట్,గ్రాస్ కట్టర్ ఆటో మేటిక్ స్ట్రీట్ లైట్స్ ప్లాస్టిక్ నష్టాలు,ఆటోమేటిక్ పవర్ జనరేటర్ లాంటి తదితర ప్రాజెక్టులు చూ పరులను అలరించే విధంగా ఉన్నాయని తెలిపా రు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యు లు సయ్యద్ నసీర్ ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు,విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థి ని,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్లుల కోసం ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ బైఠాయింపు



**మంథని మార్చి 9( నినాదం న్యూస్):**
ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పం చాయతీ పరిధిలో ఉపాది హామీ పథ కంలో చేపట్టిన అబి వృద్ధి పనుల బిల్లును మంజూరు చేయట్లేదని తీరుపై శనివారం నిరసన చేస్తూ ము త్తారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ అమె భార్య సింగిల్ విండో డైరెక్టర్ వాణి తో నిరసన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ ఎన్ని మార్లు తిరిగిన తనను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీడీవోకు ఫోన్ చేయగా స్పందించకపోవడంతో డిఎల్పిఓ శంకరయ్య ను చరవాణిలో విషయం అడగగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని సోమవారం నాడు తన సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించాడు.

# యువతకు ఉపాధి అవకాశాల కల్పన దిశగా పకడ్బందీ చర్యలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
- 90 రోజుల వ్యవధిలో 30 వేలకు పైగా నిరుద్యోగులకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశాం
- ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు
- పైరవీలకు ఆస్కారం లేకుండా మెరిట్ ప్రకారం మాత్రమే నియామకాలు
- పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా
- భారీగా పాల్గొన్న నిరుద్యోగులు




**పెద్దపల్లి, మార్చి 09 (నినాదం న్యూస్ ):**
రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రెనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో మెగా జాబ్ మేళాలు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఐటి, ఫార్మసీ, భవన నిర్మాణ రంగం, మార్కెటింగ్, హెల్త్, హాస్పిటాలిటీ మొదలైన పలు రంగాలకు చెందిన కంపెనీలు తమ ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ మేళాలో పాల్గొన్నాయని, పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 1400 పైగా యువకులు తమ పేరును రిజిస్టర్ చేసుకున్నారని, ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే వరకు ప్రభుత్వం ఫాలో అప్ చేస్తుందని అన్నారు. ప్రైవేట్ రంగంలో గల ఉపాధి అవకాశాలు మన యువతకు అందే దిశగా వారికి అవసరమైన నైపుణ్య శిక్షణలు అందించేందుకు టాస్క్ కేంద్రాన్ని సైతం పెద్దపల్లిలో త్వరలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో 90 రోజుల వ్యవధిలో 30 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని అన్నారు. 11 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం మెగా డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేసిందని , అదేవిధంగా గ్రూపు ఉద్యోగాల ఖాళీల భర్తీ కోసం సైతం నోటిఫికేషన్ జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ అదే సమయంలో ప్రైవేటు రంగంలోని ఉపాధి అవకాశాలను సైతం మనం అందిపుచ్చు కోవాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు మాట్లాడుతూ యువత ముందస్తుగా ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేసేందుకు సన్నద్ధం కావాలని, హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో సిటీలలో ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని, యువతకు ఉపాధితో పాటు ముందుగా మార్కెట్లో అనుభవం సంపాదించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రెనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాదులోని డిసిఎస్ స్టాఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, 65 పైగా ప్రైవేట్ కంపెనీల నుంచి హెచ్ఆర్ లు జాబ్ మేళాలో పాల్గొని అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. మొత్తంగా 65 పైగా ప్రైవేటు కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం 1538 మంది అభ్యర్థులు టి.ఎస్.-ఎస్.టి.ఇ.పి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా, 312 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు, 718 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్టు తెలిపారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే వారికి ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ ఎ.సురేష్ ,ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ సత్యవాణి,సిబ్బంది, సంబంధిత అధికారులు, నాయకులు, పలు కంపెనీల హెచ్ఆర్ లు,డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సమ్మె యోచనలో జిపి కార్మికులు
- సీఐటీయూ జిల్లా నాయకులు ఎరవెల్లి ముత్యంరావు



**పెద్దపల్లి, మార్చి 09 (నినాదం న్యూస్):**
జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకుడు ఎర్రవెల్లి ముత్యంరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశం అప్పన్నపేట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల నుండి 11 నెల వరకు వివిధ మండలాల్లో వేతనాలు బకాయి ఉన్నాయని అన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యేలకు, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులకు విన్నవించినా ఫలితం లేదని, అందుకే మార్చి 11న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి, డిపిఓ గారికి సమ్మె నోటీస్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. నెలకు 9వేల 500 రూపాయల అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న అట్టడుగు వర్గాల పేద కార్మికుల వేతనాలు చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాయని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బకాయి వేతనాల సాధన కోసం జరిగే ఈ ధర్నాలో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా, నాయకులు జంగంపల్లి నరేష్,కట్ల శ్రీనివాస్, ఎండి, ముస్తఫా, రేణికుంట్ల సందీప్, బండి రాజయ్య, అరికెళ్ల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊర చెరువు నీరు ఆనకట్ట భూములకు అందించడమే లక్ష్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, మార్చి 09 (నినాదం న్యూస్):**
ఊర చెరువు నీరు ఆనకట్ట చివరి భూములకు సాగునీరు అందించడమే లక్ష్యమని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు స్పష్టం చేశా రు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని పె ద్ద చెరువు కింద ఆనకట్ట భూములకు నీరు అం దడం లేదని రైతులు మున్సి పల్ చైర్ పర్సన్ గా జుల లక్ష్మి రాజమల్లు కు విన్నవించారు. దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ ఉరచెరువును సందర్శిం చి చిన్న తూమును పరిశీలించి ఇరుక్కుపోయి న మట్టిని తొలగించేందుకు డి ఈ మధుమతి తో ఫోన్లో మాట్లాడి జెసిబి ద్వారా తూము నుండి మట్టిని తొలగించారు. ఈ సందర్భంగా ఆనకట్ట పంట పొలాలకు నీరు అందించడంతో రైతులు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్ నిషాద్ ర ఫీక్,ఎస్సారెస్పీ అధికారులు పాల్గొన్నారు.

## నేడు మంథనిలో మెగా జాబ్ మేళా నిర్వహణ



**మంథని మార్చి 9 (నినాదం న్యూస్):**
నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మార్చి 10 న మంథని లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రెనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. హైదరాబాదులోని డిసిఎస్, స్టాఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, 65 కు పైగా ప్రైవేట్ కంపెనీల నుంచి హెచ్.ఆర్ లు జాబ్ మేళాలో పాల్గొని అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను వినియోగించుకోవాలని, 0 నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత ఉన్న అనేక జాబుల ఎంపిక జాబ్ మేళాలలో జరుగుతుందని, దాదాపు 5వేలకు పైగా ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. మార్చి10న ఉదయం 10 గంటల నుంచి మంథనిలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్ లో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాల కోసం , మంథనికి చెందిన నిరుద్యోగులు 9030047303, 9642333668 ఫోన్ నెంబర్ ల నందు సంప్రదించాలని తెలిపారు.

## ఆధ్యాత్మికతతోనే జీవితంలో ప్రశాంతత!




**కొంరంభిమ్ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్)**
కొమ్రాం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనుర్ మండలం పాట్నాపూర్ గ్రామంలోని శ్రీ పరమహంస సద్గురు పులాజి బాబా గారి ఆశ్రమంలో శనివారం రోజున మహా శివరాత్రి మహోత్సవం జరిగినది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ శాసన సభ సభ్యురాలు కోవ లక్ష్మి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్యాత్మీకత తోనే జీవితంలో ప్రశాంతత చేకూరుతుంది అని తెలిపారు. సద్గురు పులాజీ బాబా చూపిన మార్గంలోనే మనమందరం కొనసాగాలని తెలిపారు. మాంసం మద్యం లకు దూరంగా ఉండాలి అని బాబా తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆసిఫాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి అజ్మీరా శ్యాం నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పని సరిగా అద్యాత్మకతను అలవర్చుకోవాలని సూచించారు. పూలాజి బాబా బోధనల వలన ఆసిఫాబాద్ నియోజక వర్గంలోచాలా మంది మద్యం మానేసి ప్రశాంత జీవితం గడుపుతున్నారు అని తెలిపారు. దుర్వేసనలకు దూరంగా ఏ విధంగా ఉండవచ్చో పులాజి బాబా గారి జీవితం నుండి నేర్చుకోవచ్చు అని తెలిపారు. మహా శివ రాత్రి అనంతరం ఆశ్రమం లో ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన నల్ల మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్, మార్చి 09 (నినాదం న్యూస్):**
ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను నల్ల మనోహర్ రెడ్డి,ఎంపిటిసి పులిఅనూష, మా జీ సర్పంచ్ పడాల అజయ్గౌడ్,పెద్దపల్లి డిప్యూ టీ తహసిల్దార్ తిరుపతి,జగిత్యాల ఆర్ ఐ రా మకృష్ణ తో కలిసి బాల్ కొట్టి ప్రారంభించారు. ఈ మేరకు శనివారం సుల్తానాబాద్ మండలం గర్రె పల్లి గ్రామంలో కీర్తి రాములు స్మారక ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన,అనంతరం గెలు పొందిన వా రికి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం గౌడ్,కరీంనగర్ కియ హాస్పిటల్ మేనేజర్ పవన్ కుమార్,ఆర్గనైజర్ ర మేష్ తో పాటు స్థానిక నాయకులు,కార్యకర్తలు, క్రీడా కారులు,క్రీడా అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## బస్తీ రహదారి కబ్జా



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 9 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి15వ వార్డులో బస్తీ రహదారి కోసం వదిలేసిన సింగరేణి క్వార్టర్స్ మధ్యలోని ఖాళీ స్థలాన్ని ఆక్రమించి కల్యాణం భీమయ్య,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ లు అక్రమంగా కట్టడాలు చేపడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గత 50సంవత్సరాలుగా టేకులబస్తీ ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఈ రహదారినే వినియోగించుకుంటారని,ఆ స్థలాన్ని సైతం ఆక్రమణ చేసి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని గతంలోనే మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు విచారణ జరిపి పబ్లిక్ స్థలాన్ని కబ్జా చేయడం సరికాదని హెచ్చరించారని,ఈ మేరకు కొన్ని రోజులు వారు నిర్మాణం పనులు నిలిపి వేసారని,శని,ఆదివారాలు సెలవు రోజులు కావడంతో వారు మళ్ళీ అదే స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. కాగా ఈ అక్రమ నిర్మాణంపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులకు దిగడానికి కూడా వారు వెనుకాడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ,మున్సిపల్ శాఖల అధికారులు ఇలాంటి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకొని బస్తీ ప్రజల రహదారిని రక్షించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

# బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్

**-బీజేపీలోకి ఇద్దరు బీఆర్ఎస్ మాజీ ఎంపీలు**

**-అమిత్‌షా టూర్‌లో కండువా కప్పుకోనున్న నేతలు!!**

**హైదరాబాద్,మార్చి9 (నినాదం న్యూస్):** తెలంగాణలో అత్యధిక స్థానాలు గెలుపు లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. ఇప్పటికే 9 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం మిగిలిన 8 స్థానాలపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఉన్న ఆశావహుల గెలుపు లక్ష్యాలు పరిశీలిస్తూనే పక్క పార్టీ నేతలకు ఆహ్వానం పలుకుతోంది. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా.. బీఆర్ఎస్ మాజీ ఎంపీలు సీతారాం నాయక్, గెడం నగేష్‌లను పార్టీలోకి ఆహ్వానిస్తోంది కమలం పార్టీ.. సీతారాం నాయక్ ఇంటికి నేరుగా వెళ్లిన కిషన్ రెడ్డి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు గెడం నగేష్‌ను పార్టీలో చేర్చే బాధ్యతను బీజేపీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి అప్పగించారు. తెలంగాణలో గెలిచిన 8 అసెంబ్లీ స్థానాల్లో 4 ఆదిలాబాద్ జిల్లాలోనే ఉన్నాయి. అందుకే ఇక్కడ ఎంపీ సీటును గెలుచుకునేందుకు కమలం పార్టీ కసరత్తు చేస్తోంది. అమిత్‌షా టూర్‌లో సీతారాం నాయక్, నగేష్ బీజేపీ కండువా కప్పుకోనున్నారు. మరోవైపు జలగం వెంకట్రావును సైతం పార్టీలోకి ఆహ్వానిస్తోంది బీజేపీ. ఖమ్మం ఎంపీ సీటు ఆయనకు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే, 12వ తేదీన అమిత్ షా సమక్షంలో మాజీ ఎంపీలు, సీతారాంనాయక్, నగేష్ బీజేపీ లో చేరనున్నట్లు సమాచారం.. ఆదిలాబాద్ బీజేపీ సీటు కోసం తీవ్ర పోటీ నెలకొని ఉండటంతో ఆదివాసీ నేతకే టికెట్ కట్టబెట్టాలంటూ అదిష్టానం నిర్ణయించింది. ఇప్పటికే.. బీఆర్ఎస్ మాజీ ఎంపి నగేష్‌తో బీజేపీ చర్చలు జరపగా.. సుముఖత వ్యక్తంచేసినట్లు సమాచారం.. అటు సీతారాం నాయక్ కూడా బీజేపీలో చేరుతున్నట్లు కేడర్ కు సమాచారం ఇచ్చారు.. ఇదిలాఉంటే.. తెలంగాణపై ఫోకస్ పెట్టిన బీజేపీ అధిష్ఠానం.. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఢిల్లీకి రావాలంటూ ఆహ్వానం పంపింది.. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం కిషన్ రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. పెద్దలతో భేటీతోపాటు.. రేపటి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు. ఎల్లుండి రెండో జాబితా విడుదలకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. దీనిలో కీలక నేతల పేర్లు ఉండనున్నట్లు తెలుస్తోంది.

# గజ్వేల్‌లో బిఆర్ఎస్‌కు షాక్

**సిద్దిపేట,మార్చి9(నినాదం న్యూస్):** ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. పలు జిల్లాల్లో బీఆర్ఎస్ నేతలు పార్టీని వీడుతున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తుముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొండపాక మాజీ ఎంపీపీ అనంతుల పద్మ - నరేందర్ , వంద మందికి పైగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేశారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలన నియంతృత్వంతో అప్రజాస్వామ్యంగా కొనసాగిందన్నారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రగతి భవన్ కంచెలు బద్దలు కొట్టామని.... ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పులే ప్రజా భవన్‌గా మార్చుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేశామని చెప్పుకొచ్చారు. పేదలకు ఎంతగానో ఉపయోగపడే 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేశామన్నారు. 11 నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఈ ప్రజా ప్రభుత్వం మరింత ముందుకు పోవాలంటే దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే మరింత ముందుకు పోదామని... కేంద్రం సహకారం ఇస్తే మంచిది.. లేకపోతే బరాబర్ కొట్లాడతామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదని.. దళితులకు 3 ఎకరాల భూములు ఇవ్వలేదని.. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంట్‌తో పాటు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

## ఉమ్మడి పాలమూరులో హీటెక్కిస్తున్న రాజకీయాలు

**నాగర్ కర్నూల్,మార్చి9(నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ముందు ఉమ్మడి పాలమూరు జిల్లాలో రాజకీయాలు హీటెక్కిస్తున్నాయి. తాజాగా పొడిచిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తులో భాగంగా నాగర్ కర్నూల్ స్థానం బీఎస్పీకి కేటాయించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. నాగర్ కర్నూల్ స్థానం నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్‌తో పొత్తు ఉన్నా లేకున్నా నాగర్‌కర్నూల్ నుంచే పోటీ చేయాలని ప్రవీణ్ కుమార్ ముందుగానే నిర్ణయించుకున్నారట. ఇప్పటికే ఆయన క్షేత్ర స్థాయిలో పని కూడా మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పుడు కారు పార్టీతో పొత్తు కలిసివస్తుందనే భావనలో ఉన్నారట ఆర్ఎస్ ప్రవీణ్.

# శివాలయాలలో పోటెత్తిన భక్తులు



**శివాలయాలలో పోటెత్తిన భక్తులు**

**సిర్పూర్, మార్చి 09(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాల్లోని శివాలయాల్లో శనివారం భక్తులు పోటెత్తారు. శుక్రవారం ఉపవాసం పాటించి, రాత్రంతా జాగారం చేసి భక్తులు శనివారం ఉదయం ఆయా మండలాల్లోని నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించి అందుబాటులో ఉన్న శివాలయాల్లో మొక్కులు తీర్చుకున్నారు. కాగజ్నగర్ పట్టణ సమీపంలోని ఈస్గాం శివమల్లన్న, కౌటాలమండలంలోని ప్రాణహిత, పెన్గంగా నదుల ఒడ్డున గల తుమ్మిడి హెట్టీ, తాటిపెల్లి గ్రామాలలోని హనుమాన్ ఆలయాల్లో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయాల్లో మొక్కులు తీర్చుకున్నారు. గత రెండు రోజులుగా ఆలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి.

# నేడే గురుకుల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 9 (నినాదం న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సిఓఈ బెల్లంపల్లిలో సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సిఓఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులు తెలిపారు.ఉదయం 10గంటలనుండి 1గంటవరకు నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు గంటముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు సంక్షేమ గురుకులాల వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న తమ హల్ టికెట్,ప్యాడు,బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్ వెంట తీసుకొని రావాలన్నారు.ఎండలను దృష్టిలో పెట్టుకొని చల్లని మంచినీరు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆద్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రుక్మాపూర్ లో నడుస్తున్న సైనిక్ స్కూల్,కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకోసం ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలు ఆదిలాబాద్ రీజియన్ లో మంచిర్యాల జిల్లాకు సంబందించి బెల్లంపల్లి బాలుర సిఓఈ లోను,ఆదిలాబాద్ జిల్లాకు సంబందించి ఆదిలాబాద్ సిఓఈ గర్ల్స్ పాఠశాలలోను,కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు సంబందించి ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు.

# తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చిన డిప్యూటీ తహసీల్దార్ పై ఫిర్యాదు!

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి (నినాదం న్యూస్)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నో అవకతవకలు, అక్రమాలు జరుగుతున్న ఉన్నతాధికారులు స్పందించడం లేదని దుర్గం శ్రీనివాస్ అనే వ్యక్తి ఆరోపిస్తున్నాడు. సమాచారం హక్కు కింద దరఖాస్తు చేసుకున్న ధరకాస్తు దారులకు అడిగిన సమాచార ఇవ్వకుండా దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దరఖాస్తుదారులకు సరైన సకాలంలో సమాధానాలు ఇవ్వకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూములు కన్యాకాంతం అవుతున్న ఆక్రమణకు గురవుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అక్రమ పట్టా పాస్ బుక్కులు ఇస్తున్నారని దుర్గం శ్రీనివాస్ ఆరోపించారు. ఇదేవిధంగా గతంలో ఒక అక్రమ సర్టిఫికెట్ను ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తాసిల్దార్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై పలు పత్రికలలో రావడంతో చర్చ జరుగుతున్నాదని తెలిపారు. ప్రస్తుతం ఆ డిప్యూటీ తాసిల్దార్ మండల ఎమ్మార్వో గా కొనసాగుతున్నారని వాపోయారు. అదేవిధంగా తాను కోరిన సమాచారం ఇవ్వకుండా అసంపూర్తిగా ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు.

రెబ్బెన మండల రెవెన్యూ కార్యాలయంలో సమాచార హక్కు కింద వచ్చిన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గతంలో తాను ఆర్టిఐ ద్వారా అడిగిన సమాచారం ఇవ్వకుండా, తప్పుడు,అసంపూర్తి సమాచారం ఇవ్వడంతో తాను సమాచార కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చిన డిప్యూటీ తాసిల్దార్ పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రెబ్బెన తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.సామాన్యుల హక్కులను కాపాడాలని వేడుకున్నారు.

# మంచిర్యాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 9 (నినాదం న్యూస్):**



మంచిర్యాల మున్సిపాలిటీలో 5కోట్ల 67లక్షల రూపాయాల నిధులతో మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు రంగంపేట,12వ వార్డు గోపాల్ వాడ,4వ వార్డు శ్రీ కృష్ణ నగర్ లలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శనివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అదేవిధంగా నస్పూర్ మున్సిపాలిటీలో 4కోట్ల 3లక్షల రూపాయాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను 16వ వార్డు హిమ్మత్ నగర్,15వ వార్డు సంగమల్లయ్య పల్లె వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నినాదం సినిమా

# సస్పెన్స్ ,థ్రిల్లర్ మూవీలో ఎస్తర్



ఎస్తర్ 'మాయ' సినిమాలో కథానాయకురాలిగా నటించింది. ఈ సినిమా వచ్చే వారం మార్చి 15న విడుదలవుతోంది. రమేష్ నాని ఈ సినిమాకి దర్శకుడు, కాగా రాజేష్ నిర్మాత. ఒక సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు లంచ్ టైములో ఈ కథ వచ్చి దర్శకుడు రమేష్ నాని చెప్పారని, వెంటనే నచ్చి ఒకే చేసానని ఎస్తర్ చెప్పారు. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తూ వుంటాయని, అందరూ చూడాల్సిన సినిమా అని ఎస్తర్ చెప్పారు. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అని చెపుతోంది ఎస్తర్. అయితే ఆ రెండు ఎలెమెంట్స్ కాకుండా, ఈ సినిమాలో భావోద్వేగాలకు పెద్దపీట వేశారని చెపుతోంది. ఈ సినిమాకి పనిచేసిన దర్శకుడు, నిర్మాత, ఎడిటర్ దగ్గర నుండి చాలామంది కొత్తవారు పనిచేశారని చెప్పింది. ఇలా ఒక కొత్త టీముతో పనిచెయ్యడం తనకి చాలా హ్యాపీగా వుంది అని చెపుతోంది. తాను ఇంతకు ముందు 'డెవిల్' అనే సినిమాలో ఒక చిన్న క్యారెక్టర్ పాత్ర వేశానని, అలాగే ఇంకా కొన్ని సినిమాల్లో కూడా చిన్న పాత్రలు చేశానని, కానీ ఈ సినిమాల్లో ప్రధాన పాత్రలో కనపడతాను అని చెపుతోంది. క్యారెక్టర్ పాత్రలో ఎస్తర్ చేసింది, అందుకని ఆమెకి ఇంకా కథానాయిక పాత్రలు రావు అని చాలామంది అనుకునేవాళ్లు. వాళ్ళ ఈ సినిమాలో హర్రర్, థ్రిల్లర్, భావోద్వేగాలుంటాయి. అలాగే ఈ సినిమా ఒక ఫిమేల్ సెంట్రిక్ మూవీ. ఈ సినిమా థీమ్ కొత్తది, ఇది నాకు మంచి పేరు తీసుకు వస్తుంది అని అనుకుంటున్నాను అని చెప్పింది ఎస్తర్. ఎందుకంటే నేను ఈ సినిమాలో చేసిన పాత్ర ఇంతవరకు చెయ్యలేదు, చాలా కొత్తగా కనపడతాను ఇందులో. ఒక పక్క 'మాయ' ప్రచారాలు చేస్తూనే, ఇంకో పక్క కొత్త సినిమాల షూటింగ్ డే అండ్ నైట్ షూట్ చేస్తున్నాను.

# విడాకుల వార్తలకు నయన్ చెక్

**విడాకుల వార్తలకు నయన్ చెక్**



విఘ్నేశ్ శివన్, నయనతార విడిపోతున్నట్లు కొంతకాలంగా కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తాజాగా నయనతార భర్తను ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేయడం.. మళ్లీ కొంతసేపటికి ఫాలో చేయడం. 'నేను సర్వం కోల్పోయాను' అని పోస్ట్ పెట్టడం. మళ్లీ దాన్ని డిలీట్ చేయడం.. ఇవన్నీ ఆ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చాయి. అయితే వీరు ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు. కవల పిల్లలతో కలిసి వెకేషన్‌కు ఫారిన్ టూర్ వెళ్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేశారు. అలాగే, నయనతార ఫొటోలను షేర్ చేసిన విఘ్నేశ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. దీనికి ఆమె రిప్లై ఇస్తూ.. 'నన్ను ఇంత గొప్ప మహిళగా మార్చినందుకు ధన్యవాదాలు' అంటూ హార్ట్ ఎమోజీలు పెట్టారు. ఫారిన్‌లో ఎంజాయ్ చేస్తోన్న వీడియోలను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ప్రస్తుతం అవి ఎక్స్‌లో వైరల్ అవుతున్నాయి. దీంతో విడాకుల రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పడినట్లైంది. ఇప్పటి వరకు తెలుగు, తమిళ భాషల్లో సత్తా చాటిన నయనతార గతేడాది 'జవాన్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. షారుక్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. భారీ విజయాన్ని సాధించిన ఈ చిత్రం రూ.1000కోట్లకు పైగా వసూళ్లు చేసింది. ప్రస్తుతం 'టెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. ఆర్.మాధవన్, సిద్దార్థ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్. శశికాంత్ తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న చిత్రంలో కుముద అనే పాత్రలో కనిపించనున్నారు.

# సాయిధరమ్ తేజ్ కొత్త అవతారం




మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మరోసారి పేరు మార్చుకున్నాడు. తన తల్లి పేరును కలిపి సాయిదుర్గ తేజ్‌గా కొత్త పేరును ప్రకటించారు. అలాగే తన తల్లి విజయ దుర్గ పేరుతో నూతనంగా ప్రారంభించిన ప్రొడక్షన్ హౌస్‌కు లోగోను కూడా విడుదల చేశారు. ఈ మేరకు మేనమామలు చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణ్ ఆశీస్సులు తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు తేజ్.'నా మాతృమూర్తి విజయదుర్గగారికి చిన్న బహుమతిగా ఆమె పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. మా మావయ్యలు చిరంజీవిగారు, నాగబాబు, అలాగే నా గురువు పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో పాటు నా కెరీర్ బిగినింగ్‌లో ఎంతో సహకరించిన నా నిర్మాత దిల్‌రాజుగారి సపోర్ట్‌తో నా జీవితంలో ఇదో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభం. నా మిత్రులు నవీన్ విజయ్‌కృష్ణ, హర్షిత్ శ్రీలతో కలిసి చేసిన 'సత్య' షార్ట్ ఫిల్మ్‌తో అసోసియేట్ కావడం ఆనందంగా ఉందని ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఇక పేరు మార్పుపై మాట్లాడుతూ... తన తల్లి ఎప్పుడూ తనతో ఉన్నట్లుందనే ఉద్దేశంతో అలా చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణ సంస్థను నెలకొల్పాలనే కోరిక ఇన్నాళ్లకు నెరవేరిందని, దానికి విజయ దుర్గ ప్రొడక్షన్స్ పేరు పెట్టానన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'సత్య' ప్రెస్ మీట్ వేదికగా ఆ సంగతి చెప్పారు.తన కొత్త సినిమా 'గాంజా శంకర్' ఆగిపోయిందనే విషయంపై విలేకరి స్పందన కోరగా.. ఓ వెబ్‌సైట్‌లో ఆ సినిమా నిలిచిపోయిందనే ఆర్టికల్ చదివానని, ఆ తర్వాత అప్‌డేట్ గురించి తనకు తెలియదని సాయి తేజ్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఆ సైట్ రాసిన వార్త వల్లే ఆ విషయం తనకు తెలిసిందన్నారు. రామ్ చరణ్‌తో కలిసి నటించే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు ఇలా బదులిచ్చారు. 'నాగబాబు, పవన్ కల్యాణ్ మావయ్యలతో కలిసి నటించా. తర్వాత చిరంజీవి మామయ్యతో కలిసి తెరను పంచుకోవాలనేది లక్ష్యం. ఆ డ్రీమ్ పూర్తయ్యాక మా ఫ్యామిలీలోని ఇతర హీరోలతో కలిసి నటిస్తా' అని అన్నారు. సాయి ధరమ్, కలర్స్ స్వాతి ప్రధాన పాత్రల్లో నటించిన లఘు చిత్రమే 'సత్య'. నవీన్ విజయ్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ మ్యూజికల్ షార్ట్ ఫిల్మ్ పలు అంతర్జాతీయ అవార్డులు అందుకుంది.

# హాస్యభరితంగా సాగిన ప్రేమలు



మలయాళంలో కేవలం మూడు కోట్ల బడ్జెట్ తో తీసిన 'ప్రేమలు' అనే సినిమా అక్కడ వంద కోట్లు కలెక్టు చేసి సంచలనం సృష్టించింది. ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్ఎస్ కార్తికేయ తెలుగులో అదే పేరుతో విడుదల చేశారు. దీనికి దర్శకుడు గిరీష్ ఎడి. మలయాళం సినిమా నిర్మాతల్లో ప్రముఖ మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ కూడా ఉండటం ఆసక్తికరం. యువతని బాగా ఆకర్షించే చిత్రంగా మలయాళంలో నిలిచింది. ఈ సినిమా షూటింగ్ చాలావరకు హైదరాబాదులో జరిగింది, అక్కడ సంచలనం సృష్టించిన సినిమా తెలుగులో విడుదలయి పాజిటివ్‌గా దూసుకెళ్తోంది. సచిన్ (నస్లీన్ కె గఫూర్) కేరళలో ఇంజనీరింగ్ పూర్తి చేస్తాడు, పై చదువులకోసం యూకే వెళ్లాలని అనుకుంటూ ఉంటాడు, అప్లై చేస్తాడు, కానీ వీసా రాదు. ఇంట్లో అమ్మ, నాన్నలు మాట్లాడుకోరు, పోట్లాడుకుంటూ వుంటారు, బేకరీ వ్యాపారం కూడా సచిన్ కి బోర్ కొడుతుంది. తన స్నేహితుడు అమూల్ (సంగీత్ ప్రతాప్) సలహాతో, అతనితో పాటు సచిన్ హైదరాబాదు వచ్చేస్తాడు. ఇక్కడ గేట్ పరీక్షలకి ప్రిపేర్ అవటానికి తర్ఫీదు తీసుకుంటూ ఉంటాడు. ఇక్క రీను (మమిత బైజు) అనే సాఫ్ట్ వేర్ లో పనిచేసే అమ్మాయితో పరిచయం అవుతుంది, ఆమెని ప్రేమిస్తూ ఉంటాడు, కానీ ఆమెతో మాత్రం చెప్పడు. రీను ఆఫీసులో సీనియర్ ఉద్యోగి అయిన ఆది (శ్యామ్ మోహన్) కి రీను అంటే ఇష్టం, ఆమెని ఎలా అయినా ఒప్పించి పెళ్లి చేసుకోవాలని అనుకుంటూ ఉంటాడు. డబ్బులు సరిపోక సచిన్ హైదరాబాదులో ఒక బేకరీలో వుద్యోగంలో చేరతాడు. ఇక ఇక్కడ నుండి సచిన్ తన ప్రేమ వ్యవహారం రీనుకు చెప్పాడా, ఆమె దానికి సమాధానం ఏమని చెప్పింది? రీను ఆఫీసులో తనకి చాలా దగ్గరగా ఉండటం చూసిన ఆది కూడా రీనుకి పెళ్లి గురించి ప్రస్తావిస్తే అతనికి ఏమి సమాధానం చెప్పింది? ఈ ప్రేమ వ్యవహారాల్లో అమూల్, కార్తీక పాత్రలు ఏంటి? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'ప్రేమలు' సినిమా చూడాల్సిందే! యువత, వారిమధ్య నడిచే చిన్న చిన్న ప్రేమకథలు, చిలిపి తగాదాలు, వినోదాత్మక సన్నివేశాలు, సంభాషణలతో ఇప్పుడున్న పరిస్థితికి తగ్గట్టుగా రాస్తే అవి విజయవంతం అవుతాయి అనటంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో వచ్చిన సినిమా 'ప్రేమలు'. ఇది మలయాళంలో సంచలనం సృష్టించింది. దర్శకుడు గిరీష్ ఎడి కేవలం ప్రేక్షకులను బాగా ఎంటర్ టైన్ చెయ్యడం కోసమే ఈ వినోదాత్మకమైన కథని రాసుకొని సినిమాగా చిత్రీకరించినట్టు అర్థం అవుతుంది. పాండెమిక్ వచ్చిన దగ్గరనుండీ మలయాళం సినిమాలను తెలుగు ప్రేక్షకులు విపరీతంగా చూడటం మొదలెట్టారు, అందుకని మలయాళం సినిమా వస్తోంది అంటే తెలుగు ప్రేక్షకులకి కూడా ఆసక్తి పెరిగింది. 'ప్రేమలు' ఒక గొప్ప కథతో తీసిన సినిమా అని చెప్పలేము, కానీ తెలిసిన, చూసిన కథనే ఇప్పుడున్న యువకులు ఎలా ప్రవర్తిస్తారు, మాట్లాడుకుంటారు, వారిమధ్య వచ్చే సంభాషణలు ఇవన్నీ దర్శకుడు చాలా తెలివిగా చూపించాడు. అయితే ప్రతి సన్నివేశం వినోదాత్మకంగా ఉండేట్టు రాసుకున్నాడు. సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగులు ఎలా వుంటారు, సీనియర్స్ ఎలా ప్రవర్తిస్తారు, అవన్నీ బాగా చూపించాడు, దానికితోడు ఇందులో నటీనటులు ఆ పాత్రకి సరిపోయేట్టుగా నటించడం ఈ సినిమా విజయానికి కారణం అని చెప్పొచ్చు.

## పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న భీమా

**-ప్రేక్షకుల ఆదరణ మరువలేనిదన్న గోపీచంద్**

గోపీచంద్ కథానాయకుడిగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భీమా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో చిత్రబృందం ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. 'మంచి సినిమాను ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఇలాంటి కథకు నన్ను ఎంచుకున్నందుకు దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సినిమాలో నరేశ్ పాత్రకు మంచి ఆదరణ వచ్చింది. ఆయన స్క్రీన్‌పై కనిపిస్తున్నంతసేపు చప్పట్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులోని డైలాగులు, ఫైట్లు, మ్యూజిక్ ఇలా ప్రతిదాని వెనకాల ఎంతోమంది కష్టం ఉంది. తెరపై చూస్తే అది అర్థమైంది. నాకు వ్యక్తిగతంగా కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో సన్నివేశాలు అందరికీ బాగా నచ్చాయి. నరేశ్, నాకు మధ్య సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడే తెగ నవ్వొచ్చేది. కాసేపు పక్కకు వెళ్లి నవ్వుకొని వచ్చేవాడిని. నేను షూటింగ్ సమయంలో ఎంత ఎంజాయ్ చేశానో ఇప్పుడు ప్రేక్షకులు కూడా అలానే ఎంజాయ్ చేస్తున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి హాయిగా నవ్వుకోండి' అని గోపీచంద్ అన్నారు. 'నిన్న సినిమా విడుదలైన దగ్గర నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. నా పాత్ర బాగుందని మొదట ఓవర్సీస్ నుంచి ఒకరు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇక్కడి ప్రేక్షకుల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయి. సంక్రాంతి, దసరా సినిమాల లాగా 'భీమ్' శివరాత్రి సినిమా' అని నటుడు నరేశ్ అన్నారు.